ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 16.08.2025 | సంపుటి :12 సంచిక : 28 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI
JANAMSAKSHI TV

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## కుట్రల కత్తుల్ని దాటుతాం..
## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం



గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేయడానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### 42 % రిజర్వేషన్లను ఆమోదించాలని కేంద్రానికి మరోసారి సీఎం రేవంత్ వినతి

- ప్రపంచ నగరాలతో పోటీపడుతూ ముందుకువెళ్తున్నాం
- నీటి వాటాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు
- కాళేశ్వరంతో రాష్ట్రాన్ని అప్పలకుప్ప చేసిన గత ప్రభుత్వం
- ప్రపంచానికే ఆదర్శంగా తెలంగాణను నిలుపుతాం
- మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం

- రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం ..
- కృష్ణా,గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం
- సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన నడోస్తోంది
- ఆలోచనలో స్పష్టత .. అమలులో పారదర్శకత
- రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాంతో పరిపాలన
- అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం
- ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలకు పెద్దపీట
- 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం
- ఇప్పటి వరకు రూ.20,616 కోట్ల రుణమాఫీ
- డ్రగ్స్‌పై దాడితో మత్తు నుంచి యువతకు విముక్తి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన అని, దీనికి చరిత్రే సాక్ష్యం అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ.. తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం అని చెప్పారు. ద్విముఖ విధానంతో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. తమ ఆలోచనలో స్పష్టత ఉందని, అమలులో పారదర్శకత ఉందన్నారు. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని తాము ఎంచుకున్నాం అని సీఎం చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. పోలీసుల గౌరవవందనం స్వకీరంచారు. అంతకు ముందు అమరవీరులకు నివాళి అర్పించారు. ప్రజలకు 79వ స్వాతంత్ర్యదినోత్సవ మిగతా 2లో..



### విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకతే ప్రధానం

- పెట్టుబడుల కోసం తిరుగుతూ సొంతవారిని వదులుకోం
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

2లో..



### అమెరికా ఒత్తిళ్లకు,పాక్ బెదిరింపులకు భయపడం



### భారత్‌ను రక్షించేందుకు సిద్ధంగా 'మిషన్ సుదర్శన్ చక్ర'

- ఎర్రకోట వేదికగా ప్రకటించిన ప్రధాని మోదీ
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌ను దెబ్బతీసాం
- యువత కోసం రూ.లక్ష కోట్లతో పథకం
- త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు
- సింధూ జలాలపై చర్చల ప్రసక్తే లేదు
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు
- పపంచ మార్కెట్‌ను పాలించాలి
- ఎర్రకోటపై జెండా ఆవిష్కరించిన ప్రధాని

న్యూఢిల్లీ(జనంసాక్షి): రక్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకొంది. భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించారు. వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని ఇటీవలి ఆపరేషన్ సిందూర్, జీఎస్టీ, యువత కోసం కొత్త పథకం వంటి అనేక విషయాలను ప్రస్తావించారు. ఇది 140 కోట్ల మంది సంకల్ప పండగ అని, 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని దేశ ప్రధానమంత్రి మోడీ అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రధాని మోడి న్యూఢిల్లీలో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. దీనికిముందుగా త్రివిధ దళాల నుంచి ప్రధాని గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రధాన మంత్రి మాట్లాడుతూ ఇది సమైక్య భావనతో దేశం ఉప్పొంగే సమయం అని అన్నారు. కోట్ల మంది త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. 75 ఏళ్లుగా రాజ్యాంగం మనకు మార్గదర్శనం చేస్తోందని,రాజ్యాంగ నిర్మాతల సేవలు మిగతా 2లో..

### స్వాతంత్ర్యదినోత్సం సందర్భంగా భారత్‌కు పలు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు

2లో..

### బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు



- ప్రాజెక్టుపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు
- ఎగువ నుంచి వరదను భరిస్తున్నాం
- అదే సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకుంటే తప్పేంటి?
- రాయలసీమను సస్యశ్యామలం చేస్తాం
- పరోక్షంగా తెలంగాణను ఉద్దేశించి సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

2లో..

### ప్రజలపై పన్నుల భారం పెంచుతున్నారు

రేవంత్ సర్కార్‌పై హరీశ్ విమర్శలు



సిద్దిపేట(జనంసాక్షి): మాజీ సిఎం కెసిఆర్ ప్రజలపై పన్నుల భారం దించితే.. సిఎం రేవంత్ రెడ్డి పెంచుతున్నారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. రెండేళ్ల రేవంత్ పాలనలో ప్రజలపై అప్పులు, పన్నుల భారం మోపారని అన్నారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయం లో హరీశ్ రావు మిడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజల పై పన్నుల భారం పై హరీష్ రావు మండిపడ్డారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నారని, అసలే ఆర్థిక మాంద్యం.. వరసగా రెండో నెల డిప్లేషన్ లో ఉందని తెలియజేశారు. తెలంగాణలో వరసగా ఇది రెండో సారి అని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం అయ్యిందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తుందని మండిపడ్డారు. మిగతా 2లో..



### మరో హమాస్ కీలక నేత మృతి

ఇటీవలి దాడుల్లో ఆ దేశ మిలిటరీ విభాగం అధిపతి చనిపోయినట్లు ఇజ్రాయెల్ ప్రకటన

టెల్‌అవీవ్(జనంసాక్షి): గాజాపై తాము ఇటీవల చేసిన దాడుల్లో హమాస్ సీనియర్ నేత, మిలిటరీ కంట్రోల్ విభాగం అధిపతి నస్సర్ మూసా మరణించినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రకటించింది. దాడికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. సదరన్ కమాండ్ నాయకత్వంలో మిగతా 9లో..



### కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ దుర్ఘటన..
### 60కి చేరిన మృతులు

- మరో వందమందికి తీవ్ర గాయాలు
- కొనసాగుతున్న సహాయక చర్యలు


శ్రీనగర్(జనంసాక్షి): జమ్మూకశ్మీర్ కొండల్లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 60కి చేరుకుంది. గురువారం అమాంతంగా వరద ఉధృతి రావడంతో ప్రజలు కొట్టుకు పోయారు. ఈ ఘటనలో మరో 100 మందికి గాయాలైనట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా వెల్లడించారు. గల్లంతైన వారి కోసం రెండోరోజు ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. ప్రధాని మోదీ ఫోన్ మిగతా 2లో..

### పాక్, పీవోకేలో వర్షబీభత్సం

150 మందికి పైగా మృతి, ఇళ్లు ధ్వంసం! వార్త 2లో

### రాజ్‌భవన్ ఎట్‌హోమ్‌కు సీఎం రేవంత్ హాజరు

హైదరాబాద్(జనంసాక్షి): స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హోం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి ,డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు,ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు. ఏటా స్వాంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇలా కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.



రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన 'ఎట్ హెూమ్' కారక్క్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి



### ఓట్ల చోరీ జరిగితే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలిచింది?

బీజేపీకి సీట్లు ఎందుకు తగ్గుతాయి?

ఇండియా కూటమి సీట్లు ఎలా పెరిగాయి?

రాహుల్‌కు బండి ప్రశ్న

హైదరాబాద్(జనంసాక్షి): ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా అని నిలదీశారు. హైదరాబాద్ మిగతా 2లో..


### నేను ఆపకుంటే భారత్ -పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

ఆ సమయంలో 6-7 విమానాలు నేల కూలాయి • ఇరు దేశాల ఘర్షణను నేనే పరిష్కరించా..

ఇలా గత 6 నెలల్లో ఆరు యుద్ధాలను ఆపా • వైట్‌హౌస్ మీడియా సమావేశంలో ట్రంప్ ప్రకటన



వాషింగ్టన్(జనంసాక్షి): రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీకి సిద్ధమైన డొనాల్డ్ ట్రంప్.. కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా పలు సంక్షోభాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించానని మరో సారి ప్రకటించుకున్నారు. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణకు సంబంధించి మరో సారి అదే మాట మాట్లాడిన ఆయన.. ఆ రెండు దేశాలు అణుయుద్ధం వరకు వెళ్లాయన్నారు. ఆ సమయంలో 6-7 విమానాలు నేల కూలాయన్న ట్రంప్.. రెండు దేశాల ఘర్షణను తామే పరిష్కరించినట్లు చెప్పారు. ఇలా గత ఆరు నెలల్లో ఆరు యుద్ధాలను ఆపానంటూ వైట్ హౌస్‌లో వెల్లడించారు."గత ఆరు నెలల వ్యవధిలో ఆరు యుద్ధాలను ఆపాను. అందుకు నేను చాలా గర్వపడుతున్నా. భారత్-పాక్‌ల విమానాలు గగనతలంలోకి దూసుకెళ్లాయి. 6 నుంచి 7 విమానాలు నేలకూలాయి. అలా ఆ రెండు దేశాలు అణు యుద్ధానికి సిద్ధమవగా.. వాటిని మేమే పరిష్కరించాం" అని ట్రంప్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసిన భారత్.. తమ నిర్ణయంలో ఎటువంటి విదేశీ జోక్యం లేదని స్పష్టంచేసింది. ఈ అంశంపై లోక్‌సభలో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌పై దాడులను ఆపాలని తమకు ఏ దేశం చెప్పలేదని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తిచేసుకున్న తర్వాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చామన్నారు. ఉక్రెయిన్, రష్యా మధ్య యుద్ధానికి ముగింపు కోసం ప్రయత్నిస్తున్న ట్రంప్.. ఆగస్టు 15న పుతిన్‌తో భేటీకి సిద్ధమయ్యారు. అలాస్కాలో వీరిద్దరూ సమావేశం కానున్నారు. యాంకరేజ్‌లోని ఎల్మెండోర్ఫ్-రిచర్డ్‌సన్ బేస్‌లో ఈ సమావేశం జరగనున్నట్లు మిగతా 2లో..



### శాంతి ఒప్పందానికి రష్యా సిద్ధం

జెలెన్‌స్కీ పుతిన్‌లు తమ సమస్యను పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నా..

పుతిన్‌తో భేటీకి ముందు ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్(జనంసాక్షి): ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అందులోభాగంగా అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ కానున్నారు. ఈక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. శాంతి ఒప్పందానికి మాస్కో సిద్ధంగా ఉన్నట్లు మిగతా 3లో..

### 'సృష్టి' తరహాలోనే..
### మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

ఆంధ్రాకు చెందిన తల్లీ కొడుకుల అరెస్ట్

హైదరాబాద్(జనంసాక్షి): డాక్టర్ నమ్రత తరహాలోనే మరో ఆస్పత్రి గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో అక్రమంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఫెరిలిటీ- కేంద్రాల గుట్టు- రట్టయింది. మాదాపూర్‌లోని రెండు ఆస్పత్రుల్లో అక్రమంగా సరోగసి, ఎగ్ ట్రేడింగ్ నిర్వహిస్తున్నట్లు- పోలీసులకు సమాచారం మిగతా 2లో..



### పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు


ప్రమాదంలో పదిమంది దుర్మరణం



కోల్‌కతా(జనంసాక్షి): స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాద ఘటన చోటు- చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు- చేసుకుంది. శుక్రవారం మిగతా 2లో..

### భారీ వర్షాల కారణంగా ఢిల్లీలో కూలిన చారిత్రక కట్టడం

- హుమాయూన్ సమాధి వద్ద కూలిన దర్గా..
- శిథిలాల కింద చిక్కుకున్న పర్యాటకులు



న్యూఢిల్లీ(జనంసాక్షి): భారీ వర్షాల కారణంగా దేశరాజధానిలోని ఓ చారిత్రక కట్టడం ప్రాంగణంలోని దర్గా కుప్పకూలింది. నిజాముద్దీన్ ప్రాంతంలోని మొఘల్‌చక్రవర్తి హుమయూన్ సమాధి సమీపంలో మిగతా 2లో..

కాశ్మీర్ క్లౌడ్ బరస్ట్ దుర్ఘటన

# 60కి చేరిన మృతులు

చేసి పరిస్థితుల గురించి ఆరా తీసినట్లు- చెప్పారు. అయితే, మృతుల సంఖ్య మరింత పెరిగే అవ కాశం ఉన్నట్లు- భావిస్తున్నారు. జమ్మూలో గురువారం మేఘ విస్ఫో టనం విరుచుకుపడింది. ఫలితంగా మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులు బలయ్యారు. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. పలు భవనాలు, దుకాణాలు తుడిచిపెట్టు-కుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపివేశారు. అయితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటనా సమయంలో అక్కడ దాదాపు 1200 మంది ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. కిశ్త్వాడ్‌లో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎస్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు- దాదాపు 300 మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్‌లో నిమగ్నమైంది. ఇప్పటివరకు లభ్యమైన మృతదేహాల్లో 21 మందిని గుర్తించినట్లు- అధికారులు వెల్లడించారు.

'సృష్టి' తరహాలోనే..

## మాదాపూర్‌లో ఫెర్టిలిటీ సెంటర్ల గుట్టురట్టు

అందింది. ఈ క్రమంలోనే ఫెర్టిలిటీ- కేంద్రాలపై పోలీసులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఏపీకి చెందిన నర్రెడ్డుల లక్ష్మి, ఆమె కుమారుడు నరేందర్‌రెడ్డిని అరెస్టు చేశారు. లక్ష్మి గతంలో ఎగ్ డోనర్, సరోగేట్ మదర్‌గా పని చేసినట్లు- సమాచారం. డబ్బు అవసరం ఉన్న పేద మహిళలను ఎంచుకున్న తల్లీ కొడుకులు ఎగ్ డోనర్, సరోగసి మదర్‌గా ఒప్పందాలు చేసి డబ్బు సంపాదిస్తున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. లక్ష్మి రెడ్డి మహారాష్ట్రలో మానవ అక్రమ రవాణా కేసులో నిందితురాలిగా ఉన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా.. 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు.. సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలోనూ ఇవా(శుక్రవారం) ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు.. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతరాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహాంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత.. ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

## ఓట్ల చోరీ జరిగితే తెలంగాణ, కర్నాటకలో కాంగ్రెస్ ఎలా గెలిచింది?

యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు- వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు- మాత్రమే ఎందుకు వస్తాయన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారిందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో తిరంగా ర్యాలీలు ఘనంగా నిర్వహించారని మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖత్వంతో జెండాలు ఎగురవేయనీయ లేదని ఆయన మండిపడ్డారు. ప్రధాని మోదీ వచ్చిన తరువాత ప్రతి ఒక్కరూ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం ప్రధాని మోదీ ఆలోచన అని పేర్కొన్నారు. మోదీ పాలనకు ముందు పరిస్థితి.. ఆ తర్వాత ఏమిటనేది ప్రజలు చూస్తున్నారని చెప్పారు. అవినీతి రహిత పాలన అందిస్తున్నారంటూ ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. రెండు రాజ్యాంగాలు అవసరం లేదంటూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోరాటం చేశారని వివరించారు. ఓట్లు-గల్లంతు విషయంలో ఎన్నికల సంఘానికి, బీజేపీకి, ప్రధాని మోదీకి ఏం సంబంధమంటూ ఆయన ప్రశ్నించారు దీనిపై ఫిర్యాదు చేస్తే.. ఈసీ చర్యలు తీసుకుంటుందన్నారు. ఎన్నికల సంఘాన్ని తాము మేనేజ్ చేసేలా ఉంటే 240 ఎంపీ సీట్లకు ఎందుకు పరిమితమవుతామంటూ ప్రతిపక్షాలను బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఒక్క ఇంట్లోనే 300 ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ వాళ్లు 60 ఏళ్ళు దేశాన్ని దోచుకున్నారని.. దీనిపై తాము మీరు రిగ్గింగ్ చేశారని ఎప్పుడైనా అన్నామా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యవహారంతో కాంగ్రెస్ పార్టీ కుక్కలు చింపిన విస్తరి అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్‌లో మీ పార్టీని నమ్మరని.. అక్కడ గెలిచేది బీజేపీనే అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వానికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇక మార్వాడీలు గో బ్యాక్ అనేది కొంతమంది కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలతో కలిసి నేతలు ఆడుతున్న నాటకమని ఆయన అభివర్ణించారు. గుజరాతీలు, మార్వాడీలు సంపద దోచుకునేందుకు రాలేదన్నారు. వారు వ్యాపారాలు చేసుకుని రాష్ట్ర సంపదను పెంచేందుకు వస్తున్నారని వివరించారు. దమ్ముంటే నగరంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల గురించి మాట్లాడాలంటూ రాజకీయ పార్టీలకు ఆయన సవాల్ విసిరారు. వాళ్ళ వల్లే బాంబు పేలుళ్లు జరుగు తున్నాయని ఆరోపించారు. మైనారిటీ-లు.. అన్ని వృత్తులలోని బీసీల పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్వాడీలు ఎవరి ఉత్పత్తులు దోచుకోవడం లేదని పేర్కొన్నారు. ఇది ఒక కుట్ర అని ఆయన అన్నారు. హిందూ సమాజం జాగృతం అవుతుందని.. ఆ క్రమంలో రోహింగ్యాలు గో బ్యాక్ అని తాము అంటామని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## పాక్, పీవోకేలో వర్ష బీభత్సం..

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాల్లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరపిలేకుండా కురుస్తోన్న వర్షాలకు భారీ ప్రాణ నష్టం సంభవించింది.గడిచిన 24 గంటల వ్యవధిలో 154 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. అనేక మందికి గాయాలైనట్లు తెలిపారు. పీవోకేలోని గిల్గిత్- బాల్టిస్థాన్‌లో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే అధిక మరణాలు సంభవించినట్లు అధికారులు తెలిపారు.బునేర్ జిల్లాలో 75 మంది మృతి చెందగా.. మాన్సెహ్రా జిల్లాలో 17 మంది, బాజౌర్, బాటాగ్రామ్ జిల్లాల్లో 18 మంది చొప్పున మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

# కుట్రల కత్తుల్ని దాటుతాం.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాం



శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది. అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసింది. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచాం. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. ఆనాడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చేసిన ప్రసంగం కోట్ల మంది భారతీయులను ఐక్యం చేసి, లక్ష్యం వైపు నడిచేలా చేసింది. కేవలం ప్రసంగాలు ఇవ్వడంతోనే సరిపెట్టలేదు, ఆ దిశగా కార్యచరణ తీసుకుని దేశ పురోగతికి బలమైన పునాదులు వేశారు. దృఢమైన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, గణతంత్ర దేశంగా భారత్‌ను నిలబెట్టడంలో గొప్ప రాజనీతిజ్ఞత ప్రదర్శించారు. పంచవర్ష ప్రణాళికల ద్వారా వ్యవసాయ, పారిశ్రామిక, వైజ్ఞానిక, సాంకేతిక రంగాల్లో దేశాన్ని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. ఆ నాటి స్ఫూర్తిని, ఆ మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రభాగాన నిలబెట్టే లక్ష్యాలతో మేం పరిపాలన సాగిస్తున్నాం. స్వాతంత్ర్యం సిద్ధించే సమయానికి దేశం అల్లకల్లోల పరిస్థితుల్లో ఉంది. శూన్యం నుండి మన ప్రయాణం మొదలైంది. శిఖరాలే లక్ష్యంగా సంకల్పం తీసుకుని మన పెద్దలు ఈ దేశాన్ని ముందుకు నడిపించారు. ఈ రోజు మనం చూస్తున్న ఆధునిక భారతం ఐదేళ్లలోనో, పదేళ్లలోనో సాధించిన విజయం కాదు. దీని వెనుక 79 ఏళ్ల కఠోర శ్రమ ఉంది. ఎందరో గొప్ప నాయకుల త్యాగం, చెమట, రక్తం ఉంది. ఈ సుదీర్ఘ ప్రస్థానం తర్వాతే నేడు మనం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తున్నాం. వారు అందించిన ఈ ఘనమైన వారసత్వాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లడం మన ముందున్న కర్తవ్యం. ఆ బాధ్యత నిర్వర్తించడంలో నేను సదా సిద్ధంగా ఉంటాను. ఆ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని సీఎం రేవంత్ చెప్పారు. 2023 డిసెంబర్ 7న మేము బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమ కారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీనవర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. ఇవి గొప్ప నిర్ణయాలు మాత్రమే కాదు.. అత్యంత సాహసోపేత నిర్ణయాలు కూడా. ఒక వైపు ప్రపంచ నగరాలతో పోటీ-పడే లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. మరో వైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం. ద్విముఖ విధానంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. మా ఆలోచనలో స్పష్టత ఉంది, అమలులో పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకుని, అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని మేం ఎంచుకున్నాం. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను 20 నెలల కాలంలోనే దేశానికి రోల్ మోడల్ గా నిలబెట్టాం. ప్రతి ఏటా ఫిబ్రవరి 4ను 'తెలంగాణ సోషల్ జస్టిస్ డే' గా జరుపుకోవాలని నిర్ణయించాం. మసకబారిన ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం. మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీ-శ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం పని చేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు- ఆదా అయ్యింది. ఇటీ-వలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు- సమకూర్చింది. యువత తెలంగాణ శక్తికి ప్రతీక. గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగింది. ఆ కుట్రను మేం ఛేదించాం. ఇవ్వాళ తెలంగాణలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు

## నేను ఆపకుంటే భారత్-పాక్ మధ్య అణుయుద్ధం జరిగేది

అమెరికా మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే, ట్రంప్ గతంలో అధ్యక్షుడిగా పని చేసినప్పుడు పుతిన్‌తో ఆరుసార్లు భేటీ కాగా.. రెండోసారి పదవి చేపట్టిన తర్వాత రష్యా అధ్యక్షుడితో ఇదే తొలి సమావేశం.

## ప్రజలపై పన్నుల భారం పెంచుతున్నారు

రెండు నెలల నుంచి ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ లో రెండు వేల కోట్ల భారం పడిందని, గతంలో 100 సర్వీస్ టాక్స్ ను 200 లు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెహికిల్ సర్వీస్ టాక్స్ 400 నుంచి వన్ పర్సంటేజ్ కు పెంచారని, రోడ్ టాక్స్, మోటార్ సైకిల్ టాక్స్‌ను నాలుగైదు వేలకు పెంచారని అన్నారు. రెండు నెలల నుంచి పెనాల్టీల రూపంలో రెండు వేల కోట్ల భారం మోపారని ధ్వజమెత్తారు. గతంలో 7100 కోట్లు- టాక్స్ వసూలు అయితే.. ఈ ఏడాది 6900 కోట్లు- మాత్రమే వచ్చిందని చెప్పారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, బడ్జెట్ 8000 కోట్లు- అంచనా వేశారని, ఇదేలా సాధ్యం అని హరీశ్ రావు ప్రశ్నించారు. అసెంబ్లీలో సుద్దపూస మాటలు మాట్లాడారని, వాస్తవంలో అన్ని పన్నుల పెంపు విధించారని చురకలంటించారు. పదేళ్ల బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్పోర్ట్ లో టాక్స్ లు రద్దు చేశామని, పేదలకు సాయం చేశామని గుర్తు చేశారు. పేదలపై ఈ పన్నుల భారాన్ని ఈ ప్రభుత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తాము పన్నులు తొలగిస్తే.. తమరు పన్నులు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా మార్పు అని నిలదీశారు. ఆర్ అండ్ బి, పిఆర్ లో అన్యూటి మోడల్ లో రోడ్లు వేయాలని కుట్రలు చేస్తున్నారని, ప్రజలపై దొడ్డి దారిన భారం వేసి ఆ అప్పులు కడుతున్నాని, దీన్ని ఉపసంహరించుకోవాలని హరీశ్ రావు హెచ్చరించారు. పండగలు వస్తే పాపం.. పండగకు ముందు వారం, పండగ తరువాత వారం ఆర్టీసీ ఛార్జీలు డబుల్ చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పంచడం బందు చేసి, పెంచడం షూరు చేసిందని, మద్యం ధరలు రెండు సార్లు పెంచారని చెప్పారు. ప్రతి గ్రామానికి మద్యం షాపులు తెరుస్తున్నారన్నారు


## విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకతే ప్రధానం

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40 విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము.. ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు-బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్.. మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా

## భారీ వర్షాల కారణంగా ఢిల్లీలో కూలిన చారిత్రక కట్టడం

ఉన్న దర్గా పైకప్పు శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కూలిపోయింది.శిథిలాల కింద పలువురు పర్యాటకులు చిక్కుకున్నట్లు సమాచారం. ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్..



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**జాతీయ రహదారులు, జాతీయ ఎక్స్‌ప్రెస్‌వేలపై ప్రయాణించే వాణిజ్యేతర వాహనదారుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.3 వేల వార్షిక టోల్‌పాస్ అమల్లోకి వచ్చింది.రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌లో ఈ పాస్‌ను యాక్టివేట్ చేసుకొనేందుకు ఓ లింక్‌ను రవాణాశాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), రహదారి రవాణా, హైవే మంత్రిత్వశాఖ వెబ్‌సైట్లలో కూడా ఈ లింక్ కనిపిస్తోంది. కార్లు, జీపులు, వ్యాన్‌లు తదితర వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే ఈ పాస్ వర్తిస్తుంది. దీంతో ఇక టోల్ చెల్లింపులకు ఫాస్టాగ్ కార్డులు పదేపదే రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. రూ.3 వేలతో ఫాస్టాగ్ టోల్‌పాస్ తీసుకునే కార్లు, జీపులు, వ్యాన్ల యజమానులు ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు (ఏది ముందైతే అది) జాతీయ రహదారులపై ప్రయాణించవచ్చు. నూతన విధానం వ్యక్తిగత కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే వర్తిస్తుంది. వాణిజ్య వాహనాలకు చెల్లుబాటు కాదు. 200 ట్రిప్పులు పూర్తయ్యాక మళ్లీ రూ.3వేలతో యాక్టివేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఏడాదిలో ఎన్నిసార్లైనా చేసుకోవచ్చు. ఇప్పటికే ఫాస్టాగ్ ఉన్నవారు మళ్లీ కొత్త ఫాస్టాగ్ కొనుగోలు చేయాల్సిన అవసరం లేదు. పాత ఫాస్టాగ్‌తోనే టోల్‌పాస్ యాక్టివేట్ చేసుకోవచ్చు.

## బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదు

**విజయవాడ(జనంసాక్షి):**పంద్రాగస్టు వేడుకల్లో బనకచర్లపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్లతో ఏ రాష్ట్రానికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు. బనకచర్లపై ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని.. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వాడుకుంటాం అని అన్నారు. విజయవాడలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోమాట్లాడుత..ఎగువ రాష్ట్రాల వరద నీటితో నష్టాలనూ భరిస్తున్నామని.. అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరమేంటి? అని పరోక్షంగా తెలంగాణ సర్కార్‌కు ప్రశ్నను సంధించారు. వరదను భరించాలి కానీ ఆ నీటిని వాడుకోవద్దా? అని నిలదీశారు. కాగా రాయలసీమను నీటితో సశ్యశామలంగా చేసేందుకు బనకచర్ల ప్రాజెక్ట్ ను నిర్మిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.



# అమెరికా ఒత్తిళ్లకు,పాక్ బెదిరింపులకు భయపడం

మరువలేనివి అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధైర్యసాహసాలు ప్రదర్శించిన వీరజవాన్లకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మన సైనికులు ఊహాకందనంత దారుణంగా శత్రువులను దెబ్బతీశారని ప్రశంసించారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాం అని మోదీ అన్నారు. సుదర్శన చక్రం గురించి వివరిస్తూ..ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోందన్నారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయన్నారు. దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా.. ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేళ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై మన దేశం దృష్టిపెట్టిందని.. ఇప్పుడు దాని ఫలితాలను చూస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రసంగం ముగిసిన అనంతరం ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలలను కలిశారు. సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా భావిస్తున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, పలు కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉండనున్నాయి. దీనిలో ప్రభుత్వ రక్షణ పరిశోధన సంస్థలు, ప్రైవేటు- కంపెనీల భాగస్వామ్యం ఉండనుంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాన్ని ముందుకుతీసుకెళ్లేలా ఇది ఉండనుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్, హైబ్రీడ్ యుద్ధ తంత్రాలు, వెన్నుపోటు- వ్యూహాల అమలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రధాని ప్రకటన రావడం గమనార్హం. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు- ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు. ప్రైవేటు- కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు- చెప్పారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదని ప్రధాని స్పష్టం చేశారు.స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమి కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయని మోదీ వివరించారు. అన్ని రంగాల్లో సంస్కరణలు తెస్తున్నాం. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు, చేర్పులు చేస్తున్నాం. దీపావళి కానుకగా జీస్టీలో మార్పులు తెస్తామని అన్నారు. ' భారత యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక తెస్తామని మోదీ తెలిపారు. దీనికి ప్రధానమంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు- వెల్లడించారు. జీఎస్టీపై రాష్ట్రాలతో చర్చించి మార్పులు చేర్పులు చేస్తున్నామన్నారు. ఇందులో కొత్తతరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయని, వీటిని సామాన్యులకు దీపావళి కానుకగా ఇస్తామని మోదీ అన్నారు. దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద అమలుచేయనున్నామని చెప్పారు.79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని.. ప్రైవేటు కంపెనీల్లో కొత్తగా చేరే ఉద్యోగులకు ప్రభుత్వం తరఫున నెలకు రూ.15వేలు అందించనున్నట్లు చెప్పారు. "అనేక సవాళ్లు ఎదుర్కొన్న భారత్.. నేడు స్వయంసమృద్ధి దిశగా నడుస్తోంది. తిండిగింజల కోసం ఇబ్బందిపడిన దేశం.. నేడు ప్రపంచానికి ఎగుమతి చేస్తోంది. ప్రతి రంగంలోనూ స్వయంసమృద్ధి వైపు అడుగులు వేస్తోన్న భారత్, ఎన్ని ఇబ్బందులొచ్చినా వెనకడుగు వేసేదే లేదు" అని పీఎం స్పష్టం చేశారు."స్వయంసమృద్ధి అంటే డాలర్లు, పౌండ్లు కాదు. సమున్నతంగా నిలబడటం. ఎగుమతి, దిగుమతులు, ఆదాయ వ్యయాలే స్వయంసమృద్ధి కాదు. మేకిన్ ఇండియా ఏంటో ఆపరేషన్ సిందూర్ చాటి చెప్పింది. భారత్‌లో తయారీ నినాదం రక్షణరంగంలో మిషన్ మోడ్‌లో పనిచేస్తోంది. భారత్ సమున్నత శక్తిగా ఎదుగుతోంది. ఇవాళ ప్రపంచం భారత్‌ను విస్మరించలేదు. టెక్నాలజీ కోసమో, సాయం కోసమో భారత్ ప్రపంచాన్ని అర్థించట్లేదు. సెమీ కండక్టర్లు సహా అనేక విషయాల్లో సొంత కాళ్లపై నిలబడుతోంది. 50-60 ఏళ్ల క్రితమే వీటి తయారీ ఆలోచన ఉంది. త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు మార్కెట్‌ను ముంచెత్తనున్నాయి" అని మోదీ వివరించారు. అమెరికా సుంకాల బెదిరింపుల నేపథ్యంలో పౌరులను ఉద్దేశిస్తూ మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.'చరిత్రను లిఖించాల్సిన సమయం ఇది. మనం ప్రపంచ మార్కెట్‌ను పాలించాలి. ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవాలి. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రపంచ మార్కెట్‌లో మన సామర్థ్యం నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. తక్కువ ధర, అధిక నాణ్యత అని లక్ష్యంగా పెట్టుకోవాలి. ఆర్థిక స్వార్థం పెరుగుతోంది. మన లక్ష్యాలను చేరుకోవడానికి ముందుకుసాగాల్సిన సమయం ఇది' అని మోదీ పేర్కొన్నారు. మన శక్తిని ఇతరులను తక్కువ చేసి మాట్లాడటంలో వృథా చేయకూడదని సూచించారు. మనల్ని మనం బలోపేతం చేసుకోవడంపై దృష్టిసారించాలన్నారు. దేశంలోని వ్యాపారులు, దుకాణదారులు స్వదేశీ ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రపంచం మన పురోగతిని గమనిస్తుందన్నారు. ప్రభుత్వ విధానాలతో మార్పులు అవసరమైతే తెలియజేయాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేక విధానాలను సహించేది లేదన్నారు. రైతులు మన ఆర్థిక వ్యవస్థకు ఎంతో తోడ్పడతారని అన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా భారత్‌కు ప్రపంచ దేశాల శుభాకాంక్షలు..!

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా, సింగపూర్, మాల్దీవుల నుంచి సందేశాలు అందాయి.భారత్‌తో తమ బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు."తమ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సగర్వంగా నిర్వహించుకుంటున్న భారత ప్రజలకు అమెరికా ప్రజల తరఫున శుభాకాంక్షలు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్, ప్రపంచంలో పురాతన ప్రజాస్వామ్యమైన యూఎస్‌ల మధ్య చారిత్రాత్మక సంబంధం కొనసాగుతోంది. భారత్, అమెరికా సంబంధాలు ఎంతో దృఢమైనవి. ఇరుదేశాలు మరింత శక్తిమంతమైన ఒప్పందాలను చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నాయి" - అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో "భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. న్యూఢిల్లీ సామాజిక-ఆర్థిక, శాస్త్రీయ, సాంకేతిక, ఇతర రంగాలలో విజయాన్ని సాధిస్తూ.. వేగవంతంగా ముందుకు సాగుతోంది. ప్రపంచ వేదికపై తగిన గౌరవాన్ని పొందుతోంది. అంతర్జాతీయ ఎజెండాలోని కీలక సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా వ్యవహరిస్తోంది. భారత్‌తో ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విలువైనదిగా భావిస్తున్నాం. మా ఉమ్మడి ప్రయత్నాల ద్వారా బహుళ రంగాలలో నిర్మాణాత్మక, ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే విధంగా చర్యలు తీసుకుంటున్నాం" -రష్యా అధ్యక్షుడు పుతిన్.."భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్, ఇజ్రాయెల్‌ల మధ్య ఉన్న స్నేహబంధం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాం" - ఇజ్రాయెల్ ఎంబసీ..

# కన్నకొడుకును చంపిన తల్లి

- **వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్నాడని దుశ్చర్య**

**మెదక్, ఆగస్ట్ 15 (జనంసాక్షి) :** మెదక్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది.. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని 25 ఏళ్ళ కన్న కొడుకుని తల్లి చంపేసింది. హత్యకు ప్రియుడు సైతం సహకరించారు. 9 నెలల తర్వాత అహ్మద్ పాషా (25) హత్య కేసును పోలీసులు ఛేదించారు. తూప్రాన్ (మం) వెంకటాయపల్లిలో ఘటన చోటు చేసుకుంది. యువకుడి మృతిపై ఎలాంటి ఫిర్యాదు రాకపోవడంతో 9 నెలలుగా విషయం బయటపడలేదు. పోలీసులు వివిధ చోట్ల మృతుడి పోస్టర్లు అంటించడంతో ఓ వ్యక్తి గుర్తుపట్టి పోలీసులకు వివరాలు అందించారు. ఆ వ్యక్తి వివరాల ఆధారంగా తల్లిని విచారించగా బాగోతం బయటపడింది. పోలీసుల కథనం ప్రకారం.. గతేడాది నవంబర్ 23న తూప్రాన్ పరిధిలోని హల్దీ వాగులో ఓ వక్తి శవం బయటపడింది. ఎవరో మర్డర్ చేసినట్లు- అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కేసు నమోదు చేసి ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. మృతుడికి సంబంధించిన ఫొటోలు వైరల్ చేశారు. పోలీసులకు కొన్ని సాంకేతిక ఆధారాలు దొరికాయి. వెంకటాయపల్లికి చెందిన 25 ఏళ్ల అహ్మద్ పాషాగా గుర్తించారు. ఎవరు చంపారు అనే కోణంగా దర్యాప్తు చేశారు. దీంతో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. అహ్మద్ తల్లి రెహనా(48) చంపినట్లు తేలింది. ఆమె భర్త చిన్నప్పుడే చనిపోవడంతో.. భిక్షపతి(55) అనే వ్యక్తితో 15 ఏళ్లుగా వివాహేతర సంబంధం కొనసాగించింది. ఈ విషయంలో తల్లి కొడుకుల మధ్య తరచూ గొడవలు చోటు- చేసుకునేవి. దీంతో ఆ తల్లి కొడుకు గొంతును తాడుతో బిగించి చంపేసింది. ప్రియుడితో కలిసి ఆ మృతదేహాన్ని వాగులో పారేసింది.

# గాంధీలది త్యాగాల చరిత్ర

- **బిజెపికి అలాంటి చరిత్ర లేదు: జగ్గారెడ్డి**



**హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** స్వాతంత్ర్య ఉద్యమం సమయంలో బిజెపి పాత్ర ఏమీ లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడి, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్వికులను అడిగితే వాస్తవాలు ఏమిటో చెబుతారని ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఏఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై విమర్శలు చేయడమే లక్షంగా పెట్టుకున్నారని బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్యాగాల గురించి తెలియని బిజెపి నాయకులు త్యాగాల కుటుంబంపై నిందలు వేస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. ధర్మం గురించి మాట్లాడే బిజెపి నేతలకు వారసత్వం గురించి తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ కుటుంబం కాశ్మీర్‌లోని బ్రాహ్మణ కుటు-ంబానికి చెందిన వారన్నారు. సోనియా, రాహుల్ గాంధీలకు ఉన్న గొప్ప గుణం బిజెపి నేతల్లో ఎవరికైనా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. దేశ ప్రజలు గతంలో సోనియా గాంధీని ప్రధానిని చేయాలన్న భావనతో కాంగ్రెస్‌ను గెలిపిస్తే, సోనియా గాంధీ ఆ పదవిని తీసుకోకుండా ప్రధానిగా మన్మోహన్ సింగ్‌ను నియమించారన్నారు. త్యాగాల గురించి మీకు తెలుసా? అని ఆయన ప్రశ్నించారు. తనకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోతే కొట్లాడుతానని జగ్గారెడ్డ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# పార్టీ మార్పు ఊహాగానాలు మాత్రమే

- **ప్రచారాలను తిప్పికొట్టిన పైలట్ రోహిత్ రెడ్డి**



**వికారాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** పార్టీ మార్పుపై మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి క్లారిటీ- ఇచ్చారు. తాను పార్టీ మారుతానని వస్తున్న పుకార్లను నమ్మొద్దంటూ తాండూరు మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. సోషల్ మిడియాలో తనపై వస్తున్న వార్తలను ఖండించారు. ప్రజలను మభ్యపెట్టేందుకు తనపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారన్నారు. గువ్వల బాలరాజును తానే పంపించానని మరికొందరి ఎమ్మెల్యేలను బీజేపీలోకి తీసుకెళ్తానన్నది అవాస్తవమన్నారు. బీజేపీ తనపై ఎన్ని కుట్రలు చేసిన వారికి లోంగలేదని స్పష్టం చేశారు. సొంత లాభంకన్న తాండురు అభివృద్ధి ముఖ్యమన్నారు. బీఆర్ఎస్‌లో సైనికుడిలా పనిచేస్తానని చెప్పారు.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవెర్చాలని డిమాండ్ చేశారు. త్వరలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులతో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ఇటీవల అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఆ షాక్ నుంచి బీఆర్ఎస్ పార్టీ తేరుకోక ముందే తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి కారు పార్టీకి రాజీనామా చేసి త్వరలోనే బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటు-న్నట్లు-గా వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి.

# డిజిపి జితేందర్‌కు మాతృ వియోగం

**హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** రాష్ట్ర డీజీపీ జితేందర్‌కు మాతృవియోగం కలిగింది. జితేందర్ తల్లి కృష్ణ గోయల్(85) శుక్రవారం ఉదయం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కృష్ణ గోయల్.. హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శనివారం ఉదయం మహాప్రస్థానంలో డీజీపీ తల్లి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కృష్ణ గోయల్ మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి, పలువురు రాజకీయ నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు సంతాపం ప్రకటించారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ మాతృమూర్తి మరణం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జితేందర్ కుటుంబానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. వారి మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబసభ్యులకు దేవుడు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.

# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం సిద్ధించింది

**పంద్రాగస్టు వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**



**కరీంనగర్ ఆగస్టు 15(జనంసాక్షి) :** ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినమని, త్యాగధనుల స్ఫూర్తితో ముందుకు సాగాలని, దేశ రక్షణకు యువత, కుల మతాలకు అతీతంగా ముందుండాలని మదర్సా అరబియా హిఫ్ జుల్ ఖురాన్ కరస్పాండెంట్ ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని 18వ డివిజన్ రేకుర్తి షేక్ ఖాన్ నగర్ లోని మదర్స అరబియా హిఫ్ జుల్ ఖురాన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మదర్సా ధార్మిక పండితులు హాఫీజ్ అబ్దుల్ రజాక్, హాఫీజ్ అహ్మద్ హిష్జి, హాఫీజ్ ఫజల్, హాఫీజ్ అబ్దుల్ హమీద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన గులాం అహ్మద్



**కరీంనగర్ ఆగస్టు 15 (జనంసాక్షి) :** ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ నగరంలో పంద్రాగస్టు పురస్కరించుకొని శుక్రవారం పలుచోట్ల జాతీయ జెండాను ఆవిష్కరించారు. భగత్ నగర్ ఐపీఎస్ స్కూల్, ఖాన్‌పుర అబూ బకర్ మదర్సా, సలఫీ నగర్ బొమ్మకల్ 34వ డివిజన్ ఎంఐఎం కార్యాలయంలో హుస్సేనీపుర మహమూదీయా మస్జిద్ ప్రాంతంలో, చింతకుంట అబూ హురేరా మదర్సాలో, ముకరం పుర జాఫ్రీ మస్జిద్ ఏరియాలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పలు మదర్సాలలో, స్కూల్లలో విద్యార్థులు గులాం అహ్మద్ కు ఘన స్వాగతం పలికారు. చిన్నారులకు ఆత్మీయంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 34 డివిజన్లో ఎంఐఎం పార్టీ గుర్తింపు చిహ్నమైన గాలిపటాలను చిన్నారులకు పంపిణీ చేశారు.

# ఐవీఎఫ్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ న్యూఢిల్లీ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో నారాయణగూడలోని ఐవిఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఐవిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షత వహించి జండా ఎగరవేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐవిఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా హాజరయ్యారు. తదనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ, స్వాతంత్రం తెచ్చిన మహనీయులను మనము మర్చిపోవద్దని, వాళ్ల స్ఫూర్తిని మనము ఆచరించి ఈ దేశ భవిష్యత్తును మనము కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అదేవిధంగా ఐవిఎఫ్ ను అంచలంచలుగా అభివృద్ధి చేశామని, ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో రమేష్‌ను పుట్టినరోజు సందర్భంగా సత్కరించారు. ఐవిఎఫ్ తెలంగాణ ఉపాధ్యక్షుడిగా అడ్మినిస్ట్రేటర్‌గా డాక్టర్ నీలా శ్రీధర్ ను ఎంపిక చేసి, ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ అడ్వైజర్ ముస్త్యాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్, అదన ప్రధాన కార్యదర్శి కటకం శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ కట్ట రవికుమార్, నరేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి మంజుల స్వాతి, సరాఫ్ తులసిగుప్తా, ఉడుతా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సును ఢీకొన్న లారీ

**25మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు**

**రాయపర్తి, ఆగస్ట్15 (జనంసాక్షి) :** రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారు ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును లారీ ఢీకొట్టింది. వరంగల్ నుంచి తొర్రూరు వైపుకు వెళ్తున్న బస్సుని వరంగల్ వైపు వస్తున్న లారీ ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 25మందికీ ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో బస్ లో సుమారు 44 మంది ప్రయాణికులు వున్నట్టు- ప్రాథమిక సమాచారం. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయకచర్యలు ప్రారంభించారు. క్షతగాత్రులను 108లో చికిత్స నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. లారీ క్యాబిన్లో లారీ డ్రైవర్ ఇరుక్కుపోయాడు. జెసిబి సహాయంతో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీశారు. సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రయాణికుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతా భయానకంగా మారింది.

# దేశాభివృద్ధికి ఒక మూలస్తంభంగా ఎస్‌బీఐ

**హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్**

**కోఠిలోని స్థానిక ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**హైదరాబాద్ (జనంసాక్షి) :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్థానిక ప్రధాన కార్యాలయం, హైదరాబాద్, మన ఉమ్మడి వారసత్వం, విలువలను జరుపుకునే సృజనాత్మక, ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా దేశభక్తి గర్వం, జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంది. హైదరాబాద్ సర్కిల్ సీజీఎం ఎస్.రాధాకృష్ణన్, హైదరాబాద్‌లోని కోటిలోని స్థానిక ప్రధాన కార్యాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జాతీయ జెండాను ఎగురవేశారు. ఆ తర్వాత పాల్గొన్న వారందరూ జాతీయ గీతాన్ని ఆలపించారు. దేశ నిర్మాణంలో పౌర సంస్థలు పోషించిన కీలక పాత్రను ఆయన నొక్కిచెప్పారు. వాటిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అత్యంత ప్రభావవంతమైనదిగా గుర్తించారు. పరిశ్రమ, సేవల నుండి విద్య, ఆరోగ్య సంరక్షణ వరకు, ఎస్ బీఐ భారతదేశ అభివృద్ధికి ఒక మూలస్తంభంగా ఉంది. ఎస్ బీఐ అతిపెద్ద వాణిజ్య బ్యాంకు, అత్యంత లాభదాయక సంస్థ, ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయ బ్రాండ్‌లలో ఒకటిగా ఎస్ బీఐ హోదాను గర్వంగా ఆయన గుర్తించారు. తెలంగాణలో ఎస్ బీఐ 60 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, సీజీఎం సర్ ధైర్యమైన నిబద్ధతను ప్రకటించారు. ఈ సంవత్సరం ప్రతి జిల్లాలో మార్కెట్ వాటాను 1% పెంచడం. ఎస్ బీఐ సమ్మిళిత బ్యాంకింగ్ తత్వాన్ని బలోపేతం చేస్తూ, ఈ లక్ష్యంలో ఐక్యంగా ఉండాలని ఆయన అన్ని నాయకులు-సీజీఎంలు, జిఎంఎస్, బిజిఎంలు, ఏజీఎం ఉద్యోగి సంఘాలకు పిలుపునిచ్చారు. రాధాకృష్ణన్ ఈశాన్య ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. అక్కడి లాజిస్టికల్ సవాళ్లను తెలంగాణలోని ప్రాపృత మరియు అవకాశాలతో పోల్చారు, ఇక్కడ అందుబాటులో ఉన్న అధికారాలను, బాధ్యతను అందరూ గుర్తించాలని ఆయన కోరారు. ఎస్ రాధాకృష్ణన్ పహల్గామ్ ఉగ్రవాద దాడి భావోద్వేగ ప్రభావాన్ని ప్రస్తావించారు. ప్రతి ఒక్కరూ తమ ఉమ్మడి మానవత్వాన్ని, సహోద్యోగులు, కస్టమర్‌లతో సహా తోటి పౌరులను రక్షించడం, మద్దతు ఇవ్వడం విధిని గుర్తు చేశారు. రోజువారీ సంభాషణలలో గుర్తింపు, గౌరవం, దయ ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. తిరిగి సెల్యూట్ చేయడం నుండి సబార్డినేట్‌లను గుర్తించడం వరకు. మన తోటి పౌరుల పట్ల మనకున్న చిన్న ప్రేమతో మన కస్టమర్లు మరియు సహోద్యోగులకు సేవ చేయాలని పిలుపునిస్తూ సీజీఎం తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఎంసి, సీఎస్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జి రామకృష్ణ, ఎస్ బీఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు షెన్‌బాగా దేవి, (జనరల్ మేనేజర్ ఎన్ డబ్ల్యూ-1), శ్రీ సతీష్ కుమార్, (జనరల్ మేనేజర్ ఎన్ డబ్ల్యూ-2), డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ మేనేజ్‌మెంట్ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# శాంతి ఒప్పందానికి రష్యా సిద్ధం

తాను భావిస్తున్నానన్నారు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ భేటీ గురించి మాట్లాడారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పుతిన్‌లు శాంతి నెలకొల్పేందుకు సిద్ధంగా ఉన్నారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్‌కు అరుదైన ఖనిజాలు అందిం చేందుకు యూఎస్ సిద్ధంగా ఉందా అనే ప్రశ్నకు సమాధాన మిస్తూ.. ఈ భేటీ రష్యాతో పాటు అమెరి కాకు కూడా చాలా ముఖ్యమన్నారు. వేలాది మంది సైనికులను రక్షించడానికే తాను ఇదంతా చేస్తున్నట్లు వివరించారు. పుతిన్‌తో జరగనున్న ఈ సమావేశం 25శాతం విఫలం అయ్యే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు. ఈక్రమంలో జెలెన్‌స్కీ, పుతిన్‌లతో కలిసి మరో సమావేశం ఉంటుందని సూచనప్రాయంగా తెలిపారు. అందులో యూరోపియన్ నాయకులు ఉండొచ్చన్నారు. అక్కడ మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. పుతిన్, జెలెన్‌స్కీలు కలిసిపోతే బాగుంటుం దని అభిప్రాయపడ్డారు. ఈసందర్భంగా తాను అధికారంలో ఉండి ఉంటే.. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య అసలు యుద్ధం జరిగి ఉండేది కాదని ఉద్ఘాటించారు. ఇక, ఈ భేటీని ఉద్దేశిస్తూ పుతిన్ ఓ వీడియో విడుదల చేశారు. యుద్ధాన్ని ముగించి, శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ నిజాయితీగా చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. అణ్వాయుధాలపై నియంత్రణ ద్వారా రష్యా, అమెరికా, ఐరోపా దేశాలతో సహా ప్రపంచమంతా శాంతి నెలకొల్ప వచ్చని ఈ సందర్భంగా సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లాలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతతో పాటు- 250 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాజేంద్ర నగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ నేతలు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. బి ఆర్ ఎస్ పార్టి కీ చెందిన సంఘసేవకుడు సోమ శ్రీనివాస్ గుప్తా తో పాటు- సుమారు 250 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.

# ఉన్నత చదువుల కోసం అమెరికాకు కవిత తనయుడు

**ఫామ్‌హౌజ్‌కు వెళ్లి తండ్రి ఆశీర్వాదం తీసుకున్న కవిత**

**కెసిఆర్ పిలుపుతో ఫామ్‌హౌజ్‌కు వెళ్లిన పలువురు నేతలు**

**గజ్వేల్, ఆగస్ట్15 (జనంసాక్షి) :** తన కొడుకు ఉన్నత చదువుల కోసం అమెరికా వెళుతున్న సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు- కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీ-లో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీ-ఆర్, హరీష్ రావులతోపాటు- పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు.

## 78 ఏళ్ల స్వాతంత్ర్య భారత్ అభివృద్ధి యాత్రలో..

# విజయాలు, వైఫల్యాలు

1947లో స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి 2025 వరకు భారతదేశం 78 ఏళ్ల ప్రయాణంలో ఆర్థిక, సామాజిక రంగాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. అయితే పేదరికం, నిరక్షరాస్యత, అసమానతలు వంటి సవాళ్లతో ఇంకా పోరాడుతోంది. ఈ వ్యాసం భారత అభివృద్ధిని విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మకంగా పరిశీలిస్తుంది. గణాంకాల ఆధారంగా పేదరికం నుంచి మహిళల అభివృద్ధి, వలసల వరకు అన్ని రంగాలను స్పృశిస్తూ, నిజమైన అభివృద్ధి అంటే ఏమిటి? ప్రస్తుత దిశ ఏమిటి? అని చర్చిద్దాం.



**పేదరికం:** పేదరికం భారత అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా ఉంది. 2024లో పేదరిక రేటు ఐదు శాతం కంటే తక్కువకు పడిపోయింది. ఇది 2011-12లో 16.2 శాతం నుంచి 2022-23లో 2.3 శాతానికి తగ్గినట్లు అంచనా వేయబడింది. అయితే, 2024లో 12.9 కోట్ల మంది భారతీయులు రోజుకు రెండు డాలర్ల కంటే తక్కువతో జీవిస్తున్నారు. ఇది విమర్శనీయం: ప్రభుత్వ ప్రణాళికలు (ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ ,అన్న యోజన వంటివి) పేదరికాన్ని తగ్గించినప్పటికీ, గ్రామీణ-పట్టణ అసమానతలు (గ్రామీణ పేదరికం 4.86 శాతం, పట్టణం 4.09 శాతం) ఇంకా ఉన్నాయి. నిజమైన అభివృద్ధి పేదరిక నిర్మూలనకు బదులు, స్థిరమైన ఉపాధి సృష్టి మీద ఆధారపడాలి. జనాభా 145 కోట్లకు, పేదల సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండటం వల్ల సామాజిక సహాయ కార్యక్రమాలకు ఎక్కువ మానవ వనరులు అవసరం ఉంది .కానీ ప్రస్తుతం కొరత ఉంది.

**నిరక్షరాస్యత - విద్య:** నిరక్షరాస్యత, విద్యా రంగాల్లో పురోగతి కనిపిస్తోంది. 2023లో అక్షరాస్యత రేటు 77 శాతానికి చేరింది, 2022 నుంచి ఒక శాతం పెరిగింది. మిజోరం (98.6 శాతం), లక్షద్వీప్ (97.3 శాతం) వంటి రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉండగా, బిహార్ (70.9 శాతం) వెనుకబడింది. విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జీఈఆర్ - గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) ప్రాథమిక స్థాయిలో 100 శాతానికి మించి ఉంది. ఉన్నత విద్యలో 28.4 శాతం. అయితే, నాణ్యతా సమస్యలు (డ్రాపౌట్ రేట్లు, ఉపాధ్యాయుల కొరత) విమర్శనీయం. 14.72 లక్షల స్కూళ్లలో 24.8 కోట్ల విద్యార్థులు, 98 లక్షల ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, డిజిటల్ డివైడ్ గ్రామీణ విద్యను దెబ్బతీస్తోంది. అసమానతలను చూస్తే... షెడ్యూల్డ్ కులాలు, తెగలలో అక్షరాస్యత తక్కువ. జనాభాకు తగినట్లుగా ఉపాధ్యాయుల రేషియో చూస్తే ప్రస్తుతం 98 లక్షల మంది ఉన్నారు. కానీ కనీసం 1.1 కోట్ల మంది అవసరం ఉంది. కొరత 10-15 లక్షల మంది, ముఖ్యంగా గ్రామాల్లో 1.1 లక్షల స్కూళ్లు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి.

**వైద్యం:** వైద్య రంగంలో జీవితకాలం 70.6 సంవత్సరాలకు చేరింది (2024), శిశు మరణాల రేటు 25.8/1000కు తగ్గింది. ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్-5 (నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5) ప్రకారం, అండర్-5 మరణాలు 42/1000. అయుష్మాన్ భారత్ వంటి యోజనలు సహాయపడ్డాయి. కానీ పట్టణ-గ్రామీణ వ్యత్యాసాలు (గ్రామాల్లో వైద్య సదుపాయాల కొరత) ఇంకా ఉన్నాయి. విమర్శ: ప్రైవేట్ హెల్త్‌కేర్ ఆధారపడటం పేదలకు భారమవుతోంది. జనాభాకు అనుగుణంగా వైద్యులు: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రమాణం 1:1000 ప్రకారం ఉండాలి . 145 లక్షల మంది అవసరం. ప్రస్తుతం 13.86 లక్షల అలోపతిక్ వైద్యులు, 5.65 లక్షల ఆయుష్ వైద్యులు ఉన్నారు. మొత్తం రేషియో 1:811. కానీ అలోపతిక్‌లో కొరత 6 లక్షల మంది, 2030 నాటికి 20 లక్షల అదనంగా అవసరం ఉంటుంది.

**పారిశ్రామిక - వ్యవసాయం:** పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్)లో కీలకం. 2024లో వ్యవసాయం 16 శాతం దోహదపడింది. పరిశ్రమ 25-28 శాతం, సర్వీసులు 55 శాతం. వ్యవసాయం 46 శాతం ఉపాధి ఇస్తుంది. కానీ వాతావరణ మార్పులు, నీటి కొరతలు సవాళ్లు గా ఉన్నాయి. పరిశ్రమలో 6.2 శాతం వృద్ధి, కానీ ఎమ్ఎస్ఎమ్ఇ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)లు సమస్యల్లో ఉన్నాయి. జనాభాకు తగినట్లుగా ఇంజనీర్ల సంఖ్యను చూస్తే ప్రతి సంవత్సరం 10 లక్షల మంది ఇంజనీర్లు గ్రాడ్యుయేట్లు అవుతున్నారు, ప్రస్తుతం మొత్తం 1.5 కోట్ల మంది ఉన్నారు. కానీ అవసరం 50 లక్షల మంది మాత్రమే, 83 శాతం నిరుద్యోగులు లేదా అన్‌ఎంప్లాయబుల్ గా ఉన్నారు. కొరత కాదు, అధిక సరఫరా సమస్య.కానీ వీరిలో నిపుణుల కొరత 60 శాతానికి మించి ఉంది.కేవలం డిగ్రీ చూసి ఉద్యోగాలు ఎవరూ ఇవ్వరు.

**చేతి వృత్తులు:** చేతి వృత్తులు (హ్యాండిక్రాఫ్ట్) 70 లక్షల మందికి ఉపాధి ఇస్తాయి. ఎగుమతులు రూ.31,095 కోట్లు (2024). అయితే, సాంకేతికత లేకపోవటం వల్ల ఎగుమతులు స్థిరంగా లేవు. జనాభాకు ఈ రంగంలో నైపుణ్యవంతులు: 70 లక్షల మంది ఉన్నప్పటికీ, ఆధునికీకరణకు అదనపు 20 లక్షల మంది అవసరం ఉంది, కానీ వీరిలో చాలా మంది కి శిక్షణ కొరత చాలా ఎక్కువగా ఉంది.

**మహిళల అభివృద్ధి:** వర్క్‌ఫోర్స్ పార్టిసిపేషన్ 2019లో 21.8 శాతం నుంచి 2024లో 25-40 శాతానికి పెరిగింది. జెండర్ ప్యారిటీ ఇండెక్స్‌లో పురోగతి, కానీ లీడర్‌షిప్‌లో మహిళలు 12.7 శాతం మాత్రమే. విమర్శ: సాంస్కృతిక అడ్డంకులు, భద్రతా సమస్యలు మహిళలను వెనక్కి లాగుతున్నాయి. జనాభాలో మహిళలు 48 శాతం, కానీ ఉపాధి రంగాల్లో తక్కువ పాల్గొనటం వల్ల సమానత్వ అభివృద్ధి కన్పించటం లేదు.

**రక్షణ:** రక్షణ రంగంలో బడ్జెట్ రూ.6.81 లక్షల కోట్లు (ప్రపంచంలో ఐదవ స్థానం), 2024లో 1.6 శాతం పెరిగింది. చైనా ముప్పును ఎదుర్కోవటానికి సరిపోదు, మానవ వనరులు (పెన్షన్లు)పై ఎక్కువ ఖర్చు. జనాభాకు తగిన సంఖ్యలో సైనికులు లేరు.కేవల 14 లక్షల మంది సైన్యంలో ఉన్నారు. వీరిలో కూడా పార్టైమ్ సైనికులు ఉన్నారు. వీరు నాలుగేళ్ళ తర్వాత రిటైర్మెంట్ తీసుకోవాలి. పైగా ఈ రోజుల్లో సైనికుల సంఖ్య కంటే సాంకేతిక రక్షణ తో కూడిన ఆయుధాలు మిస్సైల్స్, సెల్ఫ్ డిఫెన్స్ సిస్టం అవసరం ఉంది. రక్షణ బడ్జెట్ పెంచాలి. ఇతర దేశాల పై ఆధారపడకుండా స్వదేశీ ఆయుధాలు అవసరం ఉంది. కానీ ఆధునికీకరణకు అదనపు నిధులు , నైపుణ్యవంతుల అవసరం కనపడుతుంది.

**నిరుద్యోగం :** నిరుద్యోగం 2024లో 4.2-5.6 శాతం మధ్య ఉంది. 2017-18లో 6 శాతం నుంచి తగ్గింది. యువతలో ఎక్కువ (కేరళ 29.9 శాతం), స్కిల్ గ్యాప్ సమస్య ఉంది. జనాభాకు ఉపాధి: 46 కోట్ల మంది లేబర్ ఫోర్స్, కానీ నిరుద్యోగులు 3-4 కోట్లు.ఇది దేశానికి పెద్ద సమస్యగా మారుతుంది.చదువుకున్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది.స్వయం ఉపాధి అవకాశాలు మెండుగా పెరగాలి. స్టార్టప్ కంపెనీ విరివిగా రావాలి.నూతన ఆవిష్కరణల అవసరం ఉంది. ఎంప్లాయిమెంట్ క్రియేషన్ పారిశ్రామికీకరణ జరగాలి. ఆటోమేషన్ వల్ల రోబోట్లు ఆవిర్భావం తర్వాత ఈ నిరుద్యోగ సమస్య సర్వీస్ సెక్టార్ లో ఎక్కువ గా కన్పిస్తుంది.

**అసమానతలు:** కోఎఫీషెంట్ 0.33-0.41 మధ్య, 2023లో 0.410కు పెరిగింది. రాష్ట్రాల మధ్య (దక్షిణ, ఉత్తర) తేడాలు ఎక్కువగా ఉన్నాయి.

**సంపన్నుల వలసలు:** ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు విదేశాలకు వెళ్తున్నారు, 2024లో 4300 మిలియనీర్లు వలస వెళ్లారు. పౌరసత్వం వదులుకున్నవారు 2024లో 2.06 లక్షలు, 2019 నుంచి 10 లక్షలు మించి. కారణాలు: మెరుగైన జీవనం, విద్య, భద్రత. ఇది బ్రెయిన్ డ్రెయిన్‌గా విమర్శించబడుతోంది.

**నిజమైన అభివృద్ధి - ప్రస్తుత దిశ:** హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ (హెచ్‌డిఐ) 2025లో 0.685కు చేరి, 130వ స్థానం. పర్ క్యాపిటా ఇన్‌కమ్ రూ.2,53,000. ప్రస్తుత దిశ: మధ్య ఆదాయ దేశంగా పురోగమిస్తోంది, జిడిపి వృద్ధి 7.2 శాతం. అయితే, అసమానతలు, పర్యావరణ సమస్యలు సవాళ్లు. నిజమైన అభివృద్ధి సమానత్వం, స్థిరత్వం మీద ఆధారపడాలి, లేకుంటే వృద్ధి ఆగిపోతుంది. 78 ఏళ్లలో భారత్ పురోగతి సాధించినప్పటికీ, అసమానతలు, వలసలు ఆందోళన కరం. సమగ్ర అభివృద్ధికి సమాన అవకాశాలు, స్థిరప్రణాళికలు అవసరం.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

## భారత స్వాతంత్ర్య పోరాటంలో

# ముస్లింల పాత్రను విస్మరించగలమా?

బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీధుల్లో పోరాడిన వందల వేల మంది భారతీయ ముస్లింల పేర్లను లెక్కించడం, వారి త్యాగాలను విస్మరించడం అసాధ్యం. స్వాతంత్ర్యం కోసం హిందువులు, ముస్లింలు ఐక్యంగా పోరాడిన ఘన చరిత్ర మనది. కానీ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనకపోవడమే కాకుండా, బ్రిటీష్ సామ్రాజ్యానికి సహకరించిన సంఘ్ పరివారం ముస్లింల దేశభక్తి గురించి, జాతీయత గురించి మాట్లాడుతున్న దురదృష్టకరమైన సందర్భంలో దేశం ఉంది.




కోట్లాదిమంది భారతీయులకు వాట్సాప్ విశ్వవిద్యాలయం ద్వారా భారతీయ ముస్లింపై 'జాతి వ్యతిరేకులు' అనే ముద్ర వేసే అసత్య సమాచారం వండి వడ్డిస్తున్నారు. అయితే, చరిత్రను ఒక్కసారి పరిశీలిస్తే భారతీయ ముస్లింలు స్వాతంత్ర్య పోరాటంలో అద్భుతమైన పాత్ర పోషించడమే కాకుండా, వలసవాద వ్యతిరేక జాతీయ పోరాటంలో సంతోషంగా తమ ప్రాణాలను అర్పించారనేది తెలుస్తోంది. 1857 నాటి మహా తిరుగుబాటు బహదూర్ షా జఫర్ నాయకత్వంలో భారతదేశం నుండి బ్రిటిష్ వారిని తరిమికొట్టడానికి హిందువులు, ముస్లింలు చేసిన అత్యంత శక్తివంతమైన ఉమ్మడి ప్రయత్నం. భారతదేశంలోని తూర్పు ప్రాంతాల నుండి నియమించబడిన అధిక సంఖ్యలో హిందూ అగ్రవర్ణ సిపాయిలు, ఝాన్సీ లక్ష్మీబాయి, తాంతియాతోపే లాంటి అనేకమంది సంస్థానాధీశులు జఫర్‌ను తిరుగుబాటు నాయకుడిగా ఎన్నుకున్నారు. అనేక కారణాల వల్ల తిరుగుబాటు విఫలమైనప్పటికీ, బ్రిటిష్ వారు ప్రధాన కుట్రదారులుగా ముస్లిం సమాజాన్ని గుర్తించారు. తిరుగుబాటుకు కేంద్రంగా ఉన్న ఢిల్లీ ముస్లింలను తాకిన విషాదం దారుణమైనది, భయంకరమైనది.

1885లో భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) స్థాపించబడిన రెండు సంవత్సరాలలోపు, బొంబాయికి చెందిన బద్రుద్దీన్ త్యాబ్జీ దానికి అధ్యక్షుడయ్యాడు. బద్రుద్దీన్, అతని సోదరుడు కమ్రుద్దీన్ త్యాబ్జీ ఇద్దరూ ఐఎన్‌సీ స్థాపనలో పాల్గొన్నారు. స్వదేశీ ఉద్యమం కాలంలో కూడా, ముస్లిం నాయకులు తమ హిందూ సోదరుల మాదిరిగానే దేశభక్తులుగా ఉద్యమంలో పాల్గొన్నారు. సాధారణ ముస్లింల అపారమైన భాగస్వామ్యాన్ని మనం చూడవచ్చు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా 1905 జూలైలో జరిగిన ర్యాలీలో పబ్నా, ఖుల్నాలోని ముస్లిం రైతుల సోదరభావం, హృదయపూర్వక దృశ్యాలు కనిపిస్తాయి. అదే సంవత్సరం సెప్టెంబర్ 23న, కలకత్తాలోని హిందూ-ముస్లిం విద్యార్థులు ఐక్యంగా పదివేల మందితో కవాతు నిర్వహించారు. అక్కడ అబ్దుల్ రసూల్, "మేము ఇక్కడ హిందువులు, మహమ్మదీయులు ఇద్దరూ ఒకే మాతృ దేశం - బెంగాల్‌కు చెందినవారము" అని ప్రకటించారు. హుగ్లీలో వందేమాతరం, అల్లా-హో-అక్బర్ నినాదాలు కలిసిపోయాయి. ఘజ్నవి యునైటెడ్ బెంగాల్ కంపెనీ, బెంగాల్ హొజరీ, బెంగాల్ స్టీమ్ నావిగేషన్ కంపెనీ వంటి ముస్లింల వ్యాపార సంస్థలు ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించాయి. 1906 నాటి గ్రేట్ ఈస్ట్ ఇండియా రైల్వే సమ్మె సమయంలో అబుల్ హుస్సేన్, లియాకత్ అలీ చాలా ప్రముఖ ఆందోళనకారులు. సమ్మె సమయంలో ముస్లిం లోకోమోటివ్ డ్రైవర్లు ఖురాన్‌పై ప్రతిజ్ఞ చేసి సమ్మెలో పాల్గొన్నారు.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత భారతదేశంలో ప్రజా రాజకీయాల యుగం ప్రారంభమైనప్పుడు, ముస్లింలు అందులో పాల్గొనడంలో ఏమాత్రం లోటు లేదు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని 1921 అహ్మదాబాద్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో మౌలానా హస్రత్ మోహాని, భారత కమ్యూనిస్ట్ పార్టీ స్వామి కుమారానందతో కలిసి ప్రతిపాదించారు. అదేవిధంగా, జూన్ 1922లో, లక్నోలో జరిగిన ఖిలాఫత్ కమిటీ, జమియత్-ఉల్-ఉలేమా సంయుక్త సమావేశం 'స్వరాజ్' అనే పదాన్ని 'సంపూర్ణ స్వాతంత్ర్యం' అనే పదంతో భర్తీ చేయాలని కాంగ్రెస్ ను డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ఆమోదించింది. భారత జాతీయ కాంగ్రెస్ 1929 డిసెంబర్‌లో మాత్రమే పూర్తి స్వాతంత్ర్య తీర్మానాన్ని ఆమోదించిందని గుర్తుంచుకోవాలి.

1920లో తాష్కెంట్‌లో ఏర్పడిన భారత కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన నాయకులలో ముస్లింలు ఉన్నారు. ఖలీఫాను పునరుద్ధరించడం అనే డిమాండ్ వదిలి భారతీయ ప్రజల సామాజిక-ఆర్థిక విముక్తిని తమ లక్ష్యంగా చేసుకున్నారు. అందువల్ల, ప్రారంభ ముస్లిం కమ్యూనిస్టులలో కొందరు కాంగ్రెస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టే దూరదృష్టి గల ప్రశ్నలను సంధించారు. కాకాబాబు అని ముద్దుగా పిలువబడే ముజఫర్ అహ్మద్, భారత కమ్యూనిస్ట్ పార్టీ యొక్క అత్యంత అంకితభావం కలిగిన సభ్యులలో ఒకరు. మతపరమైన గుర్తింపులపై ఏకైక ప్రాధాన్యతను చూపడం, దోపిడికి గురవుతున్న ప్రజలను మతపరంగా విభజించి, మతపరమైన విభజన మనస్తత్వాన్ని సృష్టించే ఉద్యమ నాయకుల రాజకీయాలను, మతతత్వం వెనుక ఉన్న వర్గ కోణాన్ని కూడా కాకాబాబు గ్రహించాడు. మతతత్వం అనేది పాలక వర్గాల యొక్క ద్విపద వ్యూహమని, వివిధ దోపిడి వర్గాల అంతర్గత బేరసారాల శక్తి పెంచడం, పేదల సమిష్టి బేరసారాల శక్తిని బలహీనపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన వాదించారు. కాకాబాబు హెచ్చరిక నేటి భారతదేశానికి చాలా సందర్భోచితంగా ఉంది. సరిహద్దు గాంధీగా పేరుగాంచిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ 1926 సెప్టెంబర్‌లో ఖుదాయే ఖిద్మత్ గార్స్ ను స్థాపించాడు. వారు శాంతి, ఐక్యత, అహింస సందేశాన్ని వ్యాప్తి చేశారు. దండి ఉప్పు సత్యాగ్రహం యాత్ర కాలంలోనూ ఖాన్ అత్యంత చురుకైన వ్యక్తిగా మారాడు. గాంధీ పిలుపు మేరకు, అతను బార్దోలికి వెళ్ళాడు, అక్కడ అతను అహింసను ఇస్లాంతో అనుసంధానించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయోద్యమంలో ముఖ్య ముస్లిం నాయకులలో ఒకరిగా కొనసాగాడు. 35 సంవత్సరాల వయసులోనే భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షుడిగా పనిచేశాడు. అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు.

భారతదేశ విప్లవాత్మక ఉద్యమం కూడా షహీద్ అష్ఫాకుల్లా ఖాన్ చేత అలంకరించబడింది. అతను భారతదేశ స్వాతంత్ర్యం కోసం హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ (హెచ్ఆర్ఏ) సభ్యుడిగా కకోరి కుట్ర కేసులో ఉరిశిక్ష విధించబడి దేశం కోసం తన ప్రాణాలను అర్పించాడు. భగత్ సింగ్ లాంటి వారికి స్ఫూర్తిగా నిలిచారు. జై హింద్ అనే దేశభక్తి నినాదాన్ని జైన్-ఉల్-అబిదీనాలియాస్ అబిద్ హసన్ ప్రచారం చేశారు, వీరు నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు సన్నిహితుడు, ఇండియన్ నేషనల్ ఆర్మీ అధికారి. బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వీధుల్లో పోరాడిన వేలాది మంది భారతీయ ముస్లింల పేర్లను వివరించడం అసాధ్యం. ఈ వాదన వాస్తవికతను వారిలో చాలామంది తమ ఏకైక నివాసంగా భావించిన భారతదేశంలోనే ఉండటానికి ఎంచుకున్నారనే వాస్తవం ద్వారా నొక్కి చెప్పవచ్చు. హిందూత్వ శక్తులు చరిత్రను తిరిగి రాయడానికి ఎంత ప్రయత్నించినా భారతదేశం వారి నివాసంగానే ఉంటుంది. ఎప్పటికీ అది అలాగే కొనసాగుతూ ఉంటుంది. నాడు బ్రిటిష్ వారికి తొత్తులుగా పని చేసి, నేడు దేశాన్ని మతరాజ్యంగా మార్చడానికి ప్రయత్నం చేస్తున్న సంఘ్ పరివారం పై దేశభక్తి యుత హిందూ, ముస్లింలు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలి.

మొహమ్మద్ వసీమ్
తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

# స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం

భౌతిక స్వాతంత్రం వేరు. మానసిక స్వాతంత్రం వేరు. భౌతిక స్వాతంత్రం అనేది ఒక దేశం భౌగోళిక సరిహద్దులపై ఆధార పడి ఉంటుంది. ఒక దేశాన్ని ఇంకో దేశం ఆక్రమించుకుంటే ఇతర దేశం యొక్క అధీనంలో ఉన్న ప్రజలు ముందుగా భౌతిక స్వాతంత్రాన్ని కోల్పోతారు. అంటే వారికి ఉన్న హక్కులను సక్రమంగా పొందలేరు. భౌతిక స్వాతంత్రం కోల్పోయిన తర్వాత మనిషి మానసిక స్వాతంత్రాన్ని కోల్పోతారు. చాలా సార్లు మనం ఇతర దేశాల ఆక్రమణలో లేక పోయినా, తోటి మనుషులు మనతో వ్యవహరించే తీరుపై కూడా మన మానసిక స్వాతంత్రం ఆధార పడి ఉంటుంది. మానసిక స్వాతంత్రం అనేది ఒక మనిషికిచ్చే గౌరవం, మర్యాద అనే విషయాలపై ఆధార పడి ఉంటాయి. అంటే మనకు అభిప్రాయం చెప్పే హక్కు ఉండాలి. నిర్మాణాత్మకంగా విమర్శలు చేసే స్వేచ్ఛ ఉండాలి. తీసుకునే ఆహారంపై,వేసుకునే దుస్తులపై ఆంక్షలు వుండకూడదు. ఇతరుల వ్యక్తిగత విషయాలలోకి ఎక్కువగా జోక్యం చేసుకోకూడదు. జీవించే హక్కు అందరికి సమానంగా అందాలి. ఇందుకు ప్రజలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలి.

ఒక దేశానికి ఆ దేశం రాసుకున్న రాజ్యాంగమే అంతిమ న్యాయ నిర్ణేతగా ఉండాలి. అంటే ఏ ఇద్దరో, ముగ్గురో కలసి కూర్చొని రాస్తే అది రాజ్యాంగం అవదు. దీనిపై మంచి చర్చ జరగాలి. ఇందులో ప్రజల యొక్క విశాలమైన ప్రయోజనాలు ఇమిడి ఉండాలి. కాలానికి అనుగుణంగా మార్పులు ఉండాలి. అయితే వీటి వల్ల అంతిమంగా ప్రజలకు మేలు జరగాలి. స్వేచ్ఛ,స్వాతంత్రం అంటే వేగంగా బైక్ నడపటం కాదు. ప్లాస్టిక్ జాతీయ జెండాలను ధరించడం కాదు. సోషల్ మీడియాలో బూతులు వాడటం కాదు. స్వాతంత్రం అంటే హక్కులను పొందుతూ, బాధ్యతగా వ్యవహరించడం. ఈ విషయం పాలకుల దగ్గర నుండి సామాన్య ప్రజల వరకు వర్తిస్తుంది. అంబేద్కర్ మహాశయుడు చెప్పింది కూడా ఇదే. ఎవరికి బానిసలుగా వుండకూడదు. వ్యక్తిగత ఆరాధన మంచిది కాదు. నిరంతరం అధ్యయనం చేయాలి. అదే విధంగా మహాత్మా గాంధీ పాటించిన విధంగా పరమత సహనాన్ని ప్రదర్శించాలి. తోటి మనిషిని గౌరవించాలి. దేశాన్ని ప్రేమించాలి. అదే నిజమైన స్వాతంత్రం. దీన్ని ప్రతి ఒక్కరూ సాధించుకోవాలి. కాపాడుకోవాలి.



సంపతి రమేష్ మహారాజ్
సామాజిక విశ్లేషకులు
7989579428

## ఓటర్ల ఉసురు తీసిన ఎన్నికల సంఘం

# ప్రాణం పోసిన కోర్ట్

భారతీయ ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత అనేది ప్రజాస్వామ్యం మూలస్తంభం. అయితే, బీహార్‌లో ఇటీవల జరిగిన ఓటర్ల జాబితా సవరణలు ఈ విశ్వాసాన్ని దెబ్బతీశాయి. సుప్రీం కోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలు ఎన్నికల సంఘం (ఈసీఐ) పనితీరును ప్రశ్నిస్తున్నాయి, ఇది రాజకీయ పార్టీల మధ్య తీవ్ర వివాదానికి దారితీసింది. ఈ వ్యాసంలో, ఈ సమస్య యొక్క పూర్వాపరాలను పరిశీలిస్తూ, ఈసీఐ పై బీజేపీ ప్రభావం గురించిన అనుమానాలను విశ్లేషణ చేద్దాం.

బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ 2024లో ప్రారంభమైంది. ఇది డూప్లికేట్, చనిపోయిన లేదా మారిన చిరునామాల ఓటర్లను తొలగించడానికి ఉద్దేశించింది. అయితే, ఈ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారు. ఇది ముఖ్యంగా విపక్షాలు ఎదుర్కొంటున్న నియోజకవర్గాల్లో జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. గతంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇలాంటి అనుమానాలు ఉన్నాయి. ఎందుకంటే బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ కూటమి వరుస విజయాలు సాధించింది. అలాగే కాంగ్రెస్ వంటి, విపక్షాలు గెలవగలిగిన సీట్ల లో కూడా అవి ఊహించినట్లు ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో, ఎస్ఐఆర్ ను సవాల్ చేస్తూ 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' వంటి సంస్థలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో పారదర్శకత లోపాన్ని ఎత్తి చూపింది.

**సుప్రీం కోర్టు ఆదేశాలు- పారదర్శకతకు దిశానిర్దేశం:**

ఆగస్టు 14, 2025న సుప్రీం కోర్టు ధర్మాసనం, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నేతృత్వంలో, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల పేర్లను జిల్లాలవారీగా వెబ్‌సైట్లలో ప్రచురించాలి. ప్రతి తొలగింపుకు కారణాలు స్పష్టంగా పేర్కొనాలి. అలాగే ఓటర్ ఐడీ నంబర్లతో సెర్చబుల్ ఫార్మాట్‌లో ఉంచాలి. ఆగస్టు 19 లోపు ఈ పని పూర్తి చేయాలని, అన్ని వార్తాపత్రికలు, టీవీ, సోషల్ మీడియాలో బహిరంగ నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది. అంతేకాకుండా, తొలగించిన వారి పేర్లు తిరిగి చేర్చాలంటే ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా అంగీకరించాలని కూడా సూచించింది. ఇది ఓటర్లకు సులభమైన మార్గాన్ని తెరిచినట్లైంది. అలాగే భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) యొక్క మునుపటి వైఖరిని విమర్శించింది. ఓటర్లు రాజకీయ పార్టీల ఏజెంట్లను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, ఇంటర్నెట్ ద్వారా సమాచారం అందుబాటులో ఉండాలని పేర్కొంది. ఈ ఆదేశాలు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును పునరుద్ధరించే దిశలో ఒక ముందడుగుగా ప్రజాస్వామిక వాదులు భావిస్తున్నారు.

**ఎన్నికల సంఘం వైఖరి: పారదర్శకత లోపం :**

ఈసీఐ మొదట తొలగించిన ఓటర్ల వివరాలను ప్రచురించడం చట్టపరంగా తప్పనిసరి కాదని వాదించింది. ఆ వివరాలను రాజకీయ పార్టీలకు మాత్రమే ఇచ్చామని చెప్పింది. అయితే, కోర్టు దీనిని తిరస్కరించి, సామాన్య ఓటర్లు ఎందుకు పార్టీల చుట్టూ తిరగాలని ప్రశ్నించింది. ఈ వైఖరి ఈసీఐ పై అనుమానాలను మరింత పెంచింది. 2023లో బీజేపీ ప్రభుత్వం అత్యవసరంగా చేసిన చట్టం ద్వారా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) నియామకంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సభ్యత్వాన్ని తొలగించడం, ఈసీఐని ప్రభుత్వానికి అనుకూలంగా మార్చిందనే ఆరోపణలకు ఆజ్యం పోసింది. మీడియాలో, సోషల్ మీడియాలో సర్వత్రా వ్యాప్తి చెందిన ఈ అభిప్రాయం, ఈసీఐ స్వతంత్రతను ప్రశ్నార్థకం చేస్తోంది.

**రాజకీయ పార్టీల ప్రతిస్పందనలు - అనుమానాలు:**

కాంగ్రెస్ పార్టీ, విపక్షాలు ఈ తీర్పును ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించాయి. అలాగే 'ఓట్ చోరీ' అనే క్యాంపెయిన్‌ను విస్తరించింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఓటు హక్కును కాపాడటం తమ పోరాటం లక్ష్యం అని పేర్కొన్నారు. మరోవైపు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఎస్ఐఆర్‌ను ఆపడానికి కాంగ్రెస్ ప్రయత్నాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ సంఘటనలు బీజేపీ పై అనుమానాలను పెంచాయి. గెలవగల స్థానాల్లో కాంగ్రెస్ ఓటములు, బీజేపీ వరుస విజయాలు ... ఇవన్నీ ఎన్నికల సంఘం (ఈసీఐ)బీజేపీకి లొంగిపోయిందనే భావన ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. రాహుల్ గాంధీ వంటి నాయకులు భారత ఎన్నికల సంఘం బీజేపీకి సహాయం చేస్తున్నదని ఆరోపిస్తున్నారు.సోషల్ మీడియా అంతటా ఇలాంటి ఆరోపణలతో నిండిపోయింది. ఈ ప్రజాభిప్రాయం ఎన్నికల సంఘం ప్రతిష్టను, ప్రజలలో ఎన్నికల సంఘం పట్ల గల విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. విపక్షాలు కూడా ఈ అనుమానాలను రాజకీయ ఆయుధంగా ఉపయోగిస్తున్నాయి.

**ప్రజాస్వామ్యంలో విమర్శనాత్మక దృక్పథం**

ఈ సమస్య ఎన్నికల వ్యవస్థలోని లోపాలను బయటపెడుతుంది. ఈసీఐ స్వతంత్రత లేకపోతే, ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. బీజేపీ ప్రభుత్వం చట్టాల ద్వారా ఈసీఐని నియంత్రించడం, అలాగే ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్ల (ఈవీఎమ్) పై అనుమానాలు ఇవన్నీ ఒకే విషయాన్ని సూచిస్తున్నాయి... ఎన్నికల సంఘం పై రాజకీయ ప్రభావం ఉంది అనేది. అయితే, ఈసీఐ ఆరోపణలను తిరస్కరిస్తూ, గత కేసులను సూచిస్తుంది. విమర్శకులు ఇది బీజేపీకి అనుకూలమైన వ్యవస్థను సృష్టిస్తుందని వాదిస్తున్నారు, అలాగే సుప్రీం కోర్టు జోక్యం ఇలాంటి దుర్వినియోగాలను అడ్డుకునేందుకు అవసరం. భవిష్యత్ ఎన్నికల్లో పారదర్శకత పెంచడం ద్వారా మాత్రమే ఈ అనుమానాలను తొలగించవచ్చు. చివరిగా, సుప్రీం కోర్టు ఆదేశాలు ఓటర్ల హక్కులను పునరుద్ధరించాయి. కానీ, ప్రజల్లో ఎన్నికల సంఘం స్వతంత్రత పై ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందా? లేదా మరిన్ని వివాదాలకు దారితీస్తోందా అనేది భవిష్యత్తు కాలమే సమాధానం చెప్పాలి.

- డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

# హెూటల్ దంపతులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

- సిపిఎం పార్టీ డిమాండ్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి) :** ధరూర్ మండలం పరిధిలోని నాగారం గ్రామంలో హెూటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని హెూటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై మారణాయుధాలతో దాడిచేసి చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గంజాయి బ్యాచ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం రైతు సంఘం డిమాండ్ చేసింది .నాగారం గ్రామంలో హెూటల్ లో ఫాస్ట్ ఫుడ్ తిని ఆయిల్ తక్కువ అయిందని బూతులు తిట్టి భారతమ్మ దాడి చేస్తుండగా అడ్డుపోయిన భర్త అంజిలయ్య పై కర్రలతో రాళ్లతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించిన రాస్నం గ్రామానికి చెందిన గంజాయి అమ్ముకునే వ్యక్తులు అనంతయ్య ముదిరాజు, బాలరాజు ముదిరాజు వీరి అనుచరులు 5మంది దాడిచేశారు. గ్రామస్తులు ఇరువురికి సర్ది చేప్పిన వినకుండా పైగా వారి అనుచరులకు ఫోన్ చేసి కార్లపై బైకులపై పిలిపించి రెండవ సారి దాడి చేశారని అన్నారు. 20మందికి పైన వచ్చి దాడి చేస్తుండగా అడ్డుపోయిన గ్రామస్తులపై కూడా మారణాయుధాలతో కట్టెలతో ఇనుప రాడ్లతో కొడుతూ చంపేందుకు ప్రయత్నించారు. గ్రామస్తులు అనేకమంది గాయాలపాలు అయినారు. ధరూర్ పోలీసులకు పిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదు. 2రోజులుగా నిందితులంకోసం గాలిస్తున్నాము అందరూ దొరికిన తరువాత కేసులు నమోదు చేస్తాము. అంటూ కాలయాపన చేస్తున్న పోలీసుల పై కూడా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి జిల్లా ఎస్పి కలెక్టర్ కు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. గంజాయి అమ్ముకునే వ్యక్తులు హెూటల్ యజమాని భారతమ్మ పై భర్త పై గ్రామస్తులపై దాడిచేసిన నిందితులపై హత్యాయత్నం కేసులు, మహిళను అవమానించి దాడి చేసినందుకు కేసులు పెట్టీ వెంటనే అరెస్టు చెయ్యాలి జైలుకు పంపాలని, లేనిచో ఆందోళనలు తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కెవిపిఎస్ రైతు సంఘాల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రపంచానికి వేదికగా తెలంగాణ అభివృద్ధి

- రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేదలకు వరం
- జిల్లాలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంట్ ఏర్పాటు
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి) :** ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జరిగిన ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఎగురవేశారు. మొదటగా జిల్లా సాయుధ బలగాల వందనం స్పీకర్ ప్రసాద్ కుమార్ స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి సభాపతి మాట్లాడుతూ.. చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్టమైన స్థానం ఉందని, రెండు శతాబ్దాలపాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహత్తరమైన రోజు ఇదన్నారు.మహోనుభావుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. ?డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన రాజ్యాంగం, ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారతదేశాన్ని నిలబెట్టిందని, మన ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య భారతదేశాన్ని మనము నిర్మించుకున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి గత ఏడాదిన్నరలోనే 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని అన్నారు. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు 20 వేల 616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాసిందని ఆయన అన్నారు. జిల్లాలో రైతు రుణ మాఫీ పథకం క్రింద మొత్తం 1 లక్ష 358 మంది రైతన్నలకు 8 వందల 49 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీ పడలేదని ఆయన తెలిపారు.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయాన్ని అందజేస్తుట్లు, కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేయడం జరిగిందని, ఈ పథకం క్రింద వికారాబాద్ జిల్లాలో ఈ వానాకాలంలో 2 లక్షల 76 వేల 537 మంది రైతులకు గాను 363 కోట్ల 10 లక్షల రూపాయలు ఆయా రైతుల ఖాతాలో జమ చేయబడినదని స్పీకర్ తెలిపారు. వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసి నిధులను మంజూరు చేస్తున్నారని కోడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ లో భాగంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరానికి గాను 150 కోట్లు మంజూరు కాగా 713 పనులకు గాను 142 కోట్ల పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.జిల్లా వ్యాప్తంగా 'నేను సైతం' ద్వారా 7 వేల 327 సిసి టివిలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలో పలు ముఖ్యమైన కేసులు చేదించడం జరిగిందని, జిల్లా నందు మహిళలు, విద్యార్థుల రక్షణ కొరకు షీ టీమ్ బృందాలను సబ్ డివిజన్ల వారిగా ఏర్పాటు చేయడము జరిగిందని ఆయన తెలిపారు.సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చిందని ఆయన తెలిపారు.స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని ఆయన తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు సభాపతి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ ఉత్సవాలలో పరిగి, తాండూర్ శాసనసభ్యులు టి. రాంమోహన్ రెడ్డి, బి. మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ , అసిస్టెంట్ ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీవో వాస్తు చంద్ర, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జాతీయభావంతో ముందుకు సాగాలి

- సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి



**శేరిలింగంపల్లి, ఆగస్టు 15 (జనంసాక్షి) :** పరిస్థితుల దృష్ట్యా దేశంలో జాతీయ భావం, యువతలో సామాజిక బాధ్యత, దేశ సార్వభౌమత్వంకోసం స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి పిలుపునిచ్చారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కార్యాలయం ఆవరణలో కమిషనర్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాటి త్యాగమూర్తుల కృషిని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేస్తూ నేటి భారతదేశ అభ్యున్నతి, స్వేచ్ఛ వాయువుల ఫలాలను వారు అందించిన మహెూన్నత కానుకగా అభివర్ణించారు. ఇందులో భాగంగా నాటి త్యాగాలను, స్మృతులను గుర్తుచేశారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత భారతదేశ అభివృద్ధిని ఓర్వలేని కొన్ని పొరుగు దేశాల నుండి భారతదేశానికి ఉపద్రవం ముంచుకొస్తుందని, భారత పోలీసు వ్యవస్థ డేగకన్నుతో దానిని పరిశీలిస్తుందని, ఇదొక్కటే సరిపోదని, ప్రతి భారతీయుడు తన భరతమాత రుణం తీర్చుకునే సమయం సమీపిస్తుందని పునరుద్ఘాటించారు. దుష్ట శక్తులు భారత ఐక్యతను దెబ్బతీయటానికి, దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టడానికి కుట్రలు పన్నుతున్నాయని, భరతమాత స్ఫూర్తితో యుద్ధ సైనికులవలె అప్రమత్తతతోవ్యవహరించాలన్నారు. ప్రధానంగా నేటి యువత దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, దేశ సార్వభౌమత్వం కోసం పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ముందుంటుందన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఏడుగురు పోలీసు అధికారులకు ఉత్తమ పోలీసు సేవా పథకాన్ని అందజేశారు. వివిధ పోలీసు అధికారులు సిబ్బంది నుండి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న వారిలో జాయింట్ కమిషనర్(ట్రాఫిక్ విభాగం) డాక్టర్ గజరావు భూపాల్, డిసిపి లు డాక్టర్ జి. వినీత్ కుమార్, కోటిరెడ్డి, కె. సురేష్ కుమార్, బి. రాజేష్, సిహెచ్ శ్రీనివాస్, సైబరాబాద్ క్రైమ్స్ విభాగం డిసిపి ముత్యం రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ విభాగం డిసిపి సాయి శ్రీ, మహిళ శిశు సంక్షేమ విభాగం డిసిపి సృజన కర్ణం, మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి మనోహర్, మాదాపూర్ ఎస్ఓటివి భాగం డిసిపి శోభన్ కుమార్, సైబరాబాద్ కార్ డిసిపి సంజీవ్, మేడ్చల్ ట్రాఫిక్ డిసిపి రంజన్ రతన్ కుమార్, రోడ్ సేఫ్టీ డిసిపి ఎల్ సి నాయక్, ఏడిసిపి లు, ఏసిపి లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థుల సహకారం



**నర్వ, ఆగస్టు 15 (జనసాక్షి) :** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2010-11 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 23 వేల రూపాయలు విలువగల ప్రింటర్ ను శుక్రవారం అందజేశారు.79 వ స్వాత్రంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గోడల హరీష్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం ప్రధానోపాధ్యాయులు పి.మధుసూదన్ కి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రింటర్ అవసరమని కోరిన వెంటనే బహుకరించిన 2010-11 పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామస్తులు,వారు చూపిస్తున్న ఆదరాభిమనాలు,మా విద్యార్థుల చదువుకు ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అన్నారు.విద్యార్థులందరూ మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకొని తాము చదువుకున్న పాఠశాలకు,గ్రామానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మల్లేష్,మన్యం,రాజు,ప్రకాష్,శ్రీశైలం, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, విజయలక్ష్మి, స్నేహ, అబ్దుల్ సలీం,సురేష్,స్వరూప,పూర్వ విద్యార్థులు భార్గవ్,నరేష్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల సేవే నిజమైన దేశసేవ



**జవహర్‌నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** సమాజంలోని వృద్ధులకు సేవ చేయడం అంటే దేశానికి సేవ చేసినట్లే" అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్లు రాములు నాయక్, మమతలు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో ఉన్న ఆదర్శ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో వృద్ధుల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. వృద్ధాశ్రమ నిర్వాహకులు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మేయర్, పోలీస్ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ సేవే ధర్మం, ప్రేమే గుణమని, వృద్ధులు దేశానికి అమూల్యమైన సంపద అని, వారి అనుభవాలు యువతకు మార్గదర్శకమని తెలిపారు. పెద్దలను గౌరవించడం ద్వారా సమాజం, దేశం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో మేకల భార్గవ్, బోయినపల్లి నరసింహ, బండకింది ప్రసాద్, తోటపల్లి శంకర్, యాకయ్య, జర్నలిస్టులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు మహనీయుల అడుగుజాడలలో నడవాలి

- సీఆర్పిఎఫ్ గ్రూప్ సెంటర్ డిఐజిపి వీర్రాజు

**జవహర్‌నగర్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** సిఆర్పిఎఫ్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా గ్రూప్ సెంటర్ సిఆర్పిఎఫ్ రంగారెడ్డి డిఐజిపి డాక్టర్ వీర్రాజు విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల అడుగుజాడలలో వారి ఆలోచన విధానాలలో నడుస్తూ ఉత్తమ లక్ష్యాలను ఎన్నుకొని వాటిని సాధించే దిశగా అడుగులు వేయాలని సిఆర్పిఎఫ్ పాఠశాల లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో విద్యతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పాఠశాలను అభినందించారు, కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డి అపర్ణ స్వాగత ఉపన్యాసం చేసి పాఠశాల యొక్క కార్యక్రమాలు వివరించారు, ఈ కార్యక్రమంలో ముందుగా జెండా ఎగరేసి జాతీయ జెండాకు మహనీయుల చిత్రపటానికి గౌరవ వందనం మార్చ్ ఫాస్ట్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు, వివిధ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ ప్రతిభా పురస్కారాలతో అభినందించారు, ఈ కార్యక్రమంలో కమాండెంట్, వైస్ ప్రిన్సిపల్ హరి శంకర్, హెడ్ మిసెస్ ఆశాజికుమార్, పాఠశాల సిసిఐ డిపార్ట్మెంట్ నవనీత రాణి, సబీనా డిక్రోస్, తల్లిదండ్రులు మరియు పాఠశాల అధ్యాపక అధ్యాపకేత్ర బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.



# విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలి



**పెద్దెముల్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెచ్ఎం గోబ్ర్యానాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గ్రామానికి చెందిన రిటైర్డు ఎస్ఐ మహిపాల్ రెడ్డి పాఠశాలకు ఆహుజ కంపెనీ సౌండ్ సిస్టం, విద్యార్థులకు గ్రామానికి చెందిన హాజర్, గఫార్ నోట్ బుక్స్, అంజిలయ్య బ్యాగులు, ముత్తాలిఫ్ ప్లేట్స్, గ్లాసులు అందజేశారు. అనంతరం హెచ్ఎం గోబ్ర్యానాయక్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తుల సహకారం మరువలేనిదని తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు పాఠశాలకు వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందించడం హర్షణీయమన్నారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్యాబోధన అందుతుందని తెలిపారు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకే తమ పిల్లలను పంపించాలని కోరారు. అనంతరం దాతలందరిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్, సలీం, మాజీ సర్పంచ్ చంద్రయ్య, గ్రామస్తులు లాజర్, చందర్ నాయక్, మహిపాల్, వెంకటయ్య, ఇసాక్, రామకృష్ణ, అమృతయ్య, కిషన్, రూప్సింగ్, శివకుమార్, పండరి, పంచాయతీ కార్యదర్శి రమేష్ గుప్తా, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల గుండెల్లో నరేంద్ర మోదీని తొలగించలేరు

- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ
- భాజపా ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసిన దేశ ప్రజల గుండెల్లో నరేంద్ర మోడీని తొలగించలేరని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ అన్నారు.బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 79 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో జిల్లా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన భారీ తిరంగా ర్యాలీ వివేకానంద చౌరస్తా రాజీవ్ చౌక్ బస్ డిపో రోడ్ నుండి గంజి రోడ్ మీదుగా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ర్యాలీని ముగించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పాలనలో దేశం అన్ని రంగాల్లో ధ్వంసం కాబడ్డదని గత 11 యేళ్ళలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో మూడవ స్థానంలో నిలబెట్టాడని పేర్కొన్నారు.ప్రపంచంలోని అగ్రరాజ్యాలతో పాటు దాయాది దేశమైన పాకిస్తాన్ బంగ్లాదేశ్ తుర్కియే చర్యలను ప్రపంచ వేదికలపై ఎండగడుతూ అవసరం వస్తే బుల్లెట్ కు మిస్సైల్ తో బదులిస్తామని ఆపరేషన్ సింధూర్ తో నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.దేశాన్ని పరాయిపాలన నుండి విముక్తి చేయడానికి ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ జీవితాలను త్యాగం చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని అవసరమైతే సర్వస్వం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని,ఈ దేశాన్ని పాలించడం మా జన్మ హక్కుని కాంగ్రెస్ పార్టీ నెహ్రూ కుటుంబం భావించిన సమయంలో 140 కోట్ల ప్రజల గుండెలను గెలుచుకుని చారిత్రక మూడవ పర్యాయం ప్రధాని హెూదాలో ఒక అఖండ భారతావని కాంక్షించే భరతమాత ముద్దుబిడ్డ ఎర్రకోట పై 12వ పర్యాయం సగర్వంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి కాంగ్రెస్ ముక్త్ భారత్ లో భాగంగా ఆ పార్టీని మూడు రాష్ట్రాలకు పరిమితం చేస్తే అధికారానికి దూరమైన నకిలీ గాంధీ కుటుంబం రోజుకో చిల్లర మల్లర వేషాలతో నరేంద్ర మోడీని అపఖ్యాతి పాలు చేయాలని చూస్తున్నారని రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ ఎన్ని చిల్లర వేషాలు వేసిన దేశ ప్రజల గుండెల్లో నరేంద్ర మోడీ చిరస్థాయిగా నిలిచిపోతారని 2029 నాటికి కాంగ్రెస్ అంతరించిపోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం,చిత్తారి ప్రభాకర్, పి అలివేలమ్మ, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, జె.బి వెంకట్, సుమిత్రమ్మ, కేతూరి బుడ్డన్న,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, ఉపాధ్యక్షులు గోర్ల బాబురావు, మొరార్జీ నాయక్, జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్ ,కాటమోని కృష్ణ గౌడ్, వనపర్తి జిల్లా మీడియా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ ,కార్యాలయ కార్యదర్శి కుమార్,వెంకటేష్ నాయుడు, సుగూరు లక్ష్మీ, సుగురు రాములు, కేశవ చారి ద్వారపోగు సుబ్రహ్మణ్యం, బండి పుష్ప రాఘవేందర్ నాయుడు, భూపతి గౌడ్ గౌని కాడి ఆంజనేయులు, ఆనంద్ సాగర్, కొమ్ము శ్రీనివాసులు, రాయన్న సాగర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతజు నవీన్, కడమంచి శివ, అశ్విని పవన్, ఉందే కోటి అంజి ,ఉందే కోటి వెంకటేష్, భిస్తి శివ, చిన్నరాయుడు, వెంకటేష్, బాలరాజ్ ,విష్ణు మందడి, మధు, ప్రవీణ్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్కర పరిస్థితిల్లో ప్రజలను రక్షించడానికి ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందం సిద్ధం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలో అగ్నిమాపక శాఖ కార్యాలయం ఎస్ డి ఆర్ ఎఫ్ దళం మరియు అగ్నిమాపక సేవల వర్షాకాల సంసిద్ధతను పరిశీలించి, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో సంభాషించి, సిబ్బందికి కొన్ని విలువైన సలహాలు కలెక్టర్ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లాలో ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం పదిమంది సభ్యులు సిద్ధంగా ఉంచామని చెప్పారు.పెద్ద ఎత్తున విపత్తు సమయంలో అవసరమయ్యే వాహనాలు, పడవలు వాటిలో రెస్క్యూ ఆపరేషన్ల కోసం ప్రత్యేకమైన ఉపకరణాలు కటింగ్ టూల్స్, డీప్ డైవింగ్ సెట్లు, గాలితో నిండిన లైటింగ్ టవర్లు), కమ్యూనికేషన్ పరికరాలు (రేడియోలు, ఉపగ్రహ ఫోన్లు) మరియు మెడికల్ కిట్‌లు సిద్ధంగా ఉన్నాయని బృందం ప్రతిస్పందన సామర్థ్యాలు మరియు సమన్వయ నైపుణ్యాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని. బృందానికి ఉన్న పరిజ్ఞానం గురించి ఆరా తీయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జి వేణు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని,వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి,జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలన్న. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు.పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి



ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని గుర్తు చేశారు. భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలని పిలుపునిచ్చారు. అనంతరం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు పోలీసు కార్యాలయం సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.క్యారమ్స్ డబుల్స్ విజేతలు మొదటి బహుమతి సుదర్శన్, ఏ ఆర్, హెడ్ కానిస్టేబుల్, హరుంబాషా, ఏ ఆర్ కానిస్టేబుల్ , ద్వితీయ బహుమతి నవీన్, కానిస్టేబుల్ కంట్రోల్ రూమ్ రాఘవేందర్, కానిస్టేబుల్ కంట్రోల్ రూమ్, చదరంగం విజేతలు మొదటి బహుమ అవినాష్ ట్రాఫిక్ కానిస్టేబుల్, ద్వితీయ బహుమతి, రాము, జూనియర్ అసిస్టెంట్. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వనపర్తి అభివృద్ధియే లక్ష్యంగా ముందుకెళ్తాం

- వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** వనపర్తి అభివృద్ధి యే లక్ష్యంగా ముందుకెళ్తామని,వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు అండగా నిలిచిందని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాసవీ ఆలయంలో 102 కేజీల కుంకుమతో అభిషేకం



**మక్తల్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాస నాలుగో శుక్రవారం పురస్కరించుకొని 102 కేజీల కుంకుమతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. లలిత సహస్ర నామాలతో కుంకుమార్చన, మహా మంగళ హారతి ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భరతమాత ఫోటో, కృష్ణాష్టమి పురస్కరించుకొని కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. చివరి అయిదో శ్రావణ శుక్రవారం సందర్భంగా ముత్యాలతో అమ్మవారికి అభిషేకం ఉంటుందని, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, ఆర్యవైశ్య మహిళా సంఘం మఖ్తల్ అధ్యక్షురాలు మనసాని సరళ, సెక్రటరీ లంకాల సుజాత, కోశాధికారి శెట్టి శిరీష, సభ్యులు కట్ట ఉషారాణి, కొత్త మీరాబాయి, బోరిశెట్టి పద్మ, అగ్లర్ రేఖ, కల్వల ప్రసన్న, సృజన, ప్రత్యూష, లంకాల సుజాత, ఇతర మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలు తొలగినప్పుడే దేశ ప్రగతి

**పటాన్‌చెరువు, ఆగస్టు 15 (జనం సాక్షి) :** దేశంలో సామాజిక అసమానతలు తొలగి అన్ని వర్గాల ప్రజలకి ఆర్థిక, సామాజిక, న్యాయ, రాజకీయ రంగాల్లో సమాన అవకాశాలు దక్కినప్పుడే దేశం ప్రగతి బాటలో పయనిస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న దేశంలో ఇంకా ఆర్థిక సామాజిక అసమానతలు కొనసాగడం దురదృష్టకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కినప్పుడే సామాజిక అసమానతలు తొలగి దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని తేల్చి చెప్పారు. ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన కాంగ్రెస్ పార్టీ నేడు అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందిస్తూ ప్రజారంజక



పాలన కొనసాగిస్తుందని కొనియాడారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ సాక్షిగా 42% రిజర్వేషన్ల తో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడాన్ని ఆయన ఉదహరించారు. 42 శాతం రిజర్వేషన్ అమల్లోకి వస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ బిడ్డలు పెద్ద ఎత్తున లబ్ధి పొందుతారని స్పష్టం చేశారు. మహనీయుల ఆశయాలను అనుసరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు

- పిఎంకె ఫౌండేషన్ ద్వారా రూ.20 వెలు నగదు బహుమతి



**సంగారెడ్డి, ఆగస్టు 15 (జనం సాక్షి) :** గత సంవత్సరం పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ (పిఎంకె ) ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేశారు. 79 వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి మండలంలోని ఫసల్వాది జిల్లా పరిషత్ హైస్కూల్లో పదవ తరగతిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. పట్న మాణిక్యం పౌండేషన్ అధినేత పట్నం మాణిక్యం, పట్నం రవితేజ సహకారంతో నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20 వెలు నగదు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "పట్నం మాణిక్యం ఫౌండేషన్" విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్నివేళలా ఎన్నో విధాలుగా ఆదుకుంటుందన్నారు ఈ కార్యక్రమంలోని ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ పెద్దలు,యువత,పీఎంకే సభ్యులు పాల్గొన్నారు.

## అనంతారం చండి రోడ్డు పనులు త్వరగా చేపట్టండి



**శివ్వంపేట ఆగస్ట్ 15 (జనంసాక్షి) :** శివంపేట మండలం చండి నుంచి అనంతా రం చౌరస్తా వరకు జరుగుతున్న డబుల్ రోడ్డు పనులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి రోడ్డు పనులను సందర్శించి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతారం చండి రోడ్డు గుత్తిదారు, అలాగే ఆర్ అండ్ బి డీఈ లతో మాట్లాడడం జరిగిందని డబల్ రోడ్డు పనులు వీలైనంత త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా గోమారం గ్రామంలోని బీసీ కాలనీ నుంచి ఉన్నతి ప్రవేట్ స్కూల్ వరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి డివైడర్ ఏర్పాటు చేయిస్తానని ఆవుల రాజిరెడ్డి గోమారం గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ సమయంలో ఆయన నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి శివంపేట సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, కాముని శ్రీనివాస్, ఆంజనేయులు నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో, ఆగస్టు 15 (జనంసాక్షి) :** పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన క్రికెట్ కోచర్ శంకర్ పెబ్బేరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న స్పోర్ట్స్ షాపును శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యతోపాటు విద్యార్థులకు క్రీడపై కూడా పట్టుండాలని క్రికెట్ క్రీడల్లో తర్ఫ్యాజ్ నిచ్చే శంకర్ స్వయంగా తానే స్పోర్ట్స్ షాప్ ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ను అభినందించారు. యువకులు ఉన్నత చదులతో పాటు ప్రభుత్వపరమైన ఉద్యోగ సాధన కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి రంగాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్రాములు, దయాకర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, గంధం రాజశేఖర్, యుగంధర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల రాజుల కోటపై త్రివర్ణ పతాక ఆవిష్కరణ

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 15 (జనం సాక్షి) :** గద్వాల టౌన్ క్లబ్ ప్రాంగణంలోని కోటపై ఈరోజు త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ "ఢిల్లీ ఎర్రకోటపై, హైదరాబాద్ గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసే విధంగా, మన గద్వాల రాజుల కోటపై కూడా ప్రతి పంద్రాగస్టు, 26 జనవరి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వంటి ముఖ్య సందర్భాల్లో జెండా ఎగరవేయడం ఒక మంచి సంప్రదాయంగా కొనసాగాలని ఆశిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ సిటిజన్లు, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని మరింత



ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పలువు సీనియర్ సిటిజన్లు టౌన్ క్లబ్ గౌరవ సభ్యులు బాధ్యులు పాల్గొనగా చిన్నారులు దేశభక్తి గీతాలతో సందర్శకులను అలరించారు.

## తూప్రాన్ ఎంపీడిఓకు అవార్డు



**తూప్రాన్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** 79వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా తూప్రాన్ ఎంపీడీవో సతీష్ కు , గత రెండు రోజులుగా జరిగినటువంటి మెదక్ జిల్లా స్థాయి ప్రభుత్వ ఉద్యోగుల క్రీడా పోటీలలో క్యారం విభాగంలో నూతికట్టు సతీష్ కు ప్రథమ బహుమతి పొందారు పాల మొదటి స్థానం సాధించినం దుకు గాను ఈరోజు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మంత్రి చేతులమీదుగా బహుమతి అందుకున్నారు. ఎంపీపీ కార్యాలయం నుండి సభాడినేటు సౌదీ బెస్ట్ ఎంప్లాయ్‌గా అవార్డులను అంటున్నారు.

## ఎరువులు ఇవ్వలేకపోతే గద్దె దిగాలి

- సీఎం రేవంత్ రెడ్డి పై హరీశ్ రావు ఫైర్



**నంగునూరు, ఆగస్టు 15 (జనం సాక్షి) :** ఎరువులు ఇవ్వడం చేత కాకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేసి గద్దె దిగాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పర్యటనలో భాగంగా శుక్రవారం పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సంఘం వద్ద ఎరువుల కోసం క్యూలో ఉన్న రైతులను చూసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగారు. రైతుల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై హరీశ్ రావు ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో ఎక్కడ చుసిన ఎరువుల కోసం రైతుల క్యూ లైన్లు కనపడుతున్నాయని చెప్పారు. ఎన్నికలప్పుడు తిరిగిన కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఇప్పుడు ఎరువుల కోసం రైతులక్యూ లైన్ల వద్దకుకు రావాలని డిమాండ్ చేశారు. పదేళ్ల కేసీఆర్ హయాంలో కనపడని లైన్లు ఇప్పుడు ఎందుకు కనపడుతున్నాయని ప్రశ్నించారు. చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒకరినొకరు విమర్శించడం మాని రైతులకు ఎరువులు కొరత తీర్చాలని రిమాండ్ చేశారు. 16 మంది ఎంపీలుగా గెలిచి రాష్ట్రానికి గుండు సున్నా తెచ్చారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎరువులు పోతుంటే, 14 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తెచ్చిన మార్పు.. పదేళ్లలో ఎరువుల కోసం లేని క్యూ లైన్లలో నిలబడలేక రైతులు చెప్పులు పెట్టే పరిస్థితి తెచ్చింది అన్నారు.

# పేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కంకణబద్ధులం కావాలి

- ప్రగతి బాటలో అందరం కలిసికట్టుగా నడవాలి
- మంత్రి శ్రీహరి పిలుపు

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఆగస్టు 15 (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అందరం కంకణ బద్ధులం కావాలని ప్రగతి బాటలో కలిసి నడవాలని రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపు నిచ్చారు.శుక్రవారం నారాయ ణపేట కలెక్టరేట్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు.కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి ,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా పోలీసు అధికారి యోగేష్ గౌతం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నాననీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశంలోనే కాకుండా, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానం లో నిలిపేందుకు ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్ర ప్రభుత్వం



'తెలంగాణ రైసింగ్ 2047 విజన్' ఆధారంగా అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర ప్రజా పాలసీలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన ఈ నాలుగు ప్రధాన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వబడిందనీ పేర్కొన్నారు.ఈ లక్ష్యాల సాధనకు వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీ వంటి ముఖ్య విధానాలను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసిందని తెలిపారు.ఈ విజన్ డాక్యుమెంట్ భవి ష్యత్తులో తెలంగాణ రూపు రేఖలను సమూలంగా మార్చబోతుందన్నారు. ఆడబిడ్డల సాధికారత, రైతులకు రుణమాఫీ, నిరుపేదలకు సన్నబియ్యం, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, హైదరాబాద్‌కు అంతర్జాతీయ హంగులు ు ఇవన్నీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాలన్నారు. నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులం కావాలనీ అభివృద్ధి కొనసాగ డానికి శాంతి భద్రతలు అత్యంత అవసరం అని అన్నారు.ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికే యులు, ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు.రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పిం చిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. జిల్లా ప్రగతికి అందరం పునరంకితమై, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్దాం అంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు,వివిధ శాఖల అధికారు లు, పాత్రికేయులు జిల్లా ప్రజలు పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు15 (జనంసాక్షి) :** శుక్రవారం కలెక్టరేట్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమరయోధుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

- అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 15 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగానే ముందుకు సాగుతుందని, పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజా అభిమానాన్ని చూరగొంటుందని ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు పేర్కొన్నారు. శుక్రవారం నాడు మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ చంద్రయ్య, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ తో కలిసి వేణుగోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందన స్వీకరించారు . జిల్లాలో విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో మూడు కోట్ల 10 లక్షల మందికి సన్న బియ్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా అని తెలిపారు . రాష్ట్రంలో 25 లక్షల 35 వేల మంది రైతులకు 20వేల 616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించింది అని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు బీమా పథకం కింద 83 వేల 114 మంది రైతులను చేర్చమని ఇప్పటివరకు 347 మంది రైతులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 17 కోట్ల 35 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది అని తెలిపారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 12 వేల పెట్టుబడి సాయం అందించామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య పథకం కింద గతంలో ఉన్న ఐదు లక్షల రూపాయలను 10 లక్షల రూపాయలకు పెంచమని తెలిపారు . మంచిర్యాల జిల్లాలో 9వేల 120 మంది పేదలు వైద్య సహాయం పొందారని వారికి 14 కోట్ల 15 లక్షలు రూపాయలు ఖర్చు అయిందని తెలిపారు . ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేయడం జరిగిందని తెలిపారు. 2700 కోట్ల రూపాయలతో 27 ఎకరాలలో ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు . తెలంగాణలో మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసి ఉచిత రవాణా పథకాన్ని ప్రవేశపెట్టిందని దానితో రాష్ట్రంలో మహిళలందరూ ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. యువత కోసం పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని 60 వేల ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. గృహ జ్యోతి కింద 200 యూనిట్లు ఉచితంగా లక్ష నివాసాలకు అందిస్తున్నామని తెలిపారు. నెలకు 4 కోట్ల 96 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు . రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కార లక్ష్యంగా భూభారతి చట్టాన్ని అమలులో తీసుకొచ్చామని పేర్కొన్నారు పైలెట్ ప్రాజెక్టు కింద మంచిర్యాల జిల్లా భీమారం మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు . విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి విప్లవాత్మకమైన మార్పులకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని తెలిపారు. జిల్లాలో ఒక కోటి 64 లక్షల 30 వేల 688 రూపాయల ను పాఠశాలలకు స్కూల్ గ్రాండ్ కింద విడుదల చేసింది . భావితరాలకు సమతూల్య వాతావరణం సహజ వాయువులను అందించేందుకు వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటి సంరక్షిస్తుందని తెలిపారు. జిల్లాలో వైద్య అభివృద్ధి కోసం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. 23 కోట్ల 75 లక్షల రూపాయలతో క్రిటికల్ కేర్ ఆస్పత్రి భవన నిర్మాణం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్ కళాశాల కోసం 40 కోట్ల రూపాయలతో భవన నిర్మాణం కొనసాగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో సింగరేణి కంపెనీలు రోడ్డు రైలు రవాణా వ్యవస్థ జిల్లా లో గల నీటి నీటిపారుదల ఖనిజాల వనరులు ప్రత్యేక భూమిక పోషిస్తున్నాయి గూడెం సత్యనారాయణ స్వామి, వేలాల, శ్రీ రాజేంద్ర స్వామి ఆలయాలు, ఎల్లంపల్లి జలాశయం కవ్వాల అభయారణ్యం గాంధారి ఖిల్లా గాంధారివనం ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమం అభివృద్ధి ఫలాలు అందించడం కోసం జిల్లా అధికార యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.

# ప్రజా పాలనలో సంక్షేమం, అభివృద్ధి మా ప్రభుత్వ ధ్యేయం

- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 15 ( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన లో అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వ దేయమని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. శుక్రవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో గల సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ శాఖల అధికారులకు ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారి రైతులకు రు.2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు తీసుకెళు _న్నారని కొనియాడారు. అనంతరం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు, ఎమ్మెల్యే కోవలక్ష్మి , కలెక్టర్ వెంకటేష్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో 2024-25 సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి మార్కులు సాధించిన రోజాకు రు.10 వేలు, ప్రశంస పత్రం మండల డిప్యూటీ చైర్మన్ అందేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తదితరులు పాల్గొన్నారు.

## లేడీ దుప్పి లభ్యం



**సారంగాపూర్, ఆగస్టు15 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో అదేల్లి పోచమ్మ ఆలయ పరిసర అటవీ ప్రాంతంలో లేడీ దుప్పి గ్రామస్తులకు లభ్యం అవడంతో వారు అదేల్లి ఆలయ చైర్మన్ భోజగౌడ్ కి అప్పగించారు. చైర్మన్ అటవీ అధికారులకు సమాచారం అందించినట్లు తెలియజేశారు.

# ప్రైవేటు స్కూల్‌లో ఎగరని జాతీయ జెండా

- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పలు సంఘాలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యానికి దేశభక్తి సన్నగిల్లినట్లుంది.. స్వాతంత్ర్య దినోత్సవం అంటేనే పాఠశాలల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది.. పిల్లల ముఖాల్లో ఎంతో సంతోషం నిండుకుని ఉంటుంది.. మన దేశానికి స్వాతంత్ర్యం ఎలా వచ్చింది, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహానుభావులను ఈ రోజున ప్రత్యేకంగా గుర్తు చేసుకుంటూ వారి సేవలను కొనియాడుతూ కొనసాగుతుంది.. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాలు ఉంటాయి.. కాని ఓ ప్రైవేటు పాఠశాలలో కనీసం జెండా కూడా ఎగురవేయకపోవడంతో ఆ పాఠశాల ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ కళ లేక బోసిపోయింది.. ఈ ప్రైవేటు పాఠశాల నిర్వాకంపై వివిధ సంఘాలు మండిపడుతున్నాయి.. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని బిట్స్(బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్) యాజమాన్యం రెండు చోట్ల స్కూళ్లను నిర్వహిస్తుంది. కాగా శాంతినికేతన్ పేరుతో ఉన్న స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శు క్రవారం ఎలాంటి జెండావిష్కరణ కార్యక్రమాలను నిర్వహించలేదు. ప్రతిరోజు స్కూల్ ను నడిపిస్తున్నారు. ఇటీవలె కృష్ణాష్టమీ వేడుకలు కూడా నిర్వహించారు కాని, శు క్రవారం రోజున జాతీయజెండాను ఎగురవేయకపోవడంతో పాఠశాలలోని జెండా గద్దె బోసిపోయి కనిపిస్తుంది. ఎలాంటి కార్యక్రమాలు, పిల్లల సందడి లేదు. కనీసం ఇలాంటి పవిత్రమైన స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను ఎగురవేయాల్సి ఉండగా స్కూల్ యాజమాన్య నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. బిట్స్ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వానికి విరుద్ధంగా పని చేస్తూ విద్యార్థుల భావస్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నందున పాఠశాల యాజమాన్యం పై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**పాఠశాల పర్మిషన్ రద్దు చేయాలి : ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు రవీందర్..**

భారత రాజ్యాంగాన్ని అగౌరపరిచేలా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల పర్మిషన్ ను వెంటనే రద్దు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్ డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కలెక్టర్ స్పందించి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయనహెచ్చరించారు.

**విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం : జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్**

బిట్స్ యాజమాన్యానికి చెందిన శాంతికేతన్ స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరపలేదని నా దృష్టికి వచ్చిందని జిల్లా విద్యాశాఖాధికారి రాజేందర్ వివరణ ఇచ్చారు. దీనిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్థానిక విలేకరులకు వివరించారు.

# ఎస్టిమేషన్ కాఫీ పట్టుకొని వస్తే ఎల్‌వోసీ చెక్కు ఇస్తున్నాం

- భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**భూపాలపల్లి, ఆగస్టు 15 (జనం సాక్షి):** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి గణేష్ కు 7 లక్షల రూపాయలు విలువ గల ఎల్ ఓ సి చెక్కును అందచేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతు డబ్బులు చెల్లించలేని నిరుపేదలు నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతూ ఎస్టిమేషన్ కాపీ పట్టుకొని వస్తే ప్రభుత్వం నుండి ఎల్ ఓ సి చెక్కులను ఇస్తున్నాం అని అన్నారు. ఈ సందర్భంగా గణేష్ వారి కుటుంబం ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన 50 కుటుంబాలు

- కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నర్సంపేట ఆగస్టు 15 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సుమారుగా 50 కుటుంబాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పారదర్శకమైన పాలనకు మద్దతు పలికారు చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోడీ జేబులో బానిసగా ఎన్నికల కమిషన్

- దొంగ ఓట్లను సృష్టించి ఎన్నికలలో 3వ సారి హ్యాట్రిక్ సాధించిన బిజెపి
- సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి



**గూడూరు,ఆగస్టు15(జనంసాక్షి):** మోడీ జేబులో ఎన్నికల కమిషన్ బానిసగా మారి మూడవ సారి బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించిందని సిపిఐ మానుకోట జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు.శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ దేశంలో ఎన్నికల కమిషన్ మోడీ తొత్తుగా మారిందని,అందుకే ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు.మూడవసారి అధికారంలోనికి రావడానికి ఎన్నికల కమిషన్ ప్రధాన కారణమని,ఎన్నికల కమిషన్ విధులను మోడీ దుర్వినియోగం చేస్తున్నాడని,ఇటీవల బీహార్ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి బిజెపి లక్షలాది దొంగ ఓట్లను సృష్టించి గెలిచిందని, రాబోయే బీహార్ ఎన్నికలలో ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉండే ఓట్లను తొలగించడం కోసం దొంగ ఓట్లతోటి బీజేపీ దేశాన్ని ఏలాలని ప్రయత్నిస్తున్నదని అన్నారు.లక్షల ఓట్లు గల్లంతవ్వడం దానికి నిదర్శనమే అన్నారు. దేశంలో వ్యవస్థీకృతమైన అవినీతి బాగా పెరిగిందని,పన్నుల ఎగవేత దారులకు ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులో లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తున్నదని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20,21,22,తేదీలలో మేడ్చల్ లోని గాజుల రామవరంలో జరుగుతున్నాయని,ఇట్టి మహాసభలను వేలాది మంది తరలి వచ్చి జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గూడూరు మండల కన్వీనర్ మాలోతు రవీందర్ నాయక్ నరేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రైవేట్ ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ్య శివరాజ్



**శాయంపేట, ఆగస్టు 15 ( జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి సత్కరించాలనీ టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బయ్యా శివరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రైవేట్ ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. పదవ తరగతి ఫలితాల్లో ప్రైవేట్ ఉపాధ్యాయుల శిక్షణలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడం మన కృషికి నిదర్శనం. మరి ఇంత కష్టపడుతున్న ఉపాధ్యాయులను ఎవరు గుర్తిస్తున్నరు? ఎవరు గౌరవిస్తున్నరు? ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సెప్టెంబర్ 5 న జరిగే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున వారిని ఎందుకు గుర్తించి సత్కరించడం లేదు? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం బాధ్యతాయుతంగా ప్రవర్తించి తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలనీ, అదేవిధంగా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాలతో సత్కరించాలనీ కోరారు. ఈ సమావేశంలో గీసుగొండ మండల అధ్యక్షుడు దామెర సూర్యచంద్ర, సంగెం మండల అధ్యక్షుడు ఎల్కుర్తి రవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రాథోడ్, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యాకూబ్ పాషా, గీసుగొండ మండల ఉపాధ్యక్షులు అశోక్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా

- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- జాతీయజెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే నా ఏజెండా అని పసలేని, పనికి మాలిన విమర్శలను పట్టించుకోనని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెల్ పార్టీ కార్యాలయంలో, మున్సిపా లిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుక లకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రేయిన్ కోట్ లను,మహిళలకు తడి, పొడి బుట్టలను పంపిణి చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్యాలయఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఎంతో గొప్పగా పండగ వాతావరణంలో ప్రజలందరూ నిర్వహించుకుంటున్న స్వాతంత్ర దినోత్స వం సందర్భంగా దేశప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశం గొప్ప దేశమని, ప్రపంచంలో భారత దేశం ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని, ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైఉందన్నారు. ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని లేవనేత్తారని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ పేరుతో 65లక్షల మంది ఓట ర్లను తొలగించారని ఎందుకు తొలగించారని సుప్రీం కోర్ట్ అడిగితే ఎలక్షన్ కమిషన్ దగ్గర సమాధానం లేదని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక జెండా, ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని తెలిపారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 800 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగునీరు అందించే బాధ్యతతనదని హామీ ఇచ్చారు. గతంలో రిజర్వాయర్లను, కాలువలనుఎవరు పట్టించు కోలేదని విమర్శించారు. రాష్ట్రంలో అమలు అవుతున్న ఒక్కో సంక్షేమ పథకం ఒక్కో చరిత్ర అని,నియోజకవర్గ ప్రజలందరూ రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చా రు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఇప్పటికే మున్సి పాలిటీ అభివృద్ధి కొరకు 55కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని అతి త్వర లోనే మంజూరు వస్తుందని అన్నారు.రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ దేవస్థానచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రాధాకృష్ణ, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెల్దే వెంకన్న, శిరీష్ రెడ్డి, బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, బొమ్మి శెట్టి బాలరాజు, పురమాని రజాక్ యాదవ్, నీల గట్టయ్య, ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, పోలపల్లి రంజిత్ రెడ్డి, సింగపురం వెంకటయ్య, మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, జైహింద్ రాజ్, నీల శ్రీధర్, నీల నరసింహులు, జీడి రమేష్, రాఘవరెడ్డి, రాపోలు శివ చరణ్ రెడ్డి, స్వామి నాయక్, తెల్లాకుల రామకృష్ణ, కొర్ర వెంకటేష్, బాస్కుల సమ్మ య్య,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
16 ఆగస్టు 2025

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



**మిర్యాలగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి) :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలు అన్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలను సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రతి ఒక్క పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని ఇందిరమ్మ రాజ్యంను తిరిగి స్థాపితం చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో చేసిన అప్పులను తీర్చడంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని లాభాల రాష్ట్రంగా తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వంమని తెలిపారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి నేడు నిరుపేదలకు ఇండ్ల పట్టాలను అందించడం శుభపరిణామం అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను సైతం మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల స్థలాలను ఇవ్వడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని కచ్చితంగా అమలు చేసి తీరుతామని తెలిపారు. త్వరలో సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసి పార్టీలకతీతంగా మన మిర్యాలగూడ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక ప్రణాళికను తీసుకొచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి ఉన్నట్లు, మన మిర్యాలగూడలో సైతం అదే విధమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపెడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు మన మిర్యాలగూడ అభివృద్ధికి కలిసి రావాలని కోరారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాలు రానివారు ఎలాంటి ఆందోళన చెందవద్దని తప్పకుండా వారికి సైతం ఇండ్ల స్థలాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, నాయకులు చిలుకూరు బాలు, మహమ్మద్ జానీ, గంధం రామకృష్ణ, దేశిడి శేఖర్ రెడ్డిల తో పాటు తాహసిల్దార్ సురేష్ కుమార్ ఆర్ ఐ ఠాకూర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# విదేశీ మందు పార్టీలో పట్టుబడ్డ ఆఫ్రికన్లు

- విదేశీయులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు



**మొయినాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** విదేశి మందుతో డీజే సౌండ్, నృత్యాలతో సందడి చేసిన ఆఫ్రికన్ దేశస్తులను ఎస్టి పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారం సమీపంలో గల ఎస్కేఎం ఫాంహౌస్లో ఆఫ్రికన్ దేశస్తులు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకుంటున్నారు. ఆ ఫాంహౌస్లో చాలా అధికంగా కార్లు ఆగి ఉండడం, డీజే సౌండ్ తో నృత్యాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎస్ఓటీ పోలీసులకు పక్కా సమాచారం తెలవడంతో శుక్రవారం ఉదయం బాకారం సమీపంలో గల ఎస్కేఎం ఫాంహౌస్ పై దాడి చేశారు. దీంతో ఫాంహౌస్లో గుట్టుచప్పుడు కాకుండా విదేశి మద్యం లిక్కర్ పార్టీ నిర్వహించుకుంటున్న 51 మంది పటుట్టుబడడం చంచలనంగా మారింది. పూర్తి వివరాలు మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివార ప్రకారం... ఆఫ్రికన్ దేశానికి చెందిన 51 మంది పార్టీ కోసం ఎస్ కెఎం ఫాంహౌస్లో పార్టీ చేసుకుంటున్నారని తెలిపారు. ఇందులో 51 మందిలో 37 మంది మహిళలు కాగా 14 మంది పురుషులున్నారు. విదేశి మందు బాటిళ్లతో పాటు డ్రగ్స్ ఉన్నట్లు సమాచారం ఉండడంతో పూర్తిగా విచారిస్తున్నామని తెలిపారు. 51 మంది ఆఫ్రికన్లను అదుపుతీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు.

# విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



**షాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం వల్ల వారు విద్యలో ఉన్నత శిఖరాలు చెరుతారని గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఐతాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరణ అనంతరం 2024 -2025 పదవ తరగతిలో 516 మార్కులు సాధించిన సమత కు పదివేల నగదు బహుమతి, అలాగే 459 మార్కులు సాధించిన అక్షిత కు ఐదువేల నగదు బహుమతి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రద్ధతో చదివితే విజయాలు అవలీలగా పొందుతారు అని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు అని అన్నారు. తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చే దిశగా చదువులో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజమియా పటేల్, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, కావలి శ్రీరాములు, పాషా, గౌస్, బురాన్, బుడుగు మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావాల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 15 (జనం సాక్షి) :** మహనీయుల త్యాగాలు ఎప్పటికీ వృధాగా కానివ్వమని, మహనీయుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకోవాలని తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి అన్నారు. విద్యార్థులు చదువుల్లో రాణిస్తే అన్ని రకాలుగా ప్రోత్సహిస్తామని అన్నారు. శుక్రవారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టిఅన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాజా మాజీ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేడు స్వాతంత్ర్య దినోత్సవం అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగంతోనే మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. స్వాతంత్ర సమరయోధులు పట్టు వదలకుండా రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకొచ్చి బ్రిటిష్ వారు తలదించుకునేలా చేశారని గుర్తు చేశారు. అప్పటినుండి మన భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా చరిత్ర పుటలల్లో నిలిచిపోయిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహనీయుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాఠశాలలో 10 జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.10 వేలు, 9కి పైగా జీపీఏ సాధించే విద్యార్థులకు రూ.5 వేల నగదు బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఉన్నతమైన ఫలితాలు తీసుకొచ్చేందుకు ఉపాధ్యాయులు ప్రయత్నించాలన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి విన్నవించి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రయత్నిస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని దేశ ఔనత్యాన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రపంచ దేశాలకు చాటే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు బాబులాల్, రవీంద్రబాబును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు చెందిన మొత్తం 600 మంది విద్యార్థులకు మునావర్ ఫెరోజ్ సర్వీసెస్ ఏజెన్సీ సంస్థ ప్రతినిధ ఎంఏ సలీం స్వీట్లు పంచారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మండల కోటేశ్వరరావు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద కాలనీలో జెండా గద్దె కూల్చివేత

- మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాలనీవాసులు



**బోడుప్పల్, ఆగస్టు 15 (జనంసాక్షి) :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వివేకానంద కాలనీలో జాతీయ జెండా కూల్చిన సంఘటన చోటు చేసుకుంది.స్వతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం కాలనీ ప్రజలకు మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన జెండా గద్దెను మల్లం వెంకటేష్ అనే వ్యక్తి ధ్వంసం చేసినట్లు కాలనీవాసులు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మేడిపల్లి సర్వేనంబర్ 103లో 600 వందల గజాల ప్రభుత్వ స్థలంను మల్లం వెంకటేష్ దొంగ పట్టాలు సృష్టించి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తుంటే అడ్డుకొని రెవిన్యూ, మున్సిపల్ అధికారుల సహాయంతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షించామని అన్నారు.వేరే ఇంటి నిర్మాణానికి దొంగ ఇంటి నెంబర్ సృష్టించి వివేకానంద కాలనీలో ఇంటిని నిర్మించినట్లు అధికారులకు చూపెట్టడం వారిని కూడ తప్పుదారి పట్టించినట్లేనని తెలిపారు.అదే స్థలంలో కాలనీ ప్రజలు జెండా ఎగురవేయడానికి గద్దెను నిర్మిస్తే గురువారం పట్టపగలే ధ్వంసం చేయడం దారణమన్నారు.దీనిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని,జాతీయ జెండా కూల్చిన పోలీసులు ఆ వ్యక్తిపై చర్యలకు వెనకాడడం ఏంటని ప్రశ్నించారు.మల్లం వెంకటేష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోకుంటే పోలీస్ స్టేషన్ ముందు దర్నా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ వివేకానంద నగర్ కాలనీ ప్రెసిడెంట్ కొండె శంకర్,మాజీ కార్పొరేటర్ పాశం శశిరేఖా బుచ్చి యాదవ్,ఎం.జైపాల్ రెడ్డి,జయరాం నాయుడు,పంగ లక్షమయ్య,బాల్డ శ్రీశైలం,ఐ.కోటి రెడ్డి,డి.శ్రీనివాస్, వెంపటి వీరయ్య,నీరుడి సత్యనారాయణ,మెట్టు మహేందర్ రెడ్డి,శ్యామల బలరాం,టి.విజయ ప్రకాష్,నరేందర్,కొలగాని సురేష్,మాడిశెట్టి ఎల్లయ్య, ప్రభాకర్ రెడ్డి,దేవ్ సింగ్ నాయక్, ఏలూరు శ్రీనివాస్,వెంకటేష్,గిరి, గౌరీగారి భూపాల్ రెడ్డి,ధీరజ్,లింగం, సుందర్ రావు,డి.టి.శ్రీనివాస్, దానబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం చెల్లిస్తేనే భూములు అప్పగిస్తాం

- ఆటవీ శాఖ అధికారులను అడ్డుకున్న ఎల్గోయి గ్రామస్తులు..



**ఝరాసంగం, ఆగస్టు 15 (జనం సాక్షి) :** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి ఏర్పాటుకు మండల పరిధిలోని ఎల్గోయి,బర్దీపూర్, చిలేపల్లి గ్రామాలతో పాటు న్యాల్కల్ మండలంలోని పలు గ్రామాలలో 12630 ఎకరాల ప్రభుత్వ,అసైన్డ్,పట్టా భూములను సేకరించాలని ప్రభత్వం నిర్ణయించి ఇప్పటి వరకు దాదాపు 7000 వేయిల ఎకరాలు సేకరించింది.ఒక ఎల్గోయి గ్రామంలోనే ఇప్పటివరకు 2000 పైచిలుకు ఎకరాలను సేకరించారు.ఇందులో కొంతమంది రైతులకు ఇప్పటి వరకు నష్టపరిహారం అందలేదు.ఈ విషయమై రైతులు పలు మార్లు సంబందిత అధికారులకు నష్టపరిహారం చెల్లించాలని ఆర్జీలు పెట్టుకున్నా ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు.అంతే కాకుండా ఇదివరకే సేకరించిన భూముల బాధితులకు పునరావాసం కల్పించాలని దీనికి తోడు నష్టపరిహారం అందనివారికి పరిహారం అందేలా కోర్టు జోక్యం చేసుకోవాలని బాధితులు హైకోర్టును ఆశ్రయించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. కోర్టులో కేసు పెండింగ్లో ఉండగానే ఫారెస్ట్ అధికారులు శుక్రవారం ఈ భూములలో సాగుచేసుకుంటున్న పంటలను లెక్కచేయకుండా చెట్ల పెంపకం పేరుతో అట్టి భూములను చదును చేస్తుండగా గ్రామస్తులు జేసీబీలును అడ్డుకున్నారు.నష్టపిహారం రాని భూముల జోలికి రాకూడదని ఇప్పటికే సేకరించిన భూములు ఎక్కడున్నాయో అధికారులే సర్వే చేసి తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. నష్టపరిహారం చెల్లించే వరకు మా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని వారు చెప్పకొచ్చారు.

# డిండి వాగులో వరద ఉధృతినీ పరిశీలించిన ఆర్డిఓ



**చందంపేట, ఆగస్టు 15 (జనం సాక్షి) :** చందంపేట మండలంలోని దిండి వాగు పరివాహ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతి ఎక్కువ అవుతుండడంతో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి నక్కలగండి ప్రాజెక్టు మన్నె వారి పల్లి రహదారుల దగ్గర వెళ్లి పరిశీలించారు వారు మాట్లాడుతూ ఈ పరివాహక ప్రాంత ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో పరిసర ప్రాంతాల్లో రావద్దని జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు అదేవిధంగా డిండి ప్రాజెక్టు పూర్తిగా నిండిందని ఆ నీటి కూడా తోడై మరింత వరద ఉధృతి పెరిగిందని వారు పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు పరివాహ ప్రాంతాన్ని పరిశీలించేందుకు అధికారులు పర్యవేక్షణ చేస్తున్నట్లు వారన్నారు వారి వెంట ఇరిగేషన్ ఈ ఈ, డి ఈ, చందంపేట తాసిల్దార్ శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# పాఠశాల భవనాలు దేవాలయాలుగా ఉండాలి



**మర్రిగూడ, ఆగస్టు 15 (జనం సాక్షి) :** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయడానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతి ఇస్తూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం చుట్టారు... ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలు వసతి గృహాల పైన పలుమార్లు సమీక్షలు నిర్వహించిన రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలంటే మౌలిక సదుపాయాల కల్పన తప్పనిసరి అని నిర్ణయానికి వచ్చారు. దీంట్లో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా 43 క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొదటగా మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి శుక్రవారం హైదరాబాద్కు చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ మురళితో కలిసి మర్రిగూడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్థలాన్ని పరిశీలించారు. ప్రతి పాఠశాలను సర్వే చేయించి టెన్ ప్లస్ టు కి సరిపడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేయాలని, పాఠశాల భవనాలను చూస్తే దేవాలయాలు గా ఉండాలని, మండల కేంద్రాలలో నిర్మించే క్లస్టర్ పాఠశాల ట్రెడిషనల్ హిస్టారికల్ భవనాల లాగా ఉండేలా ప్రణాళికలు రూపొందించబో తున్నామన్నారు. ఈ క్లస్టర్ పాఠశాలల్లో సహజ వెలుతురు ఉండేలా మెయింటెనెన్స్ ఫ్రీ ఉండేలా నిర్మాణాలు ఉంటాయని.. వాస్తు ప్రకారం నిర్మించే ఈ భవనాలలోకి వస్తే దేవాలయాలలోకి వచ్చే ఫీలింగ్ కలగాలని అభిప్రాయపడ్డారు.. మండల కేంద్రాలలో అభివృద్ధి చేసే ఈ క్లస్టర్ పాఠశాలల ను ఆర్కిటెక్ట్ మురళికి దగ్గరుండి చూయించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# జాతీయ జెండాకు అవమానం



**బషీరాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నవాంధ్గి ఆవరణలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా ఎగరవేస సమయంలో జాతీయ జెండా ఎగిరాక అతుక్కుపోవడం జరిగింది. గమనించిన సీఈఓ కొంత సమయం తర్వాత పొడవాటి కర్రతో జెండాను కొట్టడం జరిగింది.అక్కడే ఉన్న అధికారులు, నాయకులు,గ్రామస్తులు సొసైటీ చైర్మన్,సీఈవో తీరుపై మండిపడ్డారు.కనీస అవగాహన లేకుండా జాతీయ జెండా ను ఆవిష్కరణ ఎలా చేస్తారని అన్నారు.జాతీయ పథకానికి అవమానం జరిగితే అధికారులు మౌనంగా ఉంటారా,ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని విమర్శలు వస్తున్నాయి.జాతీయ జెండా ఆవిష్కరణ పై కనీస అవగాహన కల్పిస్తే ఇలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని పలువురు విద్యావంతులు పేర్కొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉత్తమ విద్యను అందించేందుకు సహకరిస్తాం



**సూర్యాపేట ప్రతినిధి, ఆగస్టు 15 (జనంసాక్షి) :** భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంచి పనిని ప్రారంభం చేయబోతున్నానని, ప్రజాప్రతినిధులు తనను కలవటానికి వస్తే పూల బొకేలు, శాలువాలు తీసుకురాకుండా ఆ డబ్బులను జిల్లా గ్రంథాలయ సంస్థకి ఇవ్వాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణంలో జిల్లా గ్రంథాలయ కేంద్రంలో 1.5 కోట్ల రూపాయలతో నూతన భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావితరాలకి మంచి విద్యను అందజేసేందుకు అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు.జిల్లా గ్రంథాలయ సంస్థకి 1.5 కోట్ల రూపాయలతో నూతన భవనం, ఒక కోటి రూపాయలతో మౌలిక వసతులకు ఇప్పటికే మంజూరు చేశానని, అదనంగా మరో కోటి రూపాయలను ఎస్డీఎఫ్ నిధుల నుండి మంజూరు చేస్తానని చెప్పారు.ఈ పనులు 6 నెలల్లో పూర్తి చేయాలని అన్నారు.సమాజంలో మార్పు కొరకు పేద,గిరిజన విద్యార్థుల కొరకు సైదా నాయక్ నిర్వహించే గ్రంథాలయంకు 10 లక్షల రూపాయలు మంజూరు చేశారు.పెన్ పహాడ్, తుంగతుర్తి, మోతె, గరిడేపల్లిలలో గ్రంథాలయాల నిర్మాణానికి, కోదాడ, హుజూర్ నగర్లో అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు తీసుకొని వస్తే నేటి సాయంత్రంలోపు మంజూరు చేస్తానని అన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు, అభ్యర్థులు ఏమి కావాలన్నా వ్యక్తిగతంగా సహాయం చేస్తానని, వారు ఆహ్లాదకర వాతావరణంలో మంచిగా చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాక్షించారు.రాత్రిపూట గ్రంథాలయాలు ఎక్కువ సేపు పని చేసేలా అదనంగా అవుట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించుకునేందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు.కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు తాను చదువుకున్న ఆర్కిటెక్చర్ సబ్జెక్ట్ ఉపయోగించుకుని ఆదర్శమైన గ్రంథాలయం నిర్మించేలా డిజైన్ చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, అగ్రికల్చర్ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్, గ్రంథాలయాల సెక్రటరీ బాలమ్మ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు గుర్తింపు



**షాబాద్, ఆగస్టు 15 (జనం సాక్షి) :** మహాత్ముల త్యాగ ఫలితాలతో పొందిన స్వతంత్రం మన భారతీయులందరికీ గొప్ప వరం అని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా షాబాద్ మండల మహాత్మా గాంధీ ఉపాధి హామీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శారద. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంస ప్రతాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వంలోని ప్రతి శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను గుర్తించి ప్రోత్సాహం అందించడం చాలా గర్వకారణమని అన్నారు.







## జీతాల పెరుగుదల.. ఐటీ కంపెనీ శుభవార్త

**న్యూఢిల్లీ(జనంసాక్షి)**ఐటీ సేవల దిగ్గజం కాగ్నిజెంట్ తమ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. నవంబర్ 1, 2025 నుంచి అర్హులైన ఉద్యోగుల్లో 80 శాతం మందికి వేతన పెంపును అమలు చేయనుంది. 2025 ద్వితీయార్థంలో చాలా మంది ఉద్యోగులకు మెరిట్ ఆధారిత వేతన పెంపును అందించే ప్రణాళికలను కంపెనీ తన రెండవ త్రైమాసిక ఆదాయ ప్రకటనలో ధృవీకరించింది.సీనియర్ అసోసియేట్ స్థాయి వరకు ఉన్న ఉద్యోగులకు వేతన పెంపు వర్తిస్తుందని కంపెనీ ప్రతినిధి పీటీఐకి తెలిపారు. పెంపు శాతం వ్యక్తిగత పనితీరుతో పాటు ఉద్యోగి స్థానంపై ఆధారపడి ఉంటుంది. భారత్ ఉద్యోగులలో నిలకడ పనితీరు చూపినవారికి సింగిల్ డిజిట్‌లో, అసాధారణ పనితీరు కనబరిచిన వారికి గణనీయమైన ఇంక్రిమెంట్లు లభించే అవకాశం ఉందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. నాస్‌డాక్‌లో లిస్టైన కాగ్నిజెంట్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 14 శాతం పెరిగి 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో 645 మిలియన్ డాలర్లకు చేరుకుంది. త్రైమాసిక ఆదాయం 8.1 శాతం పెరిగి 5.25 బిలియన్ డాలర్లకు చేరుకుంది.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సెప్టెంబర్ 1 నుండి దాదాపు 80% మంది ఉద్యోగులకు వేతనాలు పెంచే ప్రణాళికలను ఇటీవలె వెల్లడించింది. నివేదికల ప్రకారం.. ఆఫ్‌షోర్ ఉద్యోగులు 6-8% వరకు, ఆన్‌షోర్ ఉద్యోగులు 2-4% వరకు పెరుగుదల ఉండవచ్చు. ఇక విప్రో, ఇన్ఫోసిస్ 2025లో వేతన పెంపు ప్రణాళికలను ఇంకా వెల్లడించలేదు.

# కొత్త బంగారు దేశం

### అప్పుడు తులం రూ. వంద.. ఇప్పుడు ఏకంగా రూ.లక్ష

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**

దేశమంతా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జరుపుకొంటోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా దేశ ప్రజలకు బంగారమంటే మక్కువ తగ్గకుండా పెరుగుతూనే ఉంది. అందుకు అనుగుణంగా పసిడి ధరలు గణనీయంగా పెరుగుతూ వచ్చాయి. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన 1947లో తులం (10 గ్రాములు) బంగారం ధర రూ.88 మాత్రమే ఉండేది. కానీ 2025 నాటికి అది రూ.1, 04,000 దాటింది. అంటే దాదాపు 1,100 రెట్లు పెరిగింది. ఈ గణనీయమైన పెరుగుదల వెనుక ఉన్న కారణాలు సామాన్య ప్రజలకు అర్థం కాకపోయినా, ఆర్థిక నిపుణుల దృష్టిలో ఇది దేశీయ ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, రూపాయి మారక రేటు, భారతీయుల సంప్రదాయాల మిశ్రమ ప్రభావం. బంగారం ధరలు క్రమంగా పెరుగుతూ రావడంతో దీన్ని "సురక్షిత పెట్టుబడి"గా భావించే ధోరణి పెరుగుతోంది. 1950లలో తులం బంగారం ధర రూ.100కు చేరగా, 1970లో రూ.184, 1980లో రూ.1,330, 1990లో రూ.3,200, 2000లో



రూ.4,400గా నమోదైంది. 2010 నాటికి ఇది రూ.18,500కు పెరిగింది. 2020 నాటికి రూ.50,151గా ఉండగా, 2025 నాటికి రూ.1,04,320కి చేరింది. ఈ గణాంకాలు చూస్తే, ప్రతి దశలో బంగారం ధరలు గణనీయంగా పెరిగినట్లు స్పష్టంగా కనిపిస్తుంది. ఇది కేవలం మార్కెట్ డిమాండ్ వల్ల మాత్రమే కాదు, అంతర్జాతీయ పరిస్థితులు, కేంద్ర బ్యాంకుల విధానాలు, పెట్టుబడిదారుల మానసిక ధోరణి కూడా దీనిపై ప్రభావం చూపాయి.


**ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలు**

ద్రవ్యోల్బణం: రూపాయి విలువ తగ్గినప్పుడు బంగారం విలువ పెరుగుతుంది. అంతర్జాతీయ సంక్షోభాలు: యుద్ధాలు, మహమ్మారులు వంటి పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షిత పెట్టుబడిగా భావిస్తారు. రూపాయి-డాలర్ మారక రేటు: రూపాయి బలహీనత కూడా ధరల పెరుగుదలలో కీలక పాత్ర పోషిస్తుంది.భారతీయ డిమాండ్: పెళ్లిళ్లు, పండుగలు, సంప్రదాయాల వల్ల బంగారం డిమాండ్ ఎప్పటికీ అధికంగా ఉంటోంది.కేంద్ర బ్యాంకుల విధానాలు: బంగారం నిల్వల కొనుగోలు, అమ్మకాలు ధరలపై ప్రభావం చూపుతాయి.ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, బంగారం ధరలు భవిష్యత్తులో ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయి. "బంగారం ధరలు క్రమంగా పెరుగుతూనే ఉంటాయి. ఇది ఆర్థిక అస్థిరత సమయంలో పెట్టుబడిదారులకు భద్రతను కలిగించే సాధనం," అని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు పేర్కొంటున్నారు. కేంద్ర బ్యాంకులు కూడా తమ బంగారం నిల్వలను పెంచడం ద్వారా ధరలపై ప్రభావం చూపుతున్నాయి. ఆర్బీఐ వంటి సంస్థలు బంగారం కొనుగోలు చేయడం, నిల్వలు పెంచడం వంటి చర్యలు మార్కెట్‌లో దీని విలువను స్థిరంగా ఉంచుతున్నాయి.

### స్టాక్ మార్కెట్లో సర్వస్వం పోయింది..

## ఇప్పుడు రూ.2.4 కోట్ల వేతనం!


జీవితమంటేనే కష్టాలు, కన్నీళ్లు. వీటికి భయపడకుండా పట్టుదలతో కృషి చేస్తేనే.. సక్సెస్ సాధ్యమవుతుంది. దీనిని నిరూపించినవాళ్ల గురించి గతంలో చాలానే తెలుసుకున్నాం.ఇప్పుడు తాజాగా ఇదేకోవకు చెందిన మరో వ్యక్తి గురించి.. అతని సక్సెస్ జర్నీ గురించి తెలుసుకుందాం. 2008లో ఢిల్లీలోని ఒక మధ్యతరగతి కుటుంబం. ఆ కుటుంబంలో తండ్రి స్టాక్ మార్కెట్లో సర్వసం కోల్పోయాడు. కానీ కొడుకు దశాబ్దానిపైగా కృషి చేసి.. కెరీర్‌ను అద్భుతంగా నిర్మించుకున్నాడు. ఏడాదికి రూ. 2.4 కోట్లు సంపాదించే స్థాయికి ఎదిగాడు.ఢిల్లీలో మధ్యతరగతిలో పుట్టి పెరిగిన ఆ వ్యక్తి (కొడుకు).. ప్రారంభ జీవితం చాలా సాఫీగా సాగింది. అయితే 2008లో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. కానీ చదువుకునే రోజుల్లోనే.. పాఠశాలలో నాటకాలు, డ్యాన్స్ ఇతర కార్యకలాపాలలో పాల్గొనేవాడు. ఇంటర్మీడియట్‌లో సైన్స్ ఎంచుకున్నాడు. ఆ తరువాత ఢిల్లీ యూనివర్సిటీలో ఆర్థిక శాస్త్రంలో తన బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశాడు.చదువు పూర్తయిన తరువాత 2014లో నెలకు రూ. 35,000 జీతంతో ఉద్యోగం సంపాదించాడు. 2016లో తన స్నేహితురాలికి దగ్గరగా ఉండాలని ఉద్యోగం మారాడు. అప్పుడు అతని జీతం రూ. 60,000లకు పెరిగింది. 2017లో మరొక ఉద్యోగంలో చేరాడు. అప్పుడు అతని జీతం రూ. 90,000లకు చేరింది. ఐదేళ్లు అదే కంపెనీలు ఉంటూ.. 2021 నాటికి నెలకు రూ. 2 లక్షల జీతం సంపాదించే స్థాయికి ఎదిగాడు.




# ఈ వాట్సాప్ టిప్స్ అదుర్స్

- వీడియో కాల్‌లకు ఫన్ యాడ్
- ఈ మెయిల్ లేదా పాస్‌కీతో లాగిన్
- ఒక వాట్సాప్.. మల్టిపుల్ ఫోన్లలో
- ప్రైవేట్ సంభాషణలను లాక్ ఇలా ఎన్నో..

**న్యూఢిల్లీ(జనంసాక్షి)**టెక్నాలజీ పెరుగుతోంది, ప్రతి అంశంలో పురోగతి కనిపిస్తోంది. స్మార్ట్‌ఫోన్ ఉపయోగించే అందరూ వాట్సాప్ వినియోగిస్తున్నారు. కానీ చాలామందికి చాట్‌జీపీటీతో చాట్ చేయడం, వాయిస్ మెసేజ్‌ను టెక్స్ట్ రూపంలోకి ఎలా మార్చాలి?, వీడియో కాల్స్‌కు ఫన్ యాడ్ చేయడం వంటివి తెలియదు.ఈ కథనంలో అలాంటి ఆసక్తికరమైన వాట్సాప్ టిప్స్ గురించి తెలుసుకుందాం. ఏఐ అందుబాటులోకి వచ్చిన తరువాత చాట్?జీపీటీతో చాటింగ్ చేయడం సాధ్యమవుతోంది. మీరు దీనికోసం చేయాల్సిందల్లా.. చాట్?జీపీటీ యొక్క ప్రత్యేక నంబర్‌ను యాడ్ చేసుకోవడమే. ఇలా చేస్తే మీరు వాట్సాప్‌లోనే చాటింగ్ చేయవచ్చు. ప్రశ్నలు అడగడం వంటివి చేయవచ్చు. దీనిని ఒక తెలివైన ఫ్రెండ్ మాదిరిగా ఉపయోగించుకోవచ్చు. ఐఫోన్ వినియోగదారులకు మాత్రమే వాయిస్ మెసేజ్ ట్రాన్స్‌క్రిప్షన్ ఫీచర్ లభిస్తుంది. నలుగురిలో ఉన్నప్పుడు మీకు వచ్చిన వాయిస్ మెసేజ్ వినడానికి ఇబ్బందిపడే సమయంలో.. ఈ ఫీచర్ వచ్చిన సందేశాన్ని టెక్స్ట్ రూపంలోకి మారుస్తుంది. అప్పుడు వచ్చిన విషయాన్ని చదివి తెలుసుకోవచ్చు. ఈ ఫీచర్ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లకు కూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుంది. వీడియో కాల్స్ మాట్లాడుతున్న సమయంలో.. మీ ముఖం విసుగ్గా





అనిపించినప్పుడు.. మ్యాజిక్ వాండ్ ఐకాన్ ద్వారా విజువల్ ఎఫెక్ట్స్, బ్యాక్‌గ్రౌండ్ ట్వీక్‌లు లేదా ఫిల్టర్‌లను ఉపయోగించి కొంత ఆనందపడొచ్చు. ఇది సరదాగా కూడా ఉంటుంది.ఎస్ఎమ్ఎస్ కోడ్ పనిచే యనప్పుడు.. మీరు ఈమెయిల్‌ను లింక్ చేసి వెరిఫికేషన్ కోడ్స్ స్వీకరించవచ్చు. అంతే కాకుండా.. భవిష్యత్ లాగిన్‌ల కోసం పాస్‌కీని సెట్ చేసుకోవచ్చు. ఇది స్టార్ట్ చేసిన తరువాత కోడ్‌లను టైప్ చేయడానికి బదులుగా బయోమెట్రిక్ సాయంతో సైన్ ఇన్ చేసుకోవచ్చు.ఒక నెంబరుకు ఒక వాట్సాప్ ఉంటుంది. రెండు లేదా మూడు మొబైల్ ఫోన్లలో ఒకే వాట్సాప్ లాగిన్ అవ్వాలనుకున్నప్పుడు లేదా ఉపయోగించాలనుకున్నప్పుడు.. మీ మొదటి ఫోన్ నుంచి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి.. రెండవ మొబైల్ ఫోనులో కూడా కనెక్ట్ చేసుకోవచ్చు. ఇది వర్క్ లైఫ్‌లో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. "వన్ అకౌంట్ - మల్టిపుల్ స్మార్ట్‌ఫోన్స్" అన్నమాట. మీరు చేసే చాటింగ్ రహస్యంగా ఉంచాలంటే.. లాక్ చేసుకోవచ్చు. దీనికి మీరు పేస్ ఐడీ, టచ్ ఐడీ లేదా బయోమెట్రిక్ వంటివి ఉపయోగించు కోవచ్చు. ఇలా చేయడం ద్వారా.. మీ అనుమతి లేకుండా ఎవరూ మీ చాటింగ్ చూడలేరు.మీకు అవసరమైన విషయాన్ని సేవ్ చేసుకోవడానికి లేదా మర్చిపోకుండా ఉండటానికి పర్సనల్ నోట్‌బుక్‌గా వాట్సాప్ పనిచేస్తుంది.

## అమెరికా టారీఫ్‌లు, ఆంక్షలు విధించినా

# తగ్గేదేలే..

### రోజుకు 20 లక్షల పీపాల రష్యా చమురు భారత్‌కు..

**న్యూఢిల్లీ(జనంసాక్షి)**ట్రంప్ తాటాకు చప్పుళ్లకు భారత్ ఏమాత్రం బెదరలేదు. ఆగస్టులో కూడా రోజుకు 20 బ్యారెళ్ల చొప్పున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోంది.దేశంలోని రిఫైనరీలు ఆర్థిక వెసులుబాటుకే మొగ్గు చూపుతున్నాయి. మన దేశం రోజుకు 52 లక్షల పీపాల చమురు కొనుగోలు చేస్తుంది. దీనిలో 38 శాతం రష్యా నుంచే వస్తోంది. ఈ విషయాన్ని డేటా విశ్లేషణ సంస్థ కెప్లెర్ వెల్లడించింది. వాస్తవానికి జులైలో రష్యా నుంచి వచ్చే చమురు రోజుకు 16 లక్షల పీపాలే ఉంది. ఆగస్టులో ఇరాక్, సౌదీ నుంచి దిగుమతి అయ్యే చమురు తగ్గించుకోవడంతో.. ఆ మేరకు రష్యా (%=బంంఋ%) నుంచి దిగుమతులు పెరిగాయి. ఇక అమెరికా నుంచి రోజుకు 2,64,000 బ్యారెళ్లు మాత్రమే దిగుమతి చేసుకొంటున్నాం. "ట్రంప్ కార్యవర్గం జులై చివర్లో భారీ టారిఫ్‌లు, పెనాల్టీలు విధించినా.. రష్యా నుంచి చమురు దిగుమతులు బలంగానే ఉన్నాయి. కానీ, వీటిల్లో ప్రస్తుతం స్థిరత్వం కనిపిస్తోంది. ఈ ఆర్డర్లు జూన్, జులై మొదటి వారంలో పెట్టినవి" అని కెప్లెర్ పరిశోధకుడు సుమిత్ వెల్లడించారు. టారిఫ్‌ల కారణంగా చెల్లింపుల్లో సమస్యలు, షిప్‌మెంట్‌లో ఇబ్బందులు, పాలసీ మార్పులు వంటి వాటి ప్రభావం సెప్టెంబర్, అక్టోబర్‌లో కనిపిస్తాయన్నారు. ప్రస్తుతానికి చమురు దిగుమతులు తగ్గించుకోవాలని ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్గదర్శకాలు లేవన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్ అర్వీందర్ సింగ్ ఇటీవల మాట్లాడుతూ.. ట్రంప్ నిర్ణయం తర్వాత మాస్కో నుంచి చమురు కొనుగోళ్లు తగ్గించాలని ప్రభుత్వం నుంచి తమకు ఎటువంటి సూచనలు రాలేదన్నారు. ఈ క్రమంలో తాము కొనుగోళ్ల పెంపు లేదా తగ్గింపునకు ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఏప్రిల్-జూన్‌లో ఐవోసీ ప్రాసెస్ చేసే చమురులో రష్యా నుంచి వచ్చేదాని వాటా 22శాతం ఉంది. బీపీసీఎల్ మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతులను తగ్గించుకొన్నట్లు ఆ సంస్థ




ఫైనాన్స్ విభాగం డైరెక్టర్ రామకృష్ణ గుప్తా వెల్లడించారు. డిస్కౌంట్ తగ్గిన కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ మొత్తం చమురు 30-35శాతం వరకు మాస్కో నుంచి వచ్చేలా చూసుకొంటామన్నారు .ప్రపంచంలో చమురు అత్యధికంగా వాడే దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉంది. పశ్చిమ దేశాలు మాస్కోపై ఆంక్షలు విధించగానే.. న్యూదిల్లీ వెంటనే రంగంలోకి దిగింది. రష్యా నుంచి అత్యధికంగా కొనుగోలు చేయడం మొదలుపెట్టింది. యుద్ధానికి ముందు ఆ దేశ చమురు వాటా భారత్‌లో 0.2శాతమే.. కానీ, ఆ తర్వాత అది 35-40శాతానికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్ చమురుతో పోలిస్తే.. 40 డాలర్లు చౌకగా లభించేది. ఇప్పుడు ఆ డిస్కౌంట్ 1.5 డాలర్లకు మాత్రమే పరిమితమైంది. తాజా పరిణామాల నేపథ్యంలో భారత్ అమెరికా, పశ్చిమాఫ్రికా, లాటిన్ అమెరికా మార్కెట్లను కూడా ఓ ఆప్షన్‌గా పరిశీలిస్తోంది.



## టీజీఐసీ నుంచి 18 మందికి ప్రత్యేక ఐడీ కార్డులు

**హైదరాబాద్(జనంసాక్షి):**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) 18 మంది ఆవిష్కర్తలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు అందించింది. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా వీరికి ఇన్నోవేటర్ ఐడీ కార్డులను అందించారు. ఇన్నోవేటర్లు అంకుర సంస్థల ద్వారా సమాజంపై చూపిన ప్రభావాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి, టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ హాజరయ్యారు. సృజనాత్మక ఆలోచనల ద్వారా స్టార్టప్‌లను స్థాపించిన 18 మంది గ్రామీణ ఇన్నోవేటర్లను ఎంపిక చేశారు. వారి ఉమ్మడి ప్రయత్నాల ద్వారా మొత్తం రూ.20 కోట్లకు పైగా ఆదాయం సమకూరినట్లు టీజీఐసీ తెలిపింది. వారి ప్రయాణంలో టీజీఐసీ కీలక పాత్ర పోషించి, వారి కార్యకలాపాలను విస్తరించడానికి రూ.1.75 కోట్లకు పైగా నిధులు సమకూర్చింది. వీరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు అందించింది. దీన్ని సాధారణ గుర్తింపు కార్డుగా కాకుండా, రాష్ట్ర, జాతీయ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు వీరికి ప్రాధాన్యత లభిస్తుంది. అంతేకాక ఈ కార్డుల ద్వారా సంభావ్య పెట్టుబడిదారులు, సహకారులు, కస్టమర్లను పెంచుకునే అవకాశం ఉంటుంది. తద్వారా వారు తమ మార్కెట్‌ను విస్తరించుకోవచ్చు.ఈ సందర్భంగా టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ మాట్లాడుతూ.. 'ఇన్నోవేటర్లను ప్రోత్సహించడమే టీజీఐసీ లక్ష్యం. ఈ ఐడీ కార్డులు వారి సామర్థ్యంపై నమ్మకాన్ని, కొత్త అవకాశాలను పెంచుతాయి' అని చెప్పారు.

## మరో హమాస్ కీలక నేత మృతి

ఖాన్ యూనిస్ ప్రాంతంలో చేసిన దాడుల్లో హమాస్ సీనియర్ నేత ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ బలగాలు ధ్రువీకరించాయి. మూసా హమాస్ సైనిక నియంత్రణ విభాగానికి అధిపతిగా పనిచేశాడు. ఇజ్రాయెల్ దళాలు, పౌరులపై దాడుల నిర్వహణకు సంబంధించిన విషయాల్లో హమాస్ సైనికులకు శిక్షణ ఇచ్చేవాడు. హమాస్ బ్రిగేడ్ కమాండర్ మహమ్మద్‌కు సన్నిహిత అనుచరుడిగానూ కొనసాగాడని ఐడీఎఫ్ పేర్కొంది.రఫా బ్రిగేడ్‌కు సైనిక నిఘా, పరిశీలన నెట్‌వర్క్‌లకు సైతం మూసా అధిపతిగా పని చేశాడని ఐడీఎఫ్ తెలిపింది. అతడి మృతితో హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలు, సామర్థ్యాలు మరింత బలహీనపడే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై ప్రయోగించడానికి హమాస్ సిద్ధం చేసి, భద్రపరిచిన రాకెట్లు ఉన్న భవనాలను అతడి మరణానికి ముందు రోజు తమ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయని వెల్లడించింది. గాజా అంతటా ఉగ్రవాద సంస్థలకు వ్యతిరేకంగా భూ, వైమానిక దాడులు కొనసాగుతున్నాయని పేర్కొంది.యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి 61,700లపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. తమ పౌరులకు ఆహార సరఫరా, ఇతర సహాయం అందకుండా ఇజ్రాయెల్ పలు సంస్థలను అడ్డుకుంటున్నట్లు ఆరోపించింది. ప్రజలకు తగిన సహాయం అందించాల్సిందిగా అంతర్జాతీయ సంస్థలను కోరింది. ఈ ఆరోపణలను ఇజ్రాయెల్ ఖండించింది.

### ఆస్ట్రేలియాలో భారతీయుల స్వాతంత్ర్య వేడుకలు..

## రెచ్చిపోయిన ఖలిస్థానీలు



**సిడ్నీ,జనంసాక్షి:** ప్రపంచవ్యాప్తంగా భారతీయులు ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటున్నారు. ఆస్ట్రేలియాలోని కాన్సులేట్ కార్యాలయంలో కూడా వేడుకల నిర్వహణకు సిద్ధం కాగా.. అక్కడకు వచ్చిన ఖలిస్థానీయులు రెచ్చిపోయారు.మెల్‌బోర్న్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించేందుకు భారతీయులు కాన్సులేట్ వద్ద హాజరయ్యారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా.. కొందరు ఖలిస్థానీలు చొరబడ్డారు. అనంతరం తమ జెండాలు ఊపుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని.. ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ ఆలయంపై గుర్తుతెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాసిన సంగతి తెలిసిందే. ఆలయం గోడలపై హిట్లర్ చిత్రాన్ని ఉంచి, దానిపై 'గో హోమ్ బ్రౌన్..' అని రాశారు. అంతకుముందు కూడా కొందరు దుండగులు ఓ భారతీయ విద్యార్థిపై దాడి చేసి జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ భారతీయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.






# చైనాలో రోబో ఒలింపిక్స్..

### మరమనుషులకు ఏ క్రీడలంటే..?

మనుషులకేనా.. మాకూ ఉల్లాసం కావాలంటున్నాయేమో మర మనుషులు. అందుకేనేమో చైనాలో హ్యూమనాయిడ్ రోబోలకు ఒలింపిక్ క్రీడలు నిర్వహిస్తున్నారు.తొలిసారి జరుగుతున్న వరల్డ్ హ్యూమనాయిడ్ రోబో గేమ్స్ లో 16 దేశాలకు చెందిన దాదాపు 280 జట్లు పాల్గొన్నాయి. వీటిలో రోబోలు ఫుట్‌బాల్, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, టేబుల్ టెన్నిస్‌తోపాటు.. ఔషధాలను గుర్తించడం, వస్తువులను తీసుకెళ్లడం, క్లీనింగ్ సర్వీసెస్ వంటి విభాగాల్లో పాల్గొన్నాయి. బీజింగ్‌లోని ది నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఓవల్‌లో ఈ క్రీడలు ప్రారంభించారు. తొలుత స్ప్రింట్ రన్నింగ్, సాకర్, బాక్సింగ్ పోటీలు జరిగాయి. అమెరికా, జర్మనీ, బ్రెజిల్, జపాన్ వంటి దేశాల నుంచి 192 విశ్వవిద్యాలయాలు, 88 ప్రైవేటు సంస్థలు దీనిలో పాల్గొన్నాయి. చైనా నుంచి యూనిట్రీ, ఫోరియర్ సంస్థలు దీనిలో పోటీ పడుతున్నాయి. బీజింగ్ మున్సిపల్ గవర్నమెంట్ ఈ క్రీడలను నిర్వహిస్తోంది. బీజింగ్ ఆటోమేషన్, ఏఐ లక్ష్యాలను ప్రతిబింబించేలా వీటిని చేపట్టారు. చైనాలో గతేడాది ఏఐ, రోబోటిక్స్ రంగం కోసం 20 బిలియన్ డాలర్లు ఖర్చుపెట్టారు. భవిష్యత్తులో 137 బిలియన్ డాలర్లతో ఓ నిధిని ఏఐ, రోబోటిక్ స్టార్టప్‌ల కోసం ఏర్పాటు చేయాలని అక్కడి ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో డ్రాగన్ రోబోటిక్స్ ఈవెంట్లను పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. కొన్నాళ్ల క్రితమే హ్యూమనాయిడ్స్ కోసం తొలిసారి మారథాన్ రేసుకు బీజింగ్ వేదికైంది. అందులో పాల్గొన్న చాలా రోబోలు పోటీ పూర్తికాకముందే దెబ్బతిన్నాయి.

## సంక్షిప్తంగా..



### జాతీయ జెండాకు అవమానం..



- తలకిందులుగా ఎగురవేసిన అంగన్వాడీ టీచర్
- జెండా గురవేసేందుకు తడబడిన తహసీల్దార్
- జర్నలిస్టుల పట్ల దురుసగా ప్రవర్తించిన ఎంపీడీఓ

**నసురుల్లాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లాలోని నస్రుల్లాబాద్, బీర్కూర్ మండలాలలో రెండు చోట్ల జాతీయ జెండా అవమానం పాలైంది. కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని తాహసిల్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ సువర్ణ జాతీయ జెండా ఎగురవేస్తుండగా తడబడ్డారు. జాతీయ జెండా ఎగురవేస్తున్న సమయంలో ఆమె జెండాను పైకి లాగి ఎగురవేసేందుకు ప్రయత్నం చేయగా జాతీయ జెండాకు కట్టిన ముడి గట్టిగా ఉండడంతో దాన్ని మళ్ళీ కిందికి దించి పైకి లాగుతున్న క్రమంలో అది మధ్యలోనే ఆవిష్కరణ అయ్యింది. దీంతో అందరూ జాతీయ జెండాకు జరిగిన అవమానంపై ముక్కున వేలేసుకున్నారు. ఇంతలో ఫోటోలు తీసేందుకు ప్రయత్నించిన జర్నలిస్ట్ లపై ఎంపీడీఓ దురుసుగా వ్యవహారించడం తీవ్ర దుమరం లేపింది. దీంతో జర్నలిస్ట్ లు వెంటనే కార్యక్రమాన్ని బహిష్కరించి వెళ్ళిపోయారు.

**బీర్కూర్ మండలంలోని అన్నారంలో.....**

జిల్లాలోని అన్నారం గ్రామంలో సైతం జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో తప్పిదం జరిగింది. గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం ఆవరణలో అంగన్వాడీ టీచర్ పుష్ప జాతీయ జెండాను ఏకంగా తలకిందులుగా ఎగురవేయడం బాధాకరం. ఏది ఏమైనా జాతీయ జెండాను ఇలా ప్రతీ ఏటా ఎక్కడో ఒకచోట అవమాన పరుస్తూనే ఉండడం అవివేకం.

### పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం



**ముస్తాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం తెర్లమద్ది గ్రామానికి చెందిన కొమ్మెట ఎల్లం రజిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు వీరిది నిరుపేద బీద కుటుంబం భార్య భర్తలు కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తున్నారు ఇటీవల మొదటి కూతురు సాయి ప్రియ (ఝాన్సీ ) వివాహం ఈనెల 17న నిర్ణయించడంతో చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతూ దాతల సహాయం కోరుతున్న సందర్భంలో గూడెం గ్రామానికి చెందిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులకు నిరుపేద కుటుంబానికి తోసిన సహాయం చేసి ఆదుకోవాలని కొల్లూరు శంకరయ్య వారి దృష్టికి తీసుకువెళ్లగా పెద్ద మనసుతో వెంటనే స్పందించిన చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు దంపతులు నిరుపేద పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు ఈ సందర్భంగా మాధవి వెంకటేశ్వరావు దంపతులకు సాయిప్రియ,ఝాన్సీ తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు బీద కుటుంబానికి దాతలు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కోమ్మేట రాజు , చుంచు మల్లన్న,కొల్లూరు శంకరయ్య, సుంచు బాబు, కొల్లూరి నాగరాజు, ఎడ్ల వెంకటయ్య, ముక్క నరసయ్య, సుంచు మల్లేష్, పెద్దొల్ల పోచయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఆర్థిక సాయం చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జోగేల్లీ నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ చెక్కును ఎర్రోళ్ల గణేష్ కు, 25 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కర్రోళ్ల నరసయ్య లింగంపల్లి, విజయ్ ,లింగంపల్లి, తేజ ,ఎల్లం ,వెంకటి కర్రోళ్ల బాలయ్య , దేవరాజ్, నరేష్, కర్రోల నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు



# అభివృద్ధిపథంలో దూసుకెళ్తున్నాం

- గాంధీజీ సారథ్యంలో స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది
- నెహ్రూ సారథ్యంలో పేదరికం, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికాం
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** గాంధీజీ సారథ్యంలో స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, అలాగే నెహ్రూ సారథ్యంలో పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్‌లోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. అనంతరం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" శతృవుల్కెన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శతృవుల్కెన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికాం. మనం సాధించుకున్న స్వాతంత్ర్యానికి అర్థం, పరమార్థం చేకూర్చే ప్రజాస్వామ్య పాలనకు పునాదులు వేసుకున్నాం. 70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం 'సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, రైతు రుణమాఫీ,ఇందిరమ్మ రైతు భరోసా,మహాలక్ష్మి పథకం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాం. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. జిల్లాలో 9 డిసెంబర్ 2023 న ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని ఇప్పటి వరకు 4 కోట్ల 97 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. వ్యవసాయ శాఖలో జిల్లాలో 622.06 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి 79 వేల 541 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న 11 వేల 575 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది. భూభారతి ద్వారా జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి రైతుల నుండి భూ సమస్యల ధరఖాస్తులు స్వీకరించాం. వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల ఉచిత వైద్య సేవలు వినియోగించుకొనేలా ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. పౌరసరఫరాల శాఖలో గత యాసంగి (రబీ) సీజన్ 2024-25లో 328 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 10 వేల 742 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం.మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయో వృద్ధుల శాఖ ద్వారా మహిళల ఆరోగ్యం, పోషకాహార స్థితిని మెరుగుపరిచేందుకు, సామాజిక సమస్యలు పరిష్కరించేందుకు జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహిస్తున్న శుక్రవారం సభ ఏడాది పూర్తి చేసుకుని ఉత్తమ ఫలితాలను ఇస్తోంది. పరిశ్రమల శాఖలో జిల్లాల్లో 42 చిన్న తరహా పరిశ్రమలను 16 కోట్ల రూపాయల పెట్టుబడితో నెలకొల్పడం జరిగింది.రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,సూచనలు అందిస్తున్న ఎంపీలకు, శాసన మండలి సభ్యుల కు, ఎమ్మెల్యేలకు స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధి కారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



## క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ..



**కరీంనగర్ జిల్లా బ్యూరో (జనంసాక్షి)** స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అలాగే కరీంనగర్ క్లబ్ లోనూ జెండా ఎగురవేశారు. కలెక్టరేట్లో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఖాళీ చరణ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనరేట్‌లో సీపీ..



**కరీంనగర్ జిల్లా బ్యూరో(జనంసాక్షి) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిషనరేట్ క్వార్టర్స్ వద్ద పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే, కమిషనరేట్ పరిపాలనా కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డి.సి.పి. (పరిపాలన) వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. జాతీయ పతాకాలను ఎగురవేసిన అనంతరం పోలీస్ కమిషనర్, అడిషనల్ డి.సి.పి.గౌరవ వందనాలు స్వీకరించారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులు, మినిస్టీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పెంపు..
## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు




**మంథని, (జనంసాక్షి) :** సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలల పాటు పొడిగించడం పట్ల సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కరీంనగర్ లో ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. సహకార సంఘాల్లో మరో మారు రైతులకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు ఈ సందర్భంగా సంఘ పాలకవర్గ సభ్యుల తరపున ప్రత్యేకతలు కృతజ్ఞతలు తెలిపారు. సింగిల్ విండో చైర్మన్ వెంట ఐఎన్టియుసి కార్యదర్శి పేరవేన లింగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడుదుల కోటయ్య, రామ్ రాజశేఖర్, సవాయి గణేష్, ఎడ్ల శ్రావణ్, తదితరులు ఉన్నారు.

## జాతీయ జెండాను ఎగురవేసిన పోచారం




**నిజామాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి)** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాన్సువాడలోని తన నివాసం వద్ద, ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ వ్యవ సాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి జెండాను ఎగురవేశారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అశోక స్థూపాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విఠల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆటోనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు



# నిండుకుండలా.. నిజాంసాగర్

ఉమ్మడి జిల్లాల వర ప్రధాని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరు తోంది. ఇటీవల ఎగువ ప్రాంతాలలో కురిసిన వర్షానికి ప్రాజెక్టులోకి సుమారుగా16500 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుందని ప్రాజెక్టు ఏఈ ఈ శివప్రసాద్ తెలిపారు. ప్రాజెక్టు నీటిమట్టం 1405.00 అడుగులు కాగా ప్రస్తుతం1394.50 అడుగుల నీరు ఉందని తెలిపారు. శుక్రవారం సాయంత్రానికి పూర్తిస్థాయి నీటిమట్టం 17 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.503 టీఎంసీలు నిలువ ఉందని తెలిపారు.

## 'పది'లో అధిక మార్కులుసాధించిన బాలికలకు నగదు అందజేత.



**మల్లాపూర్(జనంసాక్షి):** సాతారం గ్రామంలో 10 వ తరగతిలో ఫస్ట్ మైదం సుస్మిత 5000, సెకండ్,గూడ వైష్ణవి 3000, థర్డ్ వచ్చినబొండ్ల శ్రీవల్లి 2000 వచ్చిన ఆడపిల్లలకు గంగ్ర డాక్టర్ గంగ్ర స్మిత వారి తాత గంగ్ర చంద్రశేఖర్రావు - నాయనమ్మ భూలక్ష్మి ల జ్ఞాపకార్థము పదివేల నగదు బహుమతులను గంగ్ర గజసింహారావు మమత మరియు ప్రధానోపాధ్యాయులు శ్రీహరి తాజా మాజీ సర్పంచ్ బోర్డు సుమలత రాజేష్, మాజీ ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్ మరియు వీడీసీ సభ్యులు అందజేశారు.

## 'సాన్వీ'లో ఎగిరిన మువ్వన్నెల జెండా..

### చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ జిల్లా బ్యూరో(జనంసాక్షి)** కరీంనగర్ లోని రేకుర్తి సాన్వీ జూనియర్ / డిఫెన్స్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన సాన్వీ జూనియర్ / డిఫెన్స్ అకాడమీ కళాశాల చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ద్వారా 15వ ఆగస్టు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఎర్రంశెట్టి మునిందర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్యం ఎంతోమంది మహాత్ముల త్యాగఫలమని, విద్యార్థులు దేశాభివృద్ధిలో తమ పాత్రను గుర్తించి, ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## రహదారులతోనే గ్రామాల అభివృద్ధి

### రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**రామగుండం, జనంసాక్షి:** విశాలమైన రహదారులున్నపుడే గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు దొహద పడతాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు.రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో రామగుండం ఎంపీడీఓ కార్యాలయం నుండి పెద్దంపేట లోని పిడబ్ల్యూడి రహదారి వరకు చేపడుతున్న. రహదారి విస్తరణ పనులకు ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేసి పనులు ప్రారంభించి మాట్లాడారు.రహదారి విస్తరణకోసం రూ 950.00లక్షల నిధులు రామగుండంలోని ఆర్ఓబీ రహదారి ర్యాంపు.ఇరువైపులా 4.3కిలోమీటర్ల పొడవు సర్వీసు రోడ్డు నిర్మాణ పనులను.2024.2025 ఆర్థిక సంవత్సర ప్లాన్ నిధులు రూ.2500.00లక్ష్యలు కేటాయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, రహదారి, భవనాల శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## ఊరంతా ఉద్యమంలా కదిలి..
# మద్యపానం నిర్మూలించి..

### ఆదర్శంగా నిలుస్తున్న మల్లూరు గ్రామం

**నిజాంసాగర్ ఆగస్టు 15 (జనంసాక్షి):** నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో పూర్తిగా మద్యపానం నిర్మూలించి ఆదర్శంగా నిలుస్తున్నారు. గత కొన్ని కొన్ని నెలలు గా గ్రామంలో ని బెల్ట్ షాప్ ని తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని ఉద్దేశంతో గ్రామస్తులంతా ఏకతాటిపై చర్చించి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. గ్రామంలోని కొందరు వ్యక్తులు ఉదయం నుండి మద్యపానం సేవించి రోడ్లపై అడ్డదిడ్డంగా తిరుగుతూ దారిన వెంట వెళ్లేవారికి ఇబ్బంది కలిగిస్తుండడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు.



**గ్రామస్తుల సహకారంతో..**

గ్రామ స్తుల సహకారంతో గ్రామం లో మద్యపానం నిర్మూలించడంతో అందరూ సకాలంలో పనులుచేసుకుంటూ అన్యోన్యంగా ఉంటున్నారు.

**- గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



***యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని..***

గ్రామంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉద్దేశంతో మద్యపాలన నిర్మూలన చేసాము అందరి సహకారం వల్ల ఇవి సాధ్యమైంది.

**- గ్రామస్తుడు కోటగిరి ఎల్లయ్య.**

## ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసిన దుద్దిళ్ల శ్రీను బాబు



**మంథని(జనంసాక్షి) :** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుసౌజన్యంతో, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ లో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి గారేపల్లి గ్రామంలోటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను స్వయంగా కంటి అద్దాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. "గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయడం, ముఖ్యంగా కంటి వెలుగు కోల్పోయే పరిస్థితులను నివారించడం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు, ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు.పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందం చేస్తున్న సేవలను ప్రశంసించారు. ప్రజలు మంత్రి శ్రీధర్ బాబుకి, వైద్యులకు మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో మువ్వన్నెల రెపరెపలు..


### ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..






**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం ఏరియా-1 జియం కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయిన ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్, విశిష్టఅతిథులుగా ఆర్జీ.1 సేవా అధ్యక్షురాలు డి.అనితలలిత్‌కుమార్ హాజరయి జాతి పితామహత్మగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి,జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చారు. అనంతరం ఎస్‌అండ్‌పీసీ చేపట్టిన మార్చ్‌పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వెకరించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో ఉత్పత్తి..ఉత్పాదకతా.. ఆర్జీ-1 ఏరియాలో చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాల గురించి తెలిపారు.స్వాతంత్రదినోత్సవ వెడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయిన 9మంది ఉద్యోగులను సన్మానించారు.సింగరేణి ఆర్‌జీ-1 ఉత్తమ ఉద్యోగులుగా జీడీకే.1 అండ్ 3వ గనికి చెందిన టెండాల్ సుందిళ్ల ఎల్లయ్య, సపోర్ట్‌మ్యాన్ పల్లె శ్రీకాంత్‌యాదవ్, జీడీకే.2,2ఏ గనిలో లైన్‌మ్యాన్ అన్నెపు సుధాకర్, సపోర్ట్ మ్యాన్ పంజాల రవి, జీడీకే.ఓసీపీ-5లో ఈపీ ఆపరేటర్ నామని శ్రీనివాస్,జనరల్ అసి స్టెంట్ ఎండి షబ్బీర్‌అహ్మద్, జీడీకే.11వ గనికి చెందిన ఎలక్ట్రిషియన్ మొదుంపల్లి రామస్వామి, సీడీఎల్-యల్‌హెచ్‌డీ ఆపరేటర్ జక్కుల శ్రీనివాస్, జీడీకే.సీఎస్పీకి చెందిన జనరల్ అసిస్టెంట్ బుదిమ సమ్మయ్య ఉన్నారని సింగరేణి యాజమాన్యం తెలిపింది.అంతేకాకుండా అత్యుత్తమమైన ప్రతిభ కనబరచిన జీడీకే.ఓసీపీ-5కు చెందిన ఈపీ ఆపరేటర్ రౌతు లక్ష్మినారాయణను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన ప్రధాన వేడుకలలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరాం చేతులమీదుగా బహుమతులు..సన్మానం చేశారు. జీఎం మాట్లాడుతూ భారతీయులంతా ఐక్య మత్యంగా కలసి మెలిసి ఉండాలని, కుల,మత, జాతి బేదాలు లేకుండా భారతీయులంత ఒకటే అనే సిద్ధాంతం ముందుకు సాగాలన్నారు. సింగరేణి హైస్కూల్, సెక్టార్ హార్ట్ హైస్కూల్,సెంట్‌పాల్ హైస్కూల్, ఉషోదయ, శ్రీరామ హైస్కూల్, వివేకానంద స్కూల్, జెడ్‌పీ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, జీఎం క్వాలిటీ భైద్య, సిఎంఓఏఐ నాయకులు కోల మల్లేశం,ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి,ఏరియా ఇంజనీరు పి.రమేష్, ప్రాజెక్ట్ అధికారి రమేష్,11గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్, డిజీఎం వర్క్‌షాప్ జితేందర్‌సింగ్,డిజీఎం ఫారెస్ట్ కర్ణ,ఏరియా సెక్యూరిటి అధికారి వీరారెడ్డి, సాంబశివరావు, జి.ఎల్.రాజు, ఎస్‌సి వసంత్‌కుమార్, డి.వై.పిఎం.వేణు, సినియర్ పీఓలు శ్రావణ్‌కుమార్, హనుమంతరావు, గనుల మేనేజర్లు, పిట్ సెక్రటరీలు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు ఫుట్‌బాల్ స్టార్



**న్యూఢిల్లీ ఆగస్టు 15 (జనంసాక్షి):** భారత్‌లోని క్రీడాభిమానులకు గుడ్‌న్యూస్. ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే ఇండియాకు వస్తున్నాడు. తన ఆటతో మన ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడీ లెజెండ్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్ కోసం ఈ స్టార్ ఫార్వర్డ్ మనదేశం రానున్నాడు. శుక్రవారం ఆసియా ఫుట్‌బాల్ సంఘం లీగ్ డ్రాలను ప్రకటించింది. మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్‌కు చెందిన ఎఫ్‌సీ గోవా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యం కానుంది. గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధి స్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్‌ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.

# పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులు చోరీ



తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో..

**కోల్‌కతా ఆగస్టు 15 (జనంసాక్షి):** స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరీ ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం అందజేసిన పలు అవార్డులను ఎత్తుకెళ్లారు. ఇంటి వెనక తలుపు పగలగొట్టిన దొంగలు నాలుగోసారి ఆమె ఇంట్లోకి చొరబడ్డారు. విలువైన వస్తువులతో పాటు పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులను తీసుకెళ్లిపోయారు. ఈతకొలనులో మెరిసి ఆమె సాధించిన పలు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కాజేశారు. ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కోల్‌కతాలో నివసించే బులా హుగ్లీ సమీపంలో ఉన్న హిండ్‌మోటార్‌లోని తమ పూర్వీకుల ఇంటికి తరచూ వెళ్తుంటుంది. అయితే.. శుక్రవారం ఆమెకు చెందిన ఇంట్లో దొంగతనం జరిగిందని సోదరుడు డొలాన్ చౌదరీ ఆమెకు చెప్పాడు. ఇప్పటికే మూడుసార్లు చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాం. కొన్నిరోజులు ఇంటి సమీపంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వాళ్లు పట్టించుకోలేదు. తాజాగా మరోమారు దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసుల వైఫల్యంతోనే దొంగలు రెచ్చిపోతున్నారు అని డొలాన్, బులా ఆరోపించారు. దొంగతనం తెలియగానే నేనార్త్ ఉత్తరపర పోలీసులు బులా ఇంటికి చేరుకున్నారు.

స్విమ్మర్‌గా ఎన్నో రికార్డులు నెలకొల్పిన బులా 1970లో హుగ్లీలో జన్మించింది. చిన్న వయసు నుంచే ఈతపై ఆసక్తి పెంచుకున్న ఆమె తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఆరు గోల్డ్ మెడల్స్ సాధించి అందర్నీ ఆశ్చర్య పరిచింది. పన్నెండేళ్లు వచ్చే సరికి సీనియర్ లెవల్ పోటీలకు అర్హత సాధించింది బులా. ఈత కొలనులో చేప పిల్లలా దూసుకెళ్లే ఆమె 1982 కామన్‌వెల్త్ పోటీల్లో రీలే టీమ్‌కు ఎంపికైంది. 2005లో ఐదు ఖండాల్లోని సముద్రాల్లో ఈదిన బులా అరుదైన రికార్డు నెలకొల్పింది. ఆమె ప్రతిభకు పట్టం కడుతూ భారత ప్రభుత్వం అర్జున అవార్డు, పద్మ శ్రీతో పాటు రాష్ట్రపతి పురస్కారాన్ని అందజేసింది.

# ఒలింపిక్స్‌లో కష్టమే కానీ.. : స్టీవ్ స్మిత్



**లాస్‌ఏంజెలెస్ ఆగస్టు 15 (జనంసాక్షి):** లాస్‌ఏంజెలెస్ ఒలిం పిక్స్ 2028 లో పాల్గొనే ఆస్ట్రేలియా టీ20 జట్టులో తాను చోటు దక్కించుకోవడం చాలా కష్టమని స్టీవ్ స్మిత్ అంటున్నాడు. కానీ, ప్రయత్నిస్తానని పేర్కొన్నాడు. దాదాపు 128 సంవత్సరాల తర్వాత తిరిగి ఒలింపిక్స్‌లో క్రికెట్ స్థానం సంపాదించు కోనుంది. ఒలింపిక్స్‌లో చివరిసారి 1900లో క్రికెట్ మ్యాచ్ జరిగింది. గ్రేట్ బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే అప్పుడు పోటీ పడ్డాయి. తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు లాస్‌ఏంజెలెస్ వేదికగా టీ20 ఫార్మాట్లో క్రికెట్ పోటీలు జరగ నున్నాయి. ఆ సమయానికి స్మిత్ వయసు 39 సంవత్సరాలకు చేరుకుంటుంది. '2028 ఒలింపిక్స్ జట్టులో నాకు స్థానం సంపాదించుకోవాలనుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియన్ టీ20 జట్టు అద్భుతంగా ఆడుతోంది. ఈ నేపథ్యంలో నాకు స్థానం దక్కడం అంత తేలిక కాదు. అయినా నేను ప్రయత్నిస్తూనే ఉంటా. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు' అని స్మిత్ అన్నాడు. ఈ సందర్భంగా స్మిత్ తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసు కున్నాడు. 'నేను పిల్లాడిగా ఉన్నప్పటి నుంచి చాలా ఒలింపిక్స్ చూశాను. ఆస్ట్రేలియన్ అథ్లెట్లు పోటీ పడుతుంటే వీక్షించడం నాకు బాగా నచ్చేది. క్రికెట్ కూడా ఒలింపిక్స్లో భాగం కానుందని తెలిసి.. నేను చాలా ఆనందించాను' అని అతడు వివరిం చాడు. అలాగే వరల్డ్ కప్, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్స్, యాషెస్ సిరీస్లో తన ప్రాతినిధ్యం గురించి స్టీవ్ స్మిత్ మాట్లాడా డు. 'నేను చాలా వరల్డ్ కప్లు ఆడాను. అలాగే యాషెస్, బోర్డర్ గావస్కర్ ట్రోఫీల్లో పాల్గొన్నా. ప్రపంచ యవనికపై దేశం తరపున ఆడటం బాగుంటుంది. ఒలింపిక్స్ అనేది మరో అవకాశం. దానిలో భాగం కావాలని నాకూ ఉంది. అయినా దానికి ఇంకా చాలా సమయం ఉంది. ఏం జరుగుతుందో చూద్దాం' అని స్మిత్ అన్నాడు.

# శ్లోక స్కూల్‌లో గాంధీ విగ్రహాల ప్రదర్శన



**అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు 15 (జనంసాక్షి):** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడలోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో 1500 ప్రత్యేక గాంధీ విగ్రహాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్నా రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన గాంధీ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ తరం పిల్లల్లో ప్రేరణ కలగాలి అనే ఉద్దేశంతో గాంధీ విగ్రహాల ప్రదర్శన చేసినట్లు తెలిపారు. ఒకే స్కూల్ లో 1500 గాంధీ విగ్రహాలు ప్రదర్శించినందుకు వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్ స్కూల్ నిర్వాహకులకు ప్రత్యేక మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్లోక స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# టీ20 జట్టులో గిల్‌కు చోటులేనట్లేనా?



ప్రతిష్ఠాత్మక ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్లు టీ20 ఫార్మాట్లో నిర్వహించనున్నారు. అఫ్ఘానిస్థాన్, హాంకాంగ్ పోరుతో ఈ ట్రోఫీ ప్రారంభం కానుంది. టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఈ నేపథ్యంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో జట్టును ప్రకటించే అవకాశముంది. అయితే ఇందులో శుభ్మన్ గిలుకు చోటు దక్కకపోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.

**మొగ్గు చూపని సెలెక్టర్లు:** ఇంగ్లాండ్ సిరీస్లోలో గిల్ అద్భుతంగా రాణించినప్పటికీ.. ఆసియాకప్లో మాత్రం అతడికి ఆడే అవకాశం దక్కకపో వచ్చని సమాచారం. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో రాణిస్తున్న టీమ్ ఇండియా టీ20 జటులో పెద్దగా ప్రయో గాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదని సమాచారం. టీ20 ఫార్మాట్లో సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఓపెనర్లుగా కుదురుకున్నారు. వీరి జోడీ చక్కగా రాణిస్తోంది. దీంతో సెలెక్టర్లు ఓపెనర్లను మార్చే సాహసం చేయడానికి పూనుకోవడం లేదని తెలుస్తోంది. మిడి లార్డర్లోనూ తీవ్రమైన పోటీ ఉంది. దీంతో శుభ్మన్ గిల్‌కు టీ20 జట్టులో స్థానం లభించే అవకాశం కనిపించడం లేదు.

**ఆ ముగ్గురికీ అంతే:** అలాగే యశస్వి జైస్వాల్ కూడా మొండి చెయ్యి ఎదురయ్యే అవకాశాలున్నాయి. రెడ్ బాల్ క్రికెట్ మీద దృష్టి పెట్టమని అతడికి సెలెక్టర్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు ఈ సారి టీ20 టీమ్లో స్థానం దక్కకపో వచ్చు. ఏది ఏమైనా మరి కొన్ని రోజులు ఆగితే కానీ.. ఆసి యాకప్లో పాల్గొనబోయే భారత జట్టు విషయంలో స్పష్టత వచ్చే అవకాశం లేదు.

# విరాట్ కోహ్లి దూకుడుగా ఉంటేనే రాణిస్తాడు : శ్రీశాంత్



టీమ్ ఇండియా మాజీ పేసర్ శ్రీశాంత్ .. విరాట్ కోహ్లి దూకుడును కొనియాడాడు. అతడి విజయానికి ఇది కూడా ఒక కారణమని విశ్లేషించాడు. కోహ్లి అలా ఉంటేనే రాణిస్తాడని వివరించాడు. 'కొందరు విరాట్ కోహ్లిది దూకుడు స్వభావం అంటుంటారు. కానీ, నేను దాన్ని క్రికెట్పై అతడికున్న అంకితభావం అని పిలుస్తాను. నిజానికి అతడు దూకుడుగా లేడు. కోహ్లి క్రికెట్లో నిమ గ్నమై ఉన్నాడు. ఒక వేళ అతడు తన దూకుడు తగ్గించుకుంటే సహజత్వాన్ని కోల్పోతాడు. కోహ్లిది అహంకారం కాదు.. ఆటపై ఉన్న ప్రేమ అని శ్రీశాంత్ ఓ యూట్యూబ్ ఛానల్ అన్నాడు. విరాట్ కోహ్లి టీ20, టెస్ట్ ఫార్మాట్కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే క్రికెట్లో మాత్రమే కొనసాగుతున్నాడు. అతడు చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్లో జరిగిన మ్యాచ్లో కనిపించాడు. విరాట్ వన్డే భవిష్యత్తు మీద కూడా అనిశ్చితి నెలకొంది. త్వరలో ఆస్ట్రేలియాతో జరగనున్న వన్డే సిరీసే అతడికి ఆఖరిది కానుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అభిమానులు మాత్రం.. 2027 వరల్డ్ కప్ వరకు ఆడాలని కోరుకుంటున్నారు. ఇప్పటి వరకు 123 టెస్ట్ మ్యాచ్లు ఆడిన కోహ్లి.. 9,230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలున్నా యి. 254లి.. టెస్టు ల్లో అతడి అత్యధిక స్కోర్. అలాగే 125 టీ20 మ్యాచ్లో 4,188 రన్స్ సాధిం చాడు. ఇందులో ఒక శతకం, 38 అర్ధ శతకా లున్నాయి. 122లి అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. 302 వన్డేల్లో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన కోహ్లి.. 14181 పరుగులు చేశాడు. ఇందులో 51 శతకాలు, 74 అర్ధ శతకాలున్నాయి. 183.. ఇప్పటి వరకు వన్డేల్లో అతడి అత్యధిక స్కోర్.

# ఆ హ్యాట్రిక్ గురించి ఎక్కువగా మాట్లాడను : ఇర్ఫాన్ పఠాన్

మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ 2006లో కరాచీలో పాకిస్థాన్తో జరిగిన మ్యాచ్లో మొదటి ఓవర్లోనే హ్యాట్రిక్ సాధించాడు. అప్పట్లో ఈ ఫీట్ సంచలనంగా నిలిచింది. క్రికెట్ అభిమానులు ఇప్పటికీ ఆ ప్రదర్శన గురించి మాట్లాడుకుంటారు. అయితే తన కెరీర్లో లో తాను మరిచిపోలేని ఘటన మాత్రం అది కాదని ఇర్ఫాన్ వివరించాడు.. అద్భుతంగా స్వింగైన బంతులతో తాను సల్మాన్ బట్, యూనస్ ఖాన్, మహ్మద్ యూసుఫ్ను ఔట్ చేయడం అభిమానులను విస్మయానికి గురి చేసి ఉంటుందని, అతడు విశ్లేషించాడు. టీమిండియా విజయం సాధించిన ఇతర మ్యాచుల్లో.. తాను చేసిన ప్రదర్శనలే తనకు ఎక్కువ ఆనందాన్ని ఇచ్చాయని అతడు వివరించాడు. 'పాకిస్థాన్ మీద సాధించిన ఆ హ్యాట్రిక్ నా ఫేవరెట్ కాదు. అందుకే నేను దాని గురించి మరీ ఎక్కువగా మాట్లాడను. దానికి బదులుగా నేను 2007లో జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్ గురించి చాలా ఆనందంగా చెబుతాను. 'గెలిచిన మ్యాచ్లో మన ప్రదర్శన అద్భుతంగా ఉంటే దాని గురించి మాట్లాడటానికి ఆనందంగా ఉంటుంది. అందుకే అవి అభిమానులకు అంతగా నచ్చి ఉంటాయి అని పఠాన్ అన్నాడు.

# ఆర్టీసీ సేవామూర్తులకు సన్మానం



**హైదరాబాద్, ఆగస్టు 15 (జనంసాక్షి):** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూనే సమాజ సేవ చేస్తున్న నలుగురు ఉద్యోగులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం శుక్రవారం ఘనంగా సన్మానించింది. ఖమ్మం డిపో కండక్టర్ ఏ.అనిత, కరీంనగర్ జోనల్ వర్క్ షాప్ స్టోర్ అటెండెంట్ పి.సత్యనారాయణ, బస్ భవన్‌లో డిప్యూటీ సూపరింటెడెంట్ బి.రాములు, కంటోన్మెంట్ డిపో డ్రైవర్ ఎం.రాములును ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ సత్కరించి.. వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరిగింది. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను స్మరించుకున్నారు.

# వసతి గృహాలలో ఆరోగ్యం, పరిశుభ్రతే లక్ష్యం

- తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి షఫియుల్లా
- ఆరోగ్య పర్యవేక్షణ కమాండ్ సెంటర్ ప్రారంభం




**హైదరాబాద్ ఆగస్టు 15 (జనంసాక్షి):** వసతి గృహాలలో సమగ్ర ఆరోగ్యం, పరిశుభ్రతే తమ లక్ష్యమని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి బీ షఫియుల్లా తెలిపారు. వసతి గృహాలలో విద్యార్థులకు సమగ్ర ఆరోగ్యం, పరిశుభ్రతే ధ్యేయంగా హైదరాబాద్లోని నాంపల్లిలో ఉన్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో సమగ్ర ఆరోగ్య పర్యవేక్షణ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ను షఫియుల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆరోగ్యం, పరిశుభ్రత సమస్యలను పూర్తిగా తొలగించడం తమ లక్ష్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యం, ఆహార భద్రత, అత్యవసర వైద్యం అన్నింటికీ సమ ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించనున్నామని తెలిపారు. 205 పాఠశాలలు, నిర్వాహకులు, వైద్యులు, కౌన్సిలర్లు అందరికీ నిరంతర అనుసంధానం కలిగిన ఆరోగ్య పర్యవేక్షణ మొబైల్ యాప్ కూడా ఈ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ యాప్ ద్వారా అన్ని విద్యా సంస్థలు, విద్యార్థుల ఆరోగ్య స్థితిపై సమాచారం ప్రధాన కార్యాలయానికి చేరుతుందన్నారు. అర్హత కలిగిన ఆహార నిపుణులు అన్ని పాఠశాలల్లో పర్యవేక్షణ నిర్వహిస్తారని పేర్కొన్నారు. వంటశాల సిబ్బంది, వార్డెన్లకు ఆహార భద్రతా పద్ధతులపై శిక్షణ ఇస్తారన్నారు. వాళ్ల సామర్థ్యాన్ని పెంచేందుకు మార్గదర్శకత్వం వహించి ప్రగతిని సమీక్షిస్తారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం వైద్యులు, పారా మెడికల్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం, ప్రత్యేక అంబులెన్స్ను కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో సిద్ధంగా ఉంచుతామని పేర్కొన్నారు. సమగ్ర ఆరోగ్య కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో ప్రత్యేక హెల్ప్లైన్ ఉంటుంది. 24 గంటల ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ, మానసిక ఆరోగ్యం, ఆహార భద్రత, పరిశుభ్రత, అత్యవసర పరిస్థితులలో స్పందించే ప్రత్యేక బృందాలు ఉంటాయి. ఇందులో అర్హత కలిగిన ఎంబీబీఎస్ వైద్యులు, శిక్షణ పొందిన టెలి కౌన్సిలర్లు, నర్సులు, ఆహార పరిశుభ్రత నిపుణులు, క్లినికల్ సైకాలజిస్టులు, పారా మెడికల్ సిబ్బంది, ఫార్మసీ, 24 గంటలు అందుబాటులో ఉండే అంబులెన్స్ సౌకర్యం కూడా కలదు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్‌హెచ్‌ఎఫ్)కు ప్రజారోగ్య వ్యవస్థలలో విశేష అనుభవం ఉంది. ఈ కమాండ్ సెంటర్ కార్యకలాపాలు నిర్వహించడానికి భాగస్వామిగా ఎంపికైంది. డాక్టర్ ఎం లావణ్య సీనియర్ క్లినికల్ సైకాలజిస్ట్, మానసిక ఆరోగ్య విభాగానికి నాయకత్వం వహించనున్నారు. అన్ని పాఠశాలలలో స్వచ్ఛంద కౌన్సిలర్ల శిక్షణ, సహాయాన్ని సమన్వయం చేయనున్నారు. డాక్టర్ బీ చిత్ర ప్రజారోగ్య నిపుణురాలు, ఈమె విద్యా సంస్థలలో ఆరోగ్యం, పరిశుభ్రతపై ఉత్తమ పద్ధతులు, ప్రమాణాలు పాటించడానికి మార్గదర్శకత్వం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫహీం ఖురేషీ, ముజ్తబా హసన్ అస్కారీ తదితరులు పాల్గొన్నారు.

# సహజవనరుల పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి

- స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కమిషనర్ దిశానిర్దేశం
- హైడ్రా కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవం




**హైదరాబాద్, ఆగస్టు 15( జనంసాక్షి):** సహజవనరుల పరిరక్షణ అందరి లక్ష్యం కావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. అప్పుడే మెరుగైన జీవనాన్ని కొనసాగించగలమన్నారు. ఆ దిశగా హైడ్రా పని చేయాలన్నారు. శుక్రవారం హైడ్రా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ప్రసంగించారు. భారత రాజ్యాంగంలో విధులు స్పష్టంగా పేర్కొనడం జరిగిందని.. తదనుగుణంగానే హైడ్రా పని చేస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(జి)లో సహజవనరుల పరిరక్షణ అంశం ఉందని.. ఆ ప్రకారమే నగరంలో గొలుసుకట్టు చెరువుల పరిరక్షణకోసం హైడ్రా పని చేస్తోందన్నారు. జీవించే హక్కుతో పాటు.. వ్యక్తిగత స్వేచ్ఛను ఆర్టికల్ 21 సూచిస్తోందని.. ఇందుకోసం హైడ్రాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మనం ఎప్పుడూ పేదలు, బలహీనుల పక్షపాతిగా ఉంటూ... కబ్జాదారులు, బలవంతుల నుంచి వారిని కాపాడాలన్నారు. చట్టాలను ఎప్పుడూ అక్షరాలుగా చూడొద్దని.. అందులో స్ఫూర్తిని గ్రహించి హైడ్రా సిబ్బంది పని చేయాలని సూచించారు. హైడ్రా ఏర్పాటై ఏడాది పూర్తి చేసుకున్నాం. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూనే.. ప్రజలకు మరింత చేరువవ్వాలన్నారు. హైడ్రాను ప్రజలంతా ఓన్ చేసుకునే విధంగా మన పనితీరుండాలని హైడ్రా కమిషనర్ఏవీ రంగనాథ్ ఆకాంక్షించారు.

# విద్వేషాలను ఐక్యంగా తిప్పికొట్టాలి



**ఖమ్మం, ఆగస్టు 15 (జనంసాక్షి):** మదర్స్ సే ఇస్లామియా దారుల్ ఉలుమ్‌లో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని , శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహిం చారు. మదర్స హెచ్ఎం మౌలానా ఆరిఫ్ ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రానికి హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కులు అనే తేడా లేకుండా దేశ ప్రజలు తమ ప్రాణాలను అర్పించారని తెలిపారు. మొదటి నుండి ఈ దేశం సెక్యులర్‌గా ఉంటూ వస్తుందని , భవిష్యత్తులో కూడా అలాగే వర్ధిల్లుతుందని అన్నారు. ప్రస్తుతం కొందరు మతోన్మా దులు హిందూ ముస్లిం పేరుతో విద్వేషాలను రగిలిస్తున్నారని , దీనిని తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. మదర్సా విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించగా కార్యక్రమంలో హాఫిజ్ సయ్యద్ సలీం, ముఫ్తీ మహబూబ్ ఆరిఫ్, మౌలానా జావిద్, ముఫ్తీ రిజ్వాన్ , మౌలానా అబ్దుల్ రహీం, అబ్దుల్ రెహ మాన్, హాఫిజ్ నజీర్, మునీర్, షరీఫ్, మౌలానా అబ్దుల్ కరీం, మౌలానా అబ్దుల్ హకీమ్, పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు జిహెచ్ఎంసీ శిక్షణ, ఉపాధి

- వ్యాపార కార్యాలపాలు ప్రారంభించేందుకుగానూ

**155 మందికి 1 కోటి 50 లక్షలు రుణంగా మంజూరు**



**హైదరాబాద్, ఆగస్టు 15 (జనంసాక్షి):** మానవ త్వం అనే ఉద్యానవనంలో కొన్ని పువ్వులు ప్రకాశవంతంగా వికసిస్తే, మరికొన్ని నిరాదరణ నీడల్లో రాలిపోతుంటాయి. ట్రాన్స్ జెండర్ ల సముదాయం ఇంతకాలం అలాంటి మరుగున పడిపోయిన పువ్వుల్లో భాగం. ఈ స్వాతంత్ర్య దినోత్సవం నాడు, జిహెచ్ఎంసి వారికి నూతన ఆశకిరణం చూపించింది. చందా నగర్ లైట్ హౌస్ కమ్యూనిటీస్ నైపుణ్యాల కేంద్రంలో 15 రోజుల ఉచిత గ్రాఫిక్ డిజైన్ శిక్షణతో నలుగురు ట్రాన్స్ జెండర్ లు మధురాజ్, ఇమ్రాన్ ఖాన్, నవీనా, వరుణ్ తేజ్ లు తమ కాళ్ల మీద నిలబడే మార్గం అందుకున్నారు. వీరిలో స్త్రీ నుండి పురుషుడిగా, పురుషుడి నుండి స్త్రీగా మారిన వ్యక్తులు ఉన్నారు. గ్రాఫిక్స్ డిజైన్ రంగంలో ట్రాన్స్ జెండర్ ల నైపుణ్యాలు క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించి.. రెడ్ టివి ఛానల్ యాజమాన్యం వారిని ఆత్మీయంగా ఆహ్వానించి, నెలకు 12,000 స్టైఫండ్ ఇచ్చేందుకు ముందుకు వచ్చింది. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం వేళ జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వేదికగా మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ట్రాన్స్ జెండర్లకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేశారు. వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా స్వయం ఉపాధి కింద 155 మంది ట్రాన్స్ జెండర్ లకు ఒక కోటి 55 లక్షల రూపాయల రుణంగా అధికారులు పంపిణీ చేశారు. జిహెచ్ఎంసి తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ సామాజిక సమానత్వానికి నాంది పలికింది. "ఈ ఉద్యోగం మాకు కేవలం ఒక ఉపాధి మాత్రమే కాదు. ఇది సమాజంలో గౌరవంతో కూడిన స్వాతంత్ర్యం, స్వావలంబనకు మార్గం. మేయర్, కమిషనర్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు" అంటూ మధురాజ్, ఇమ్రాన్ ఖాన్, నవీనా, వరుణ్ తేజ్ తమ హృదయ స్పందనలు తెలిపారు. సమాన హక్కులు, గౌరవం అందని ప్రస్తుత సమాజంలో వీరంటే తీవ్ర వివక్ష ఉంది. అలాంటి సమయంలో ట్రాన్స్ జెండర్‌లకు అండగా నిలుస్తూ సమాజంలో వారిపై ఉన్న అభిప్రాయాన్ని తొలగించేందుకు వివక్ష లేని సమాజ నిర్మాణం భిక్ష కాదు - సామాజిక హక్కు. ఉపకారం కాదు - మార్పు అంటున్న. జిహెచ్ఎంసి మాటలు అక్షర సత్యం. "ఇప్పటికైన ట్రాన్స్ జెండర్ లపై ఉన్న వివక్షల్ని విడిచిపెట్టి, అవకాశాల్ని సమాజం అందించాలి". ప్రతీ పువ్వుకి సూర్యకాంతి హక్కే కదా..!

# ప్రోత్సాహం లేకనే దేశం క్రీడల్లో వెనుకంజ

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆవేదన
- అమీన్‌పూర్లో సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభం



**అమీన్ పూర్ (జనంసాక్షి):** క్రీడలలో మన దేశం బాగా వెనుకబడి ఉందని, ఒలింపిక్స్, అంతర్జాతీయ పోటీలలో పెద్ద గ పతకాలు రావడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం కంటే చిన్నగా, జనాభా తక్కువగా ఉన్న దేశాలు కూడా గొప్పగా పతకాలు సాధిస్తున్నాయన్నారు. క్రీడలు, క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సాహం లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో పంద్రాగస్టు సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్నూరుకాపు ప్రముఖులు గాలి అనిల్,తూడి ప్రవీణ్ లతో కలిసి ఎంపీ రవిచంద్ర బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. అమీన్ పూర్ సత్య స్పోర్ట్స్ సెంటరులో నెలకొన్న స్కైలైన్ అకాడమీలో (రంకిరెడ్డి విశ్వనాథం క్రీడా ప్రాంగణంలో) రవిచంద్ర, అనిల్, ప్రవీణ్ తదితర ప్రముఖులు బాడ్మింటన్ ఆడి రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 55 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి,అందులో క్రీడలకు కేవలం 2161 కోట్లు మాత్రమే కేటాయించడం, తెలంగాణకు 17 కోట్లు ఇవ్వడాన్ని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అంతగా ప్రాధాన్యతని వ్వడంలేదని చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదని నాలుగు రోజుల కిందటే రాజ్యసభలో తాను చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు క్రీడలకు బాగా ప్రాధాన్యతనిచ్చారని, క్రీడాకారులను ప్రోత్సహించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారులు గోపీచంద్, గుత్తాజ్వాల, పీ.వీ.సింధు బాడ్మింటన్ అకాడమీలు నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు. సిరాజుద్దీన్, నిఖత్ జరీన్, సాధుల మేఘన, ఆకుల శ్రీజ, సాత్విక్ తదితరులు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభాపాటాలు చాటి చెబుతూ పతకాలు సాధిస్తున్నారని, సానియా మీర్జా, సైనా నెహ్వాల్ పలు మెడల్స్ సాధించారని ఎంపీ వద్దిరాజు వివరించారు. తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు మరింత కీర్తి తీసుకు వచ్చిందని, జాతీయ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన వెంకట నారాయణ మా గ్రామానికి చెందిన వారేనని ఆయన చెప్పారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందన్నారు. చదువుతో పాటుగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులు, యువతకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేస్తూ, తాము ఎంచుకున్న క్రీడను ప్రతినిత్యం సాధన చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ పోటీలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ప్రముఖులను రవిచంద్ర, అనిల్, ప్రవీణ్ అభినందించారు. కాపులు, మున్నూరుకాపులు అవసరమైన ప్రతి సందర్భంలో తమ ఐకమత్యాన్ని చాటి చెబుతుండాలని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టోర్నమెంట్స్ నిర్వాహకులు సత్యనారాయణ, విష్ణుమూర్తి, సత్తి అప్పారావు తదితరులు ఎంపీ రవిచంద్ర,మున్నూరుకాపు ప్రముఖులు అనిల్, ప్రవీణ్‌లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఆ తర్వాత అనిల్, ప్రవీణ్, సత్యనారాయణలను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించారు. పుట్టినరోజు సం దర్భంగా స్థానిక నాయకుడు ఏక్బాల్ భాషాకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెబుతూ శాలువాతో సన్మానించారు.



# తెలంగాణలో ఘనంగా పంద్రాగస్ట్ వేడుకలు

- రాజ్‌భవన్‌లో జెండా ఎగరేసిన గవర్నర్

హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) : తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి. జిల్లా కేంద్రాల్లో మంత్రులు జెండా ఎగురేసి ప్రభుత్వ ప్రాధాన్యాలను వివరించారు. హైకోర్టులో చీఫ్ జస్టిస్ జెండా ఎగురేశారు. ఈకార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయమూర్తులు హాజరయ్యారు.



## ఎర్రకోట వద్ద స్వాతంత్య్ర వేడుకలకు

# దూరంగా రాహుల్, ఖర్గే



న్యూఢిల్లీ, ఆగస్ట్15 (జనంసాక్షి) : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై భారత జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. అయితే, కాంగ్రెస్ కీలక నేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గేలు మాత్రం ఎర్రకోట వేడుకలకు దూరంగా ఉన్నారు. వీరు ఎర్రకోటలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనకపోవటంపై పలు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. సీటింగ్ సదుపాయాలు సరిగా ఉండవన్న కారణంతోటే ఈ ఇద్దరూ ఎర్రకోటకు వెళ్లలేదని తెలుస్తోంది. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా.. ఈ సంవత్సరం ఎర్రకోటకు వెళ్లటం మానుకున్నారని సమాచారం. అయితే, రాహుల్, ఖర్గేలు ఎర్రకోటకు ఎందుకు వెళ్లలేదన్నా దానిపై కాంగ్రెస్ పార్టీనుంచి ఎటువంటి అధికారిక ప్రకటన లేదు. ఇక, ఈ ఇద్దరు సోషల్ మీడియా వేదికగా దేశ ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాహుల్ తన పోస్టులో.. 'ఈ స్వేచ్ఛ మన స్వాతంత్య్ర సమర యోధుల త్యాగాల ఫలితం. ఇది స్వాతంత్య్రం మాత్రమే కాదు.. నిజాయితీ, సమానత అనే పునాదిపై న్యాయం నిలిచేలా.. అద్భుతమైన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం కూడా. ప్రతీ హృదయం గౌరవంతో, సోదరభావంతో నిండి ఉండాలి. ఈ అమూల్యమైన వారసత్వ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యం. జై హింద్, జై భారత్' అని పేర్కొన్నారు. ఖర్గే తన పోస్టులో.. 'మన ప్రజాస్వామ్యం ప్రతిష్టాత్మకంగా భావించే స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వ విలువలకు మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి స్వాతంత్య్ర దినోత్సవం ఒక పవిత్ర సందర్భం' అని రాసుకొచ్చారు.

# నాగాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి



చెన్నై, ఆగస్ట్15 (జనంసాక్షి) : నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ కన్నుమూశారు. శుక్రవారం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తన 80వ ఏట మృతి చెందారు. ఇటీవలే ఆగస్టు 8న చెన్నైలోని తన ఇంట్లో కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. గణేషన్ తమిళనాడు బీజేపీకి చెందిన సీనియర్ నేత. ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం కూడా ఉంది ఆయనకు. 2023 ఫిబ్రవరి 19 నుంచి నాగాలాండ్ గవర్నర్ గా పనిచేస్తున్నారు. నాగాలాండ్ కు పనిచేసిన వారిలో ఆయన 19వ గవర్నర్. అంతకు ముందు ఆయన మణిపూర్ కు 17వ గవర్నర్ గా కూడా పనిచేశారు. 2021 ఆగస్టు 27 నుంచి 2023 ఆగస్టు 19 మధ్య కాలంలో మణిపూర్ గవర్నర్ గా పనిచేశారు. అదే విధంగా 2022 జులై 18 నుంచి 2022 నంబర్ 17 మధ్య కాలంలో వెస్ట్ బెంగాల్ గవర్నర్ గా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. గవర్నర్ పదవులు చేపట్టక ముందు ఆయన రాజ్య సభ సభ్యునిగా పనిచేశారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగారు. గణేషన్ 1945 ఫిబ్రవరి 16న బ్రాహ్మణ కుటు-ంబంలో ఇలక్కుమిరకవన్, అలమేలు దంపతులకు జన్మించారు.



## దొంగ ఓట్లపై రాహుల్ రాజీలేని పోరాటం

- గాంధీభవన్‌లో జెండా ఆవిష్కరణలో మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) : దొంగ ఓట్లపై రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సింగిల్ బెడ్ రూం ఉన్న ఇంట్లో 45 మంది ఓటర్లా? అని విస్మయం వ్యక్తం చేశారు. ఓట్ల దొంగతనం జరిగిందని తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని ఆయన తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం గాంధీ భవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను పథకం ప్రకారం తొలగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందన్నారు. మహారాష్ట్ర పార్లమెంటు- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయిందో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. పేదలకు సన్న బియ్యం ఇవ్వడం చారిత్రాత్మకమైన నిర్ణయం అని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, దీంతో వారి కళ్ళలో కనిపిస్తున్న ఆనందం చూస్తే ఇందిరమ్మ పాలన గుర్తు వస్తున్నదని ఆయన తెలిపారు. కులగణన చేసి బిసి బిల్లు తీసుకుని రావడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టమైందన్నారు.

# హామీల అమలుతో పాటు సంక్షేమం

**ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలసాయం**

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ**

**సిద్దిపేటలో జెండా ఆవిష్కరన సభలో పొన్నం**



సిద్దిపేట, ఆగస్ట్15 (జనంసాక్షి) : ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం మంత్రి పొన్నం స్వీకరించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని కొత్త కుటుంబ సభ్యులు పేర్ల మార్పులు చేర్పులు కూడా చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు చొప్పున 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరుతుందన్నారు. ఆర్టీసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని ప్రకటించారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించామని, రైతు రుణమాఫీ పూర్తి చేశామని, రాజీవ్ ఆరోగ్యశ్రీని 5 నుంచి 10 లక్షాలకు పెంచుకున్నామని, అదనపు చికిత్సలు యాడ్ చేశామని, ధనవంతులకి పరిమితమైన సన్న బియ్యం ప్రతి ఒక్కరికి 6 కిలోల చెప్పిన దేశంలో తెలంగాణ మాత్రమే అందిస్తుందని కొనియాడారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నామని, సన్నవడ్లకు 500 బోనస్ మద్దతు ధర కల్పిస్తున్నామని, ఈ నెలలో ఇదే జిల్లాలో ఉన్న నర్మేట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించుకుంటున్నామని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందాలని పొన్నం సూచించారు. చెరువుల్లో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారన్నారు. జిల్లాను రోడ్లు, మౌలిక వసతులు అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుంచుతామని, వైద్య శాఖ తరుపున పల్లె దవాఖానలు, బస్తీ దవాఖానలు ద్వారా చికిత్స అందిస్తున్నామని, హుస్నాబాద్ లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ నిన్ననే తరగతులు ప్రారంభం చేసుకున్నామని, ఎఐ ద్వారా మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధన జరుగుతుందని పొన్నం వివరించారు. త్వరలో హుస్నాబాద్ కేంద్రంగా కబడ్డీ అకాడమీ తీసుకొస్తున్నామని, గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచుకోవడంతో పాటు- నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, మహిళా, శిశు సంక్షేమ శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సఖి కేంద్రాలు, చేనేత, జౌళి కేంద్రాలు చేనేతలకు ప్రభుత్వం అండగా ఉంటూ చేనేత వస్త్రాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని, పట్టణ పేదరిక నిర్మూలన ద్వారా సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, దుబ్బాక మండట కేంద్రాలలో ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత, 5 లక్షల తాటి మొక్కలు పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల్లో ఎవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేయడంతో పాటు- ఎవరైనా మత్తు బానిస అవుతుంటే 1908 కి కాల్ చేయాలని పొన్నం సూచించారు. తెలంగాణ అన్ని రంగాల్లో ముందుండాలనే సంకల్పంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. తెలంగాణ భవిష్యత్ బాగుండాలంటే ప్రతి తెలంగాణ బిడ్డ ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి, పోలీస్ కమిషనర్ అనురాధ, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పంద్రాగస్ట్ రోజున అవే అబద్ధాలు

**ప్రజలను మభ్యపెట్టడం బాబుకు తెలిసిన విద్య**

**వైఎస్సార్‌సిపై అనవసర విమర్శలు**

**సూపర్ సిక్స్..సూపర్ హిట్ అంటూ పొగడ్తలు**

**చంద్రబాబు తీరుపై మండిపడ్డ అంబటిరాంబాబు**



అమరావతి, ఆగస్ట్15 (జనంసాక్షి) : స్వాతంత్య్ర దినోత్సవం నాడు కూడా చంద్రబాబు తనకు అలవాటైనా అబద్ధాలనే ప్రజల ముందు మాట్లాడారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్.. సూపర్ హిట్ అంటూ ఆయన మాట్లాడింది చూస్తే... చంద్రబాబుది సూపర్ చీటింగ్ అంటూ ప్రజలు ఈసడించుకుంటు-న్నారన్నారు. చివరికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీం ప్రారంభంలోనూ ఆంక్షలు పెట్టి, నిస్సిగ్గుగా మహిళలను మోసం చేసిన ఘనుడు చంద్రబాబేనని ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు విజయవాడలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలోనూ తనను గురించి తాను గొప్పగా చెప్పుకోవడం, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై అసత్యపు విమర్శలు చేశారు. కనీసం స్వాతంత్య్ర దినోత్సం నాడు అయినా కొన్ని నిజాలు మాట్లాడతారుని అనుకుంటే, తన సహజ నైజంను మళ్లీ బయటపెట్టు-కున్నాడు. సూపర్‌సిక్స్ సూపర్ హిట్ అంటూ పత్రికల్లో పెద్ద పెద్ద ప్రకటనలు ఇచ్చుకున్నారు. అసలు సూపర్ సిక్స్... హిట్ ఎలా అయ్యిందో చెప్పాలి. తల్లికి వందనం గత ఏడాది ఎగ్గొట్టారు. 9.7.2024న జారీ చేసిన జీఓలో విద్యార్థుల తల్లులకు రూ.15 వేలు చొప్పున తల్లికి వందనం కింద ఇస్తామని చాలా స్పష్టంగా రాశారు. ఈ జీఓను ఏడాది తరువాత అమలు చేస్తారా? ఇది మోసం కాదా చంద్రబాబూ? దీనిపై వైఎస్సార్‌సీపీ వెంటపడటం వల్ల ఈ ఏడాది ఇచ్చే ప్రయత్నం మొదలు పెట్టారు. కొందరికి రూ.8 వేలు, మరికొందరికి రూ.6 వేలు ఇలా అరకొరగానే తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితం అన్నారు. దీపం పథకం కింద రాష్ట్రంలో 1.59 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వారికి ఏటా మూడు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇవ్వాలంటే రూ.4 వేల కోట్లు- కావాలి. కానీ తొలివిడతలో రూ.895 కోట్లు- మాత్రమే కేటాయించారు. ఇక రెండో ఏడాది రూ.2600 కోట్లు- కేటాయించారు. అన్నదాత సుఖీభవ పథకంను గత ఏడాది ఎగ్గొట్టారు. కేంద్రం ఇచ్చే దానితో కలిసి రూ.26వేలు ఏడాదికి ఇస్తానని చెప్పి, రెండే ఏడాది రూ.7 వేలతో సరిపెట్టారు. నిరుద్యోగభృతి కింద నెలకు రూ.3 వేలు అన్నారు. ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఒక్క పైసా ఇవ్వలేదు. స్త్రీశక్తి, ఉచిత బస్సు ప్రయాణం అంటూ ఈ రోజు ప్రారంభించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడూ అంటూ వైఎస్సార్‌సీపీ వెంటపడితే తప్ప ఈ పథకాన్ని అమలు చేయడానికి ముందుకు రాలేదు. ఉచిత బస్సు పథకంలోనూ మహిళలను మోసం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు పద్నాలుగు నెలల తరువాత పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ-మెట్రో, సిటీ- ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ కేటగిరిలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణం అంటూ అవకాశం ఇచ్చారు. పదహారు కేటగిరిల్లో కేవలం ఈ పరిమిత కేటగిరిల్లోనే ప్రయాణించాలని ఆంక్షలు పెట్టడం దారుణం కాదా? వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వల్లే పోలవరం, అమరావతి ఆగిపోయింది అంటూ సిగ్గూ, ఎగ్గూ లేకుండా చంద్రబాబు అబద్ధాలు అడుతున్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి చంద్రబాబు. టీ-డీపీ ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో సోమవారాన్ని పోలవరం అనేవాడు. ఇప్పుడు కనీసం అటు- వైపు వెళ్ళే ధైర్యం చేయడం లేదన్నారు.

# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

- ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు
- ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కెటిఆర్




హైదరాబాద్, ఆగస్ట్15 (జనంసాక్షి) : శూన్యం నుంచి సునామిని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏదైనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబునాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు, పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీ-డీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటు-న్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళు_న్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. 'నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండి' అని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారు అని కేటీ-ఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీ-లతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## పాలమూరులో ఆసక్తికర సన్నివేశం





- జెండా ఆవిష్కరణలో జూపల్లితో పాల్గొన్న అరుణ

మహబూబ్‌నగర్, ఆగస్ట్15 (జనంసాక్షి) : స్వాతంత్య్ర దినోత్సవం వేడుకల్లో ఆసక్తికర సన్నివేశం చోటు-చేసుకుంది. ఒకే వేదికపై రాజకీయ ప్రత్యర్థులు కలిశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. బీజేపీ ఎంపీ డీకే అరుణలు ఒకే వేదికపై కనిపించారు. గతంలో ఈ ఇద్దరూ కాంగ్రెస్ కేబినెట్‌లో మంత్రులుగా పనిచేశారు. జెండా ఆవిష్కరణ, ప్రోటోకాల్ విషయంలో పలు సందర్భాల్లో ఇద్దరి మధ్య వివాదాలు చెలరేగాయి. మంత్రి హోదాలో జూపల్లి మహబూబ్ నగర్‌లో జెండా ఆవిష్కరణ చేయగా.. ఎంపీ హోదాలో డీకే అరుణ స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్నారు. జూపల్లి కృష్ణారావు తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు. కొల్లాపూర్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకురాలు. గద్వాల నియోజకవర్గం నుంచి 2004 నుంచి 2018 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వచించారు. 2009లో వైఎస్ రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో స్థానం పొంది జిల్లా తరపున రాష్ట్ర మంత్రివర్గంలో చోటు-పొందిన తొలి మహిళా నేతగా నిలిచారు. ప్రస్తుతం 2024లో మహబూబ్ నగర్ ఎంపీగా ఉన్నారు. పునర్వ్యవస్థీకరణకు ముందు ఇద్దరూ మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వారే.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370